


www.voodyam.com

Estd :1999

# వుదయం

మంగళవారం, నవంబర్ 04, 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 261 | వెల : రూ. 3.00 | పేజీలు : 12

VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal






## ఏపీలో రూ.20వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్న హిందుజా గ్రూప్!

లండన్: యూకే పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు హిందుజా గ్రూప్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో రూ.20వేల కోట్ల పెట్టుబడులు పెట్టాలని ఆ సంస్థ నిర్ణయించింది. విశాఖలో హిందుజా పవర్‌ప్లాంట్ సామర్థ్యాన్ని 1,600 మెగా వాట్లు పెంచడం, రాయలసీమ విద్యుత్ ప్లాంట్లు, మల్లవల్లిలో ఎలక్ట్రిక్ బస్సులు, తేలికపాటి వాహనాల తయారీ ప్లాంట్, ఏపీ వ్యాప్తంగా విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్ల నెట్‌వర్క్, గ్రీన్ ట్రాన్స్‌పోర్ట్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి ఆ సంస్థ దశవారీగా పెట్టుబడులు పెట్టనుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం, హిందుజా గ్రూప్ మధ్య ఒప్పందం కుదిరింది.

అంతకుముందు లండన్‌లో అతిపెద్ద విద్యుత్ సరఫరాదారు సంస్థగా గుర్తింపు పొందిన ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ సంస్థ డైరెక్టర్ క్రిస్ ఫిట్జార్డ్‌తోనూ సీఎం భేటీ అయ్యారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆ సంస్థను ఆహ్వానించారు. అమరావతి, విశాఖలో నూతన టెక్నాలజీ ద్వారా విద్యుత్ సరఫరా నియంత్రణ రంగంలో పనిచేసేందుకు అవకాశాలు ఉన్నాయని సీఎం అన్నారు. క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్ రంగాల్లో ఏపీలో పని చేసేందుకు అవకాశాలు ఉన్నాయని ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులకు వివరించారు. 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ఏపీ లక్ష్యం పెట్టుకుందన్నారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వ పాలసీలను, ఈ రంగంలో ఏపీ నిర్దేశించుకున్న లక్ష్యాలను వారికి వివరించారు.

## సమర్థ నాయకత్వం ఉన్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

ఉండవల్లి , నవంబర్ 03(వుదయం ప్రతినిధి): యువతకు ఉపాధి కల్పిస్తే అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చామని, అందుకోసం పోటీపడి పని చేస్తున్నామని చెప్పారు. ఉండవల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 16 నెలల్లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకొచ్చాయన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్ల ఏపీకి పెట్టుబడుల వెల్లువ సాధ్యమవుతోందని చెప్పారు. అనకాపల్లిలో అర్సెల్లార్ మిత్తల్ రూ.1.5 లక్షల కోట్లు, విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టబోతున్నట్లు చెప్పారు."దేశ ఎఫ్‌డీఐ చరిత్రలో అతిపెద్ద పెట్టుబడి గూగుల్ పెట్టబోతోంది. నెల్లూరులో బీపీసీఎల్ రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెడుతోంది. ఎన్టీపీసీ రూ.1.60 లక్షల కోట్లు పెట్టుబడులు పెడుతోంది. స్వదేశీ పెట్టుబడుల సాధనలో ఏపీ ప్రథమ స్థానంలో ఉంది. పెట్టుబడుల ఆకర్షణకు




స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తీసుకొచ్చాం. పోటీపడి పెట్టుబడులు సాధిస్తున్నాం. అనుభవం, సమర్థ నాయకత్వం ఉన్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. అర్సెల్లార్ మిత్తల్ పెట్టుబడుల కోసం ప్రధాని మోదీని చంద్రబాబు 2 సార్లు కలిశారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో నిర్వహించబోయే సీఐఐ సమ్మిట్‌కు పలువురు కేంద్ర మంత్రులు, పారిశ్రామిక వేత్తలు వస్తున్నారు. 45 దేశాల నుంచి 300 మంది పారిశ్రామిక వేత్తలు వస్తున్నారు. 410కి పైగా ఒప్పందాలు జరగనున్నాయి. ఇన్వెస్టర్లు, ప్రభుత్వం, ప్రజలు కలిస్తేనే.. ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టగలం. 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో ఆగిపోవట్లేదు.. ఇంకా సాధించాలి" అని నారా లోకేశ్ అన్నారు.కులం, మతం పేరిట వైకాపా విద్వేషాలు రెచ్చగొడుతోంది. గూగుల్ పెట్టుబడులపై వైకాపా నేతలు దుష్ప్రచారం చేశారు. విశాఖలో చెట్లు పెరగవని అక్కడి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. పెట్టుబడులకు వైకాపా నేతలు సిఫార్సు చేసినా అంగీకరిస్తాం. రాష్ట్రాభివృద్ధి కోసం ముందుకొస్తే.. కలిసికట్టుగా ముందుకెళ్దాం. ఎన్నికలొచ్చినప్పుడే రాజకీయాలు.. ఆ తర్వాత రాష్ట్రాభివృద్ధే మన ధ్యేయం కావాలి" అని లోకేశ్ అన్నారు.



## త్వరలో ఆదరణ-3 పథకం అమలు

విజయవాడ .నవంబర్ 03(వుదయం ప్రతినిధి): త్వరలో ఆదరణ-3 పథకం అమలు చేయబోతున్నట్లు బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత వెల్లడించారు. విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ పథకానికి రూ. వెయ్యి కోట్లు వెచ్చించబోతున్నట్లు చెప్పారు. పథకం అమలుపై బీసీ కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లతో వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు చెప్పారు. నకిలీ మద్యం కేసుపై మంత్రి సవిత స్పందించారు. ఈ కేసుపై వైకాపా సీబీఐ విచారణ కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 'బాబాయి గొడ్డలిపోటు'పై సీబీఐ దర్యాప్తును వైకాపా ఎందుకు కోరట్లేదని ప్రశ్నించారు.

## కాకినాడలోని ఆలయాల్లో భద్రతపై పవన్ కీలక ఆదేశాలు

అమరావతి: పవిత్రమైన కార్తిక మాసం సందర్భంగా ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ పెరిగిన నేపథ్యంలో కాకినాడ జిల్లా పరిధిలోని ప్రముఖ క్షేత్రాల్లో భక్తుల భద్రత, సౌకర్యాల కల్పనపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. క్యూ లైన్ల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ, భద్రతాపరమైన అంశాలపై అధికారులు సమన్వయంతో తగిన చర్యలు చేపట్టాలన్నారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులకు పుణ్య క్షేత్రాలు, దేవాలయాల్లో ఏర్పాట్లపై పవన్ దిశానిర్దేశం చేశారు. కాశీబుగ్గలో తొక్కిసలాట ఘటన నేపథ్యంలో దేవాదాయ శాఖ ఆలయాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రసిద్ధ క్షేత్రాలతోపాటు ప్రైవేట్ వ్యక్తులు, సంస్థల నిర్వహణలో ఎన్ని ఆలయాలు ఉన్నాయో దేవాదాయ శాఖ అధికారులు నివేదిక సిద్ధం చేసి జిల్లా కలెక్టర్, ఎస్పీలకు తక్షణమే అందజేయాలి.కాకినాడ జిల్లా పరిధిలో ప్రముఖ క్షేత్రాలైన సామర్లకోట కుమార భీమేశ్వరస్వామి ఆలయం, పిఠాపురం శ్రీ పాద గయ, అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయాలతోపాటు పలు ప్రధాన ఆలయాల్లో కార్తీక మాసంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలి. ఆయా ఆలయాల్లోనూ భక్తుల రద్దీ విషయమై పర్యవేక్షణ చేయాలి. ఈ నెల 5న కార్తిక పౌర్ణమి ఉన్నందున ఆ రోజు, ఆ మరుసటి రోజు ఉండే రద్దీని అంచనా వేసుకోవాలి. మరీ ముఖ్యంగా శని, ఆది, సోమవారాల్లో భక్తుల సంఖ్య భక్తుల సంఖ్య ఊహించని విధంగా పెరుగుతోంది. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా దేవాదాయ, పోలీసు, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ ప్రాంగణంలో క్యూలైన్ల నిర్వహణ ఉండాలి. క్యూ లైన్లపైనా, ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలి.భక్తుల రద్దీకి తగిన



విధంగా తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం, చెత్త పేరుకుపోకుండా పారిశుద్ధ్య నిర్వహణను స్థానిక సంస్థల యంత్రాంగం చేపట్టాలి. భక్తుల రద్దీని బట్టి ఏపీఎస్ ఆర్టీసీ సంస్థ బస్సులు నడపాలి. రద్దీ సమయాల్లో ఆయా క్షేత్రాల మీదుగా వెళ్లే జాతీయ రహదారులపై వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తూ ప్రమాదాలకు తావులేకుండా తగిన చర్యలు తీసుకోవాలి.


## దుబాయిలోని ఇండియన్ కాన్సుల్ ప్రతినిధులతో మంత్రి నారాయణ బృందం భేటీ



దుబాయి: ఏపీ మంత్రి నారాయణ బృందం దుబాయిలో పర్యటిస్తోంది. తొలి రోజు దుబాయిలోని ఇండియన్ కాన్సుల్ ప్రతినిధులు బీజీ కృష్ణన్, సెలీనా శశికాంత్‌తో మంత్రి భేటీ అయ్యారు. ఏపీ అభివృద్ధిని వారికి వివరించారు. అనంతరం శోభా గ్రూప్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ విక్రమ్‌దత్తతో సమావేశయ్యారు. శోభా గ్రూప్ రియల్ ఎస్టేట్.. మౌలిక సదుపాయాల కల్పన రంగంలో ప్రసిద్ధి పొందిన సంస్థ. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఈ గ్రూప్ ఆసక్తి కనబరిచిన విషయం తెలిసిందే. ఆ తర్వాత భారత కాన్సుల్ జనరల్ సతీష్ శివన్‌తో కలిసి మంత్రి నారాయణ లంచ్ మీటింగ్‌లో పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్టులపై కఠినచర్యలు

దిల్లీ: దేశవ్యాప్తంగా ఇటీవలి కాలంలో పెచ్చుమీరుతున్న 'డిజిటల్ అరెస్టు' మోసాలపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు కఠినచర్యలు తీసుకుంటామని పేర్కొంది.డిజిటల్ అరెస్టు స్కామ్‌లపై కొద్దిరోజులుగా సుప్రీంకోర్టు లో విచారణ జరుగుతోంది. "ఒక్క మనదేశంలోనే ఈ అరెస్టు బాధితుల నుంచి రూ.3వేల కోట్లు కొల్లగొట్టడం దిగ్భ్రాంతికరం. ఇప్పుడు వీటిని మనం తీవ్రంగా తీసుకోకపోతే.. ఈ నేరగాళ్లు పెచ్చుమీరిపోతారు. వీటికి అడ్డుకట్టవేసేలా కఠినచర్యలు తీసుకోవాలని నిశ్చయించుకున్నాం"



అని సుప్రీంకోర్టు పేర్కొంది. "డిజిటల్ అరెస్ట్ సమస్య పెద్దసవాల్‌గా ఉంది. ఇతర దేశాల్లో ఎలాంటి పరిస్థితి ఉందో తెలియదు. సాంకేతిక, ఆర్థిక విభాగాలు ఎలా పనిచేస్తున్నాయో తెలియదు. ఆ విభాగాలు మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది" అని హెచ్చరించింది.ఇలాంటి కేసుల్లో బాధితులు ఎక్కువగా వయోధికులే ఉండటం అత్యంత దయనీయమని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా న్యాయస్థానానికి వెల్లడించారు. అలాగే ఈ కేసుల్లో ఫిర్యాదులపై దర్యాప్తు చేసేందుకు కేంద్ర హెూంశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక యూనిట్ ఉందని తెలిపిన మెహతా.. ఈ వ్యవహారంలో సమగ్ర దర్యాప్తు వివరాలు దాఖలు చేసేందుకు సమయం కావాలని కోరారు.ఈ మోసాలు దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న నేపథ్యంలో మొత్తం వ్యవహారంపై దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని యోచిస్తున్నట్లు గత విచారణలో సుప్రీంకోర్టు పేర్కొంది. దేశవ్యాప్తంగా విభిన్న రాష్ట్రాల్లో నమోదైన ఎఫ్‌ఐఆర్‌లను కలిపి విస్తృతస్థాయిలో దర్యాప్తు జరిపే సాంకేతిక, సిబ్బందిపరమైన వనరులు సీబీఐకి ఉన్నాయా? అని కూడా ఆరా తీసింది. ఇందుకు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమాధానం ఇస్తూ ఇప్పటికే సీబీఐ ఇలాంటి మోసాలపై దర్యాప్తు చేస్తోందని చెప్పారు. కేంద్రహెూంశాఖ పరిధిలోని సైబర్ క్రైమ్ డివిజన్ నుంచి ఇందుకు అవసరమైన సాంకేతిక సాయం అందుతున్నట్లు వివరించారు.

## విజయ్ కార్యాలయానికి సీబీఐ

కరూర్ :తమిళనాడులోని కరూర్‌లో టీవీకే ప్రచార సభలో చోటుచేసుకున్న తొక్కిసలాట కేసుపై సీబీఐ దర్యాప్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం సీబీఐ అధికారులు తమిళగ వెట్రి కళగం ప్రధాన కార్యాలయానికి వెళ్లినట్లు తెలుస్తోంది. తొక్కిసలాట ఘటన జరిగిన సందర్భంలో పార్టీ ప్రచారానికి హాజరైన నేతలకు సంబంధించిన వివరాలు, కార్యక్రమానికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు టీవీకే పార్టీ నేత నిర్మల్ కుమార్ పేర్కొన్నారు. పలువురు నేతలను కూడా వారు విచారించినట్లు సమాచారం.ప్రచార సమయంలో తొక్కిసలాటకు గల కారణాలు తెలుసుకోవడానికి సీబీఐ అధికారులు అధునాతన 3 లేజర్ స్కానింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

# వన్ హెల్త్ అప్రోచ్ పై ర్యాలీ




కర్నూలు నవంబర్ 3 (వుదయం ప్రతినిధి) :ప్రజారోగ్యం పశు వైద్యం పర్యావరణంలను అనుసంధానం చేసేదే వన్ హెల్త్ అప్రోచ్ ... ఏడిఎంఈ జిటిహెచ్ సూపర్ండెంట్ డా . వెంకటేశ్వర్లు... వన్ హెల్త్ అప్రోచ్ అనేది ఒక సమగ్ర అరోగ్య విధానమని దీని ద్వారా మానవ, జంతు మరియు పర్యావరణ ఆరోగ్యం యొక్క పరస్పర అనుసంధానాన్ని గుర్తించి అందరికీ మంచి ఆరోగ్య ఫలితాలను అందించడానికి ఏర్పాటు చేసినదే వన్ హెల్త్ అప్రోచ్ అని మెడికల్ ఎడ్యుకేషన్ సర్వజన వైద్యశాల సూపర్డెంట్. డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్, ఐసియంఆర్ సూచనల మేరకు నెల రోజులు వన్ హెల్త్ ఆరోగ్య విధానంపై కమ్యూనిటీ మెడిసిన్ విభాగపు ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది.సోమవారం నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న సూపర్డెంట్ మాట్లాడుతూ ప్రజారోగ్యం, పశువైద్యం మరియు పర్యావరణ నిర్వహణ వంటి రంగాలలో ప్రయత్నాలను సమన్వయం చేయడం ద్వారా మహమ్మారి, జూనోటిక్ వ్యాధులు మరియు యాంటీమైక్రోబయల్ నిరోధకత వంటి ప్రపంచ ఆరోగ్య ముప్పులను నివారించడానికి, అంచనా వేయడానికి మరియు ప్రతిస్పందించడానికి ఇది ఉపయోగించబడుతుంది అని తెలిపారు.కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ సుధా కుమారి మాట్లాడుతూ ఇది ప్రజలు, జంతువులు మరియు పర్యావరణం యొక్క ఆరోగ్యం విడదీయరాని విధంగా ముడిపడి ఉందనే సూత్రంపై నిర్మించబడింది అని ఉదాహరణకు పట్టణీకరణ మరియు అడవి ప్రాంతాలలోకి చొరబడటం వంటి మానవ కార్యకలాపాలు జంతువుల నుండి మానవులకు వ్యాధులు సంక్రమించి వ్యాప్తి చెందడానికి కొత్త అవకాశాలను సృష్టించగలవు అని తెలిపారు. విద్యార్థులు ర్యాలీలో "యాంటీబయాటిక్స్ వాడకం తగ్గించాలని", మొక్కలు నాటాలని, "జంతువుల కాటుకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలని'', "పర్యావరణాన్ని కాపాడాలని" కోరుతూ నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిందియా శుభప్రద, సిఎన్ఆర్ఎమ్ఓ డా.వి.పద్మజ, డాక్టర్ వెంకటరమణ, , డిప్యూటీ సిఎన్ఆర్ఎంఓ, డా.పద్మజ, అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల, డా. రేణుక, వన్ హెల్త్ అవేర్నెస్ నోడల్ ఆఫీసర్ డా. వైష్ణవి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ రవి నాయక్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డా.ప్రసన్న రాణి,డా.కిరణ్ కుమార్, లెక్చరర్ సురేష్ కుమార్, ఇంజనీర్ రాజశేఖర్, సీనియర్ రెసిడెంట్ డా యాస్మిన్, పిజీ లు డా, మౌనిక, నర్మద, అపర్ణ కార్తీక్, నషరత్ జొహెరా, నబీహా, యుజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ వొకేషనల్ కళాశాలలో రహదారి భద్రత అవగాహన సదస్సు




కర్నూలు నవంబర్ 3 (వుదయం ప్రతినిధి) :కర్నూలు బి-క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో సోమవారం నాడు "రహదారి భద్రత మన బాధ్యత" అనే అంశంపై అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ అధ్యక్షత వహించారు.సదస్సుకు ముఖ్య అతిథులుగా జిల్లా కన్స్యూమర్ ఫోరమ్ సభ్యులు ఎం. నారాయణ రెడ్డి, జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు శ్రీ సుధీర్ రాజు హాజరై విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ మాట్లాడుతూ ం"ప్రతి విద్యార్థి రోడ్డు మీద నడిచేటప్పుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలి. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది. రోడ్డు భద్రత అంటే కేవలం డ్రైవర్స్ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత" అని చెప్పారు.తరువాత ముఖ్య అతిథి శ్రీ ఎం. నారాయణ రెడ్డి మాట్లాడుతూ ం"పాదాచారులు కూడా రోడ్డు దాటేటప్పుడు నియమాలు పాటించాలి. ఎక్కడ జీబ్రా క్రాసింగ్ ఉన్నదో అక్కడే రోడ్డు దాటాలి, సిగ్నల్ మారే వరకు ఎదురుచూడాలి. ఈ చిన్న జాగ్రత్తలు మన ప్రాణాలను కాపాడుతాయి" అని విద్యార్థులకు సూచించారు.జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు సుధీర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే రహదారి భద్రత నియమాలు నేర్చుకుంటే సమాజం మొత్తం సురక్షితంగా ఉంటుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగరాజు, ఎస్. డబ్ల్యు. ఎఫ్. రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ దివాకర్ కళాశాల సీనియర్ అధ్యాపకులు చిన్న మల్లేశ్వరుడు, ఇతర బోధనా సిబ్బంది మరియు విద్యార్థి, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశ గౌరవాన్ని నిలబెట్టిన మన మహిళా క్రికెట్ జట్టు కు హృదయపూర్వక అభినందనలు

## కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



కావలి, నవంబరు 03, (వుదయం ప్రతినిధి):కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఐసీసీ మహిళల వరల్డ్ కప్ 2025లో భారత మహిళా క్రికెట్ జట్టు సాధించిన చారిత్రక విజయానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. దక్షిణాఫ్రికాతో జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్లో విజయం సాధించి, అత్యంత ప్రతిష్ఠాత్మక టైటిల్‌ను కైవసం చేసుకున్న భారత జట్టు అచంచలమైన ధైర్యం, పట్టుదల, సంకల్పబలం ప్రదర్శించిందని ఆయన ప్రశంసించారు. టీమిండియా కెప్టెన్ హార్మన్‌ప్రీత్ కౌర్ అద్భుత నాయకత్వాన్ని, మొత్తం జట్టు చూపిన సమిష్టి కృషి, అత్యుత్తమ ప్రదర్శనను ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. దశాబ్దాల కల సాకారమైందని, ఈ చారిత్రక విజయానికి దేశమంతా గర్విస్తోందని అన్నారు. క్రీడాకారిణులు ప్రదర్శించిన క్రీడాస్ఫూర్తి, పోరాటస్ఫూర్తి దేశంలోని యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే ఉత్సాహం, ఐక్యత,ఆత్మవిశ్వాసంతో భారత జట్టు మరిన్ని విజయాలను సొంతం చేసుకుని, ప్రపంచ క్రీడా రంగంలో కొత్త శిఖరాలను అధిరోహిస్తు ముందుకెళ్లాలని కోరుకున్నారు.

# పులిగడ్డలో ముమ్మరంగా సూపర్ శానిటేషన్ పనులు



అవనిగడ్డ నవంబర్ 03 (వుదయం ప్రతినిధి):పులిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో పాతకోట, రేగులంక ,పల్లిపాలెం గ్రామల్లో వెంత తుఫాన్ కారణంగా వర్షాలు పడి అధ్వానంగా ఉన్న పరిస్థితుల్లో పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ పంచాయతీ సిబ్బందితో బ్లీచింగ్ చేపించారు అదే పంచాయతీ కి చెందిన గౌడపాలెం, ఒకటి- రెండు వార్డులు, రేపు ఎల్లుండిలో వాటిని కూడా పూర్తి చేస్తామని సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ అన్నారు. పులిగడ్డ గ్రామాన్ని ప్రతి ఒక్కళ్ళు శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి వినతిపత్రం.



కర్నూలు నవంబర్ 3 (వుదయం ప్రతినిధి) :కర్నూలు నగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్నటువంటి పర్మినెంట్, ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. ము నెప్ప,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పుల్లగం మద్దిలేటి ఏఐటియుసి నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, నగర ఉప ప్రధాన కార్యదర్శి టి. రామాంజనేయులు మున్సిపల్ యూనియన్ నాయకులు బాబూలాల్ నేడు మున్సిపల్ కార్యాలయంలో అదనపు కమిషనర్ కు ఆర్జీవి కృష్ణ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. మునేప్ప మాట్లాడుతూ పెరిగిన కర్నూలు ఇస్తారు విస్తరణ కు అనుగుణంగా పారిశుద్ధ కార్మికులను నియమించి కార్మికులకు పని భారం తగ్గించాలని వారు కమిషనర్ను కోరారు అదే విధంగా పారిశుద్ధ కార్మికులకు వీల్ బేరర్స్ ఇతర పనిముట్లు ఇవ్వాలని మరియు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా విధులు నిర్వహించినటువంటి కార్మికులకు ఎన్నికల భత్యం డబ్బులు చెల్లించాలని, గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కొబ్బరినూనె సబ్బులు కార్మికులకుఇవ్వాలని,2023- 24 సంవత్సరాలకు సంబంధించిన యూనిఫాము కుట్టు కూలీలు ఇప్పించాలని, విధులు నిర్వహిస్తూ మరణించిన ఔట్సోర్సింగ్ కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించాలని,పర్మినెంట్ కార్మికులకు ఏపీ ఎల్ఐసి బాండ్లను ఇవ్వాలని,పెండింగ్లో ఉన్న 8,16,24 సెలక్షన్ గ్రేడ్లు ఇవ్వాలని వారు కమిషనర్ ని కోరారు. ఈ న్యాయమైన కార్మికుల సమస్యలు పరిష్కారం చేయని యెడల ఏఐటీయూసీ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి నిరసనలు ఆందోళనకు కొనుక్కుంటామని వారు తెలియజేశారు.

# ప్రముఖ కంపెనీలకు చెందిన బ్రాండ్లతో అజంత షూ కంపెనీ

## అజంతా షూ కంపెనీని ప్రారంభించిన ఎమ్మెల్యే వరద



ప్రొద్దుటూరు, నవంబర్ 03, (వుదయం ప్రతినిధి): చెన్నై కేంద్రంగా ప్రారంభించిన అజంతా షూ కంపెనీ వాళ్ళు పట్టణాలలో శాఖలను ఏర్పాటు చేసి ప్రొద్దుటూరులో ఏర్పాటుచేసిన అజంతా షూ కంపెనీని ఎమ్మెల్యే నందాల వరదరాజు రెడ్డి మంగళవారం ప్రారంభించారు. అనంతరం చెప్పులు షూలను పరిశీలించారు. ప్రముఖ కంపెనీలకు చెందిన బ్రాండ్లతో అన్ని రకాల చెప్పులు బూట్లు ప్రజలకు నాణ్యమైన అందుబాటు ధరలో షో రూమ్ను ఏర్పాటు చేసినట్లు వివాహకులు తెలిపారు అధిక నాణ్యత యూరోపియన్ ప్రమాణాలు అనుభవాన్ని పునర్ నిర్వచించే షో రూమ్ లో ఏర్పాటు చేయడమే తమ ధ్యేయమన్నారు ఒక దృఢ సంకల్పం నుండి మొదలై ప్రజాసేవ పథంలో వేలాది అడుగులు వేసిన మా ప్రయాణాన్ని మీతో పంచుకోవడం గర్వంగా ఉందన్నారు డాక్టర్ కేవీ చలపతి అధ్యయనాలు చెన్నై సెంట్రల్ లెదర్ రీచార్జ్ ఇన్స్టిట్యూట్లో ప్రారంభమై 1986లో ఇద్దరు ప్రారంభమైన ఏసి షూ కంపెనీ మరియు కోరా షూస్ ప్రైవేట్ లిమిటెడ్ నేడు 1500 మందికి ఉపాధి నిలిచే స్థాయికి చేరుతుందన్నారు. సామాజికంగా వెనుకబడిన మహిళల సుస్థిర అభివృద్ధికి చేయూతనిస్తున్నామని తెలిపారు ప్రొద్దుటూరు ప్రజలు ఒకసారి సందర్శించి మా వ్యాపార అభివృద్ధికి తోడ్పాటున అందించాలని వారు కోరారు.

# శివజీవైక్య మఠంలో అంగరంగ వైభవంగా శివ, పార్వతుల కళ్యాణం

కర్నూలు నవంబర్ 3 (వుదయం ప్రతినిధి):కర్నూలు జిల్లా పెద్దటేకూరు గ్రామ సమీపంలో వెలసిన శ్రీ రుక్మిణీ పాండురంగ స్వామి ఆలయం మరియు శివ జీవక్య మఠంలో మఠాధిపతి ఎల్లప్ప స్వామి ఆధ్వర్యంలో కార్తీక సోమవారం మరియు 30 వ నామ సంకీర్తన సప్తాహము, భాగవత పారాయణ సప్తాహము, భగవద్గీత పారాయణ సప్తాహము ముగింపు సందర్భంగా శివ పార్వతుల కళ్యాణం రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిపించారు. శివ,పార్వతుల కళ్యాణం మరియూ నామ సప్తాహము, భాగవత , భగవద్గీత పారాయణం విశ్వశాంతి కోసం రైతులందరూ బాగుండాలని, భారతదేశం అన్ని రంగాల్లో మహోన్నతంగా అభివృద్ధి చెందాలని, సనాతన ధర్మం వర్ధిల్లాలని ఈ కార్యక్రమం నిర్వహించమని శివజీవైక్య మఠాధిపతి ఎల్లప్ప స్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా భాగవతోత్తములను ఆయన శాలువా, పూలమాల జ్ఞాపకతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనంతపురం జిల్లాకు చెందిన శ్రీ శ్రీ శ్రీ సద్గురు శాంతానంద స్వామి మాట్లాడుతూ శివ జీవాక్య మఠము, పాండురంగ స్వామి ఆలయం ఆధ్వర్యంలో కనివిని ఎరుగని రీతిలో నామ సప్తహము, భాగవత సప్తాహము ,భగవద్గీత సప్తము, రుద్ర హెూమాలు జరిపించిన మఠాధిపతి మరియు మఠనికి సంబంధించిన శిష్యులు భక్తులను ఆయన ఎంతో అభినందించారు. తల్లిదండ్రులను, గురువులను, పెద్దలను ఎంతో గౌరవించాలని తల్లిదండ్రులు ఇంటిలో కొలువైన శివపార్వతులతో సమానమని వారిని నిత్యం పూజించిన వారు ఎంతో అభివృద్ధి లోకి వస్తారని తెలిపారు. శ్రీ సుంకయ్య స్వామి జోహారపురం ఉమామహేశ్వర పీఠం మాట్లాడుతూ మహోన్నతమైన కార్యక్రమాలు ఎన్నో జరగాలని ఎల్లప్ప స్వామి లాంటి గురువు దొరకడం అనేది పూర్వజన్మ సుకృతం అని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన భక్తులకు శివ జీవైక్య మఠం పాండురంగ స్వామి ఆలయం తరపున అన్నప్రసాద వితరణ చేశారు. నూతనంగా స్వామి అమ్మ వార్లకు నిర్మించిన రథమునందు స్వామి అమ్మవార్లను కొలువుతీర్చి వైభవంగా రథోత్సవం జరిపించారు.

# పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నదే వైసిపి ధ్యేయం

- ప్రభుత్వ మెడికల్ కళాశాలలకై కోటి సంతకాల కార్యక్రమం ఊపందుకున్న వైనం
- మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి



కావలి, నవంబరు 03, (వుదయం ప్రతినిధి) :పేద ప్రజల బాగోగుల కొరకు మంచి వైద్యం అందించాలన్న సదుద్దేశంతో ప్రభుత్వ వైద్య కళాశాలలను మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వంలో కల్పించాలని ప్రణాళిక చేశారని, దానిని కూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు నీరు కార్చే విధంగా చేస్తున్నారని కావలి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గంలోని బోగోలు మండలంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మండల కన్వీనర్ వీర రఘు ఆధ్వర్యంలో చేపట్టారు. అటహాసంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా దేశంలోనే ఆరోగ్యశ్రీ పథకాన్ని వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని పేర్కొన్నారు. ఆయన అడుగుజాడల్లో పేదవారికి ఇంకా మంచి వైద్యం ఉచితముగా అందించాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రణాళిక ఏర్పాటు చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే కొన్ని వైద్య కళాశాలలను పూర్తిచేసి 2025 విద్యా సంవత్సరంలో మెడికల్ విద్యార్థులు చేరడం కూడా జరిగిందన్నారు. మిగిలిన కళాశాలలను కూటమి ప్రభుత్వం నిర్మించి ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తూ, వాటిని ప్రైవేటుపరం చేసి ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని దూరం చేసే ప్రక్రియ మొదలుపెట్టారని దుయ్యబడ్డారు. అందుకుగాను ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైసిపి కార్యకర్తలు నాయకులు అధిష్టానం ఆదేశాలతో ప్రభుత్వ కళాశాలలను నిర్మించాలని అందుకుగాను కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు ప్రజలు గుర్తించాలన్నారు. కనుక ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని కూటమి ప్రభుత్వానికి వారు తీసుకుంటున్న దౌర్భాగ్యపు నిర్ణయాలకు స్వస్తి పలికే విధంగా కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ, గత వైసీపీ ప్రభుత్వంలో నిర్మించిన 17 మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేయాలన్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాలను సేకరించి రాష్ట్ర గవర్నర్ కు అందించేందుకు కోటి సంతకాల ప్రారంభ కార్యక్రమం బోగోలు మండలంలో అవగాహన సదస్సు కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా నాయకులకు కార్యకర్తలకు భరోసా కల్పించే మాటలు తెలియజేశారు కోటి సంతకాల కార్యక్రమంలో విరివిగా పాల్గొని ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని అన్నారు భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అనేకమైన పదవులు రాబోతున్నాయని యువత శ్రమించి ముందుకు నడవాలని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీచరణి గృహంలో సంబరాలు

- ♦ కడప నుంచి వరల్డ్ కప్ దాకా
- ♦ పేదరికం ఆమెను ఆపలేదు
- ♦ శ్రీచరణి అసాధారణ ప్రయాణం




థర్మల్, నవంబర్ 03, (వుదయం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లా ఎర్రమల్లె గ్రామానికి చెందిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ శ్రీ చరణి భారత మహిళల జట్టులో మెరిసింది. ఐసీసీ ఉమెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ 2025లో భారత్ విజేతగా నిలవడంలో ఆమె కీలక పాత్ర పోషించింది. మారుమూల పల్లెటూరు నుంచి రికార్డు సృష్టించింది ఆమె.పేదరికం, కష్టాలు అన్నిటినీ ఎదురించి దేశానికే గర్వంగా మారింది. ఐసీసీ మహిళల విభాగంలో భారత్‌కు మొట్టమొదటి ప్రపంచ కప్ అందించింది.ఆమెనే మహిళా క్రికెటర్ శ్రీ చరణి అని కడప జిల్లా ప్రజలు హర్షం వ్యక్తపరిచారు.ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లా క్రీడా రంగంలో పెద్దగా పేరు ఉన్న ప్రాంతం కాదు. కానీ, ఈ జిల్లాలోని వీరపునాయిని మండలం ఎర్రమల్లె గ్రామం నుంచి వచ్చిన నల్లపురెడ్డి. శ్రీ చరణి భారత క్రికెట్ చరిత్రలో తనకంటూ ఒక అధ్యాయాన్ని లిఖించింది అన్నారు.ఆంధ్రప్రదేశ్ నుంచి పురుషుల లేదా మహిళల క్రికెట్‌లో ప్రపంచ కప్‌లో ఆడిన మొట్ట మొదటి క్రీడాకారిణిగా నిలిచింది.కానీ, ఆమె ప్రయాణం అనేక కష్ట నష్టాల మధ్య సాగింది. 21 సంవత్సరాల ఈ యువ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ క్రికెట్‌లోకి చాలా ఆలస్యంగా అడుగుపెట్టింది. వాస్తవానికి క్రికెట్ ఆమె మొదటి లక్ష్యం కాదు. చిన్నతనంలో ఆమె బ్యాడ్మింటన్, కబడ్డీ, అథ్లెటిక్స్‌లో ప్రతిభ చూపింది.అయితే 16 ఏళ్ల వయస్సులో మాత్రమే ఆమె క్రికెట్‌ను సీరియస్‌గా తీసుకోవాలని నిర్ణయించుకుంది. ఈ నిర్ణయానికి ఆమె మావయ్య కిషోర్ కుమార్ రెడ్డి ప్రధాన కారణం అన్నారు. ఆమె క్రికెట్‌ను ఎంచుకోకపోవడానికి ప్రధాన అడ్డంకులు ఆర్థిక సమస్యలు, కుటుంబం నుంచి మొదటిలో వచ్చిన వ్యతిరేకత ఆమె తండ్రి చంద్రశేఖర్ రెడ్డి కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లో చిన్న ఉద్యోగిగా పనిచేసేవారు.క్రికెట్ జట్టు ఎక్కువగా పురుషుల క్రీడ కావడంతో ఆమె తండ్రి మొదటిలో శ్రీ చరణి నిర్ణయానికి మద్దతు ఇవ్వలేదు అని అన్నారు.తండ్రిని ఒప్పించడానికి ఆమెకు ఏడాది కాలం పట్టింది. శ్రీ చరణి చెప్పిన ప్రకారం ఆమె క్రీడా జీవితాన్ని ప్రారంభించే సమయంలో తన కుటుంబం అప్పులతో బాధపడేది. అయినప్పటికీ ఆ కష్టాలు తన ఆటపై ప్రభావం చూపకుండా ఆమె తల్లిదండ్రులు సహకరించారు.క్రీడా జీవితం ప్రారంభంలో శ్రీ చరణి మొదట ఫాస్ట్ బౌలర్‌గా శిక్షణ పొందింది. ఫాస్ట్ బౌలింగ్‌లో వికెట్లు లభించకపోవడంతో స్పిన్ బౌలింగ్‌ను ప్రయత్నించగా బాగా కలిసి వచ్చింది. ఆ తర్వాత ఆమె నెమ్మదిగా లెఫ్ట్ ఆర్మ్ ఆర్థోడాక్స్ స్పిన్నర్‌గా మారింది. కడప లాంటి మారుమూల ప్రాంతం నుంచి వచ్చి కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలోనే ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపిఎల్) ద్వారా సెలెక్టర్ల దృష్టిలో పడింది. అంతర్జాతీయ క్రికెట్‌కు ఎంపిక కావడం ఆమె అచంచలమైన పట్టుదలకు, కష్టపడే తత్వానికి నిదర్శనం. ఆర్థిక కష్టాలు ఆమె ఆశయాన్ని ఆపలేకపోయాయి. ఈ సందర్భంగా థర్మల్ ప్రాంతం శ్రీచరణి గృహంలో సంబరాలు చేసుకుంటున్నారు. అంతేకాకుండా శ్రీచరణి తల్లిదండ్రులను కలసి శుభాకాంక్షలు తెలియజేయడానికి పెద్ద ఎత్తున తండోపతండాలుగా అభిమానులు బంధుమిత్రులు తరలివస్తున్నారు. కడప జిల్లా ప్రజలు ఆంధ్రప్రదేశ్ ప్రజలు ప్రత్యేకంగా శ్రీ చరణి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా ముందు ముందు ఆమె పైకి ఎదగాలని ప్రజలు కోరుకున్నారు.

# 1962 భారత్-చైనా యుద్ధం తర్వాత తొలిసారి.. 63 ఏళ్ల అనంతరం ఆ గ్రామంలో కొత్త ఇల్లు



న్యూఢిల్లీ: 63 ఏళ్ల క్రితం.. భారత్ చైనా మధ్య జరిగిన యుద్ధం.. ఇప్పటికీ ఎన్నో గాయాలను గుర్తు చేస్తుంది. అయితే 6 దశాబ్దాల క్రితం జరిగిన ఆ యుద్ధం సమయంలో భారత్, చైనా సరిహద్దుల్లోని గ్రామాలు మొత్తం ఖాళీ అయ్యాయి. కానీ ఉత్తరాఖండ్‌లోని ఓ సరిహద్దు గ్రామం అయితే.. ప్రస్తుతం పునర్వైభవాన్ని పొందుతోంది. ఒకప్పుడు యుద్ధం తర్వాత గ్రామం మొత్తం ఖాళీ చేసి వెళ్లిపోయినవారు ఇప్పుడు తిరిగి వస్తున్నారు. సరిహద్దు గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వైబ్రెంట్ విలేజ్ స్కీమ్ ద్వారా.. మారుమూల ప్రాంతాలకు రవాణా, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంతో అవి డెవలప్ చేస్తోంది. పిథోర్‌ఘర్ జిల్లాలోని మున్సియారి ప్రాంతంలోని సుదూర గ్రామమైన మిలాం 63 ఏళ్ల తర్వాత తిరిగి పురుడు పోసుకుంటోంది. 1962 భారత్-చైనా యుద్ధం తర్వాత భద్రత, మౌలిక సదుపాయాల కొరత కారణంగా మిలాం గ్రామ ప్రజలు అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. కేంద్ర వైబ్రెంట్ విలేజ్ పథకం కారణంగా ఇప్పుడు మిలాం గ్రామంలో రివర్స్ మైగ్రేషన్ మొదలైంది. గత 6 దశాబ్దాల్లో మిలాం గ్రామంలో తొలిసారిగా ఒక కొత్త ఇల్లును నిర్మించారు. స్థానిక నివాసి అయిన శాంతి దేవి ధర్మశక్తు ఈ ఇంటిని నిర్మించారు. 1962 యుద్ధం తర్వాత మిలాం గ్రామంలో నిర్మించిన మొట్టమొదటి కొత్త ఇల్లు ఇదే కావడం గమనార్హం. ఇది ఉత్తరాఖండ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హోమ్‌స్టేగా వాడుతున్నారు. మిలాం గ్రామానికి చేరుకోవడానికి రోడ్డు మార్గం వేయడంతో ఆ గ్రామ అభివృద్ధి జరుగుతుందని వారికి ఆశలు పెరిగాయని శాంతి దేవి ధర్మశక్తు తెలిపారు. ఇప్పటికే ఆరుగురు గ్రామస్తులు తమ పాత ఇళ్లకు రిపేర్లు చేయించారు. రోడ్లు, కరెంట్, కమ్యూనికేషన్ సేవలు పునరుద్ధరించడం ద్వారా మిలాంను పర్యాటక రంగంలో కొత్త గుర్తింపు తెచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. మిలాం లోయలోని డజన్ గ్రామాలు త్వరలో విద్యుత్తు కాంతులతో వెలిగిపోనున్నాయి. రూ. 20 కోట్ల వ్యయంతో మిలాం నుంచి లిలాం వరకు విద్యుత్ లైన్ వేసే ప్రతిపాదనకు ఆమోదం లభించిందని.. పవర్ కార్పొరేషన్ ప్రాజెక్ట్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డీడీ పాంగ్టి తెలిపారు. త్వరలోనే ఇది ప్రారంభమవుతుందని తెలిపారు. ఇది సరిహద్దు గ్రామాలకు.. భద్రతా పోస్టులకు నిరంతర విద్యుత్ సరఫరాకు భరోసా ఇస్తుంది.

# రూ.11 కోట్ల లాటరీ గెలిచాడు.. కానీ డబ్బు తీసుకోడానికి రాని విజేత




తిరువనంతపురం: కేరళ, పంజాబ్‌లో ప్రభుత్వాలే లాటరీని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పండగలు, ప్రత్యేక సందర్భాల్లో బంపర్ లాటరీ నిర్వహిస్తారు. ఈ క్రమంలో దీపావళి పండుగ సందర్భంగా పంజాబ్ ప్రభుత్వం నిర్వహించిన లాటరీ ఓ వ్యక్తిని అదృష్టం వరించింది. అక్టోబరు 31న నిర్వహించిన బంపర్ డ్రాలో అతడికి ఏకంగా రూ.11 కోట్ల లాటరీ తగిలింది. బఠిండాలోని లాటరీ ఏజెంట్ నుంచి కొనుగోలు చేసిన టిక్కెట్‌కు లాటరీ వరించింది. ఆదాయపు, మిగతా పన్నులు మినహాయిస్తే విజేతకు రూ.7.7 కోట్లు చేతికి అందుతాయి. కానీ, ఆ మొత్తాన్ని తీసుకునేందుకు ఆ వ్యక్తి మాత్రం రాకపోవడం గమనార్హం. విజేతగా నిలిచిన వ్యక్తి ఇంత వరకూ తమను సంప్రదించలేదని అధికారులు తెలిపారు. ప్రభుత్వ లాటరీ నిబంధనల ప్రకారం 25 రోజులపాటు వేచిచూసి, అతడు రాకుంటే ప్రభుత్వానికి అంది చెందుతుంది. లాటరీ విషయం తెలియగానే చాలా మంది స్వీట్లు పంచుకుని, సంబరాలు చేసుకున్నారు. కానీ, టికెట్ విజేత మాత్రం నిర్వాహకులను కలవలేదు. దీంతో టిక్కెట్ కొన్న వ్యక్తిని గుర్తించేందుకు నిర్వాహకులు ప్రయత్నిస్తున్నారు. అయితే, చాలా మంది తమ వివరాలను ఇవ్వకుండా ఫలితాలను ఆన్‌లైన్‌లో చూసుకుంటారని, కాబట్టి విజేత ఎవరో తెలియడంలేదని చెబుతున్నారు. రత్న లాటరీ ఏజెన్సీ యజమాని ఉమేష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం దీపావళి పండుగ సందర్భంగా నిర్వహించిన బంపర్ లాటరీ కోసం తన తాము టిక్కెట్లను విక్రయించామని అన్నారు. బఠిండాలో అమ్ముడైన టికెట్‌కు రూ.11 కోట్ల బహుమతి వరించింది. విజేత ఇంకా తమను సంప్రదించలేదని, అతడ్ని గుర్తించడానికి ప్రయత్నిస్తున్నానని ఆయన అన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ వల్ల మైనారిటీ ఓటర్లను తొలగించే ప్రమాదం ఉందన్న విజయ్




చెన్నై: తమిళనాడులో అధికార డీఎంకే పార్టీకి, నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్‌కు మధ్య రాజకీయ వేడి రాజుకుంది. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై చర్చించేందుకు డీఎంకే ప్రభుత్వం ఆదివారం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశాన్ని విజయ్ బహిష్కరించారు. ఈసీ చేపట్టిన ఈ సవరణ ప్రక్రియ పూర్తిగా "రాజ్యాంగ విరుద్ధం, రాజకీయ ప్రేరేపితం, ప్రజాస్వామ్యానికి పెను ముప్పు" అని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు విజయ్ ఒక ఘాటైన ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ వల్ల గతంలో బీహార్‌లో జరిగినట్లే తమిళనాడులో కూడా లక్షలాది మంది మైనారిటీ ఓటర్లను జాబితా నుంచి తొలగించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం 30 రోజుల వ్యవధిలో రాష్ట్రంలోని 6.36 కోట్ల మంది ఓటర్ల వివరాలను ఎలా ధృవీకరిస్తారని ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. ఈసీ చర్యల్లో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి లోపించాయని, ఇంతటి హడావుడి ప్రక్రియ ప్రజల ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని అన్నారు.

# పీఎం మోడీకి కాంగ్రెస్ కౌంటర్



న్యూఢిల్లీ: పీఎం మోడీ వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కౌంటర్ ఇచ్చారు. 'ఇదంతా అబద్ధం. మోడీకి చెప్పడానికి ఇంకే మీ లేదు. నేను దీనిపై ఈరోజు బీహార్‌లో సమాధానం చెబుతాను. మోడీ చెబుతున్నది అబద్ధం. తుపాకీ గురిపెట్టి ఎవరినైనా ముఖ్యమంత్రిని చేయ మని ఎవరూ చెప్పరు. కాంగ్రెస్ ఎప్పుడూ ఇలా చేయలేదు అని ఆయన సోమవారం ఢిల్లీలో మీడియా సమావేశంలో అన్నారు. మోడీజీ దేశానికి ప్రధాని. ఆయన ఇలాంటి మాటలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. ఇది అతని స్థాయికి తగినది కాదు. ఆయన స్థాయికి తగినట్టుగా మాట్లాడడం పక్కనపెట్టి.. బీహార్‌లో ఎన్నికల ప్రసంగాలు చేస్తు న్నారు అని ఖర్గే ఆరోపించారు. త్వరలో జరగనున్న బీహార్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం సాయంత్రం బీహార్‌లోని రాజా పాకర్‌లో జరగనున్న ర్యాలీలో ఖర్గే పాల్గొని ప్రసంగించనున్నారు. అయితే ఆదివారం బీహార్‌లో అర్రాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పీఎం మోడీ సంచలన వ్యాఖ్యలు విషయం తెలిసిందే. ఆర్‌జెడి ఒత్తిడిమేరకే సీఎం అభ్యర్థిగా తేజస్వియాదవ్‌ను మహాగట్బంధన్ ప్రకటించిందన్నారు.

# మమ్దానీ ప్రచారానికి ఒబామా ప్రశంస




న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న జోహ్రాన్ మమ్దానికి అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఫోన్ చేశారు. ఆయన ప్రచారాన్ని ప్రశంసించారు. మమ్దానీ గెలిస్తే తాను 'సలహాదారు (సౌండింగ్ బోర్డ్)'గా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఒబామా చెప్పారు. ఈ విషయాన్ని మమ్దానీ ప్రతినిధి డోరా పెకెక్ ధృవీకరించారు. జోహ్రాన్ మమ్దానీ.. ఒబామా చెప్పిన మద్దతు మాటలను ఎంతో అభినందించారనీ, నగరానికి కొత్త రాజకీయ సంస్కృతిని తీసుకురావాల్సిన అవసరంపై వారిద్దరి మధ్య చర్చ జరిగిందని ఆయన వివరించారు. న్యూజెర్సీ డెమోక్రాటిక్ గవర్నర్ అభ్యర్థి మైకీ షెరిల్‌తో కలిసి ఒబామా శనివారం ప్రచారం చేశారు. అదే రోజు ఆయన వర్జీనియా గవర్నర్ అభ్యర్థి అబిగైల్ స్పాన్‌బెర్గర్ కోసం జరిగిన ర్యాలీలో కూడా పాల్గొన్నారు. ఈ రెండు రాష్ట్రాల గవర్నర్ అభ్యర్థులకు మద్దతిస్తూ ఎన్నికల ప్రచార ర్యాలీల్లో పాల్గొన్న ఒబామా.. ట్రంప్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. వచ్చే వారం జరగబోయే ఎన్నికల్లో ట్రంప్ ప్రభుత్వంలోని చట్టరహితం, నిర్లక్ష్యం లను తిరస్కరించాలని ఓటర్లను ఆయన కోరారు. నిజాయితీగా చెప్పాలంటే.. మన దేశం, మన విధానాలు ఇప్పుడు చాలా చీకటి దశలో ఉన్నాయని వర్జీనియాలోని ప్రచారంలో ఒబామా ఆరోపించారు. ట్రంప్ టారిఫ్ విధానం, నేషనల్ గార్డ్‌ను నగరాల్లోకి పంపడం వంటి చర్యలు అస్తవ్యస్తమైనవని చెప్పారు. ట్రంప్‌ను నియంత్రించడంలో విఫలమైన రిపబ్లికన్ కాంగ్రెస్ సభ్యులపైనా ఆయన విమర్శలు సంధించారు.

# క్రైస్తవులపై హింస కొనసాగితే..



నైజీరియాలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ఖండించారు. క్రైస్తవులకు వ్యతిరేకంగా జరుగుతున్న హింసకు ప్రతిగా నైజీరియాలో దాడులు చేస్తామని శనివారం హెచ్చరించారు. సర్వ సన్నద్ధంగా ఉండాలని రక్షణ (యుద్ధ) శాఖకు ఆదేశాలు జారీ చేశారు. క్రైస్తవులపై సాగుతున్న హత్యాకాండను నైజీరియా ప్రభుత్వం అనుమతించిన పక్షంలో దానికి అందజేస్తున్న అన్ని రకాల సాయాన్ని తక్షణమే నిలిపివేస్తానని ఆయన సామాజిక మాధ్యమం ద్వారా తెలియజేశారు. ఇలాంటి భయానక దాడులు జరుపుతున్న ఇస్లామిక్ ఉగ్రవాదులను పూర్తిగా తుడిచిపెడతామని స్పష్టం చేశారు. అయితే ఆ ఉగ్రవాద గ్రూపులేమిటో ఆయన వివరించలేదు. 'మేము కనుక దాడి చేస్తే అది వేగవంతంగా, తీవ్రంగా ఉంటుంది. నైజీరియా ప్రభుత్వం వేగంగా కదలడం మంచిది' అని ట్రంప్ తన పోస్టులో సూచించారు. కాగా ట్రంప్ హెచ్చరికలపై నైజీరియా ప్రభుత్వం ఇంకా స్పందించలేదు. నైజీరియాను తమ విదేశాంగ శాఖ 'ఆందోళన కలిగించే దేశాల' జాబితాలో చేర్చుతుందని ట్రంప్ శుక్రవారం ప్రకటించారు.

ఇదిలావుండగా అల్లర్లను అదుపు చేయడానికి మరిన్ని ప్రయత్నాలు చేయాలని మానవ హక్కుల బృందాలు నైజీరియా ప్రభుత్వాన్ని కోరాయి. బోకో హరామ్, ఇతర సాయుధ గ్రూపులు ప్రాణాంతక దాడులకు పాల్పడుతుండడంతో నైజీరియాలో పరిస్థితులు క్షీణించాయి.

# కరేబియన్ సముద్ర జలాల్లో నౌకలపై సైన్యం దాడి

కరేబియన్ సముద్ర జలాల్లో డ్రగ్స్ స్మగ్లర్లపై అమెరికా సైన్యం మరో ప్రాణాంతక దాడి చేసిందని రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్ శనివారం ప్రకటించారు. ఈ నౌకను అమెరికాకు చెందిన ఉగ్రవాద సంస్థ నడుపుతోందని సోషల్ మీడియా పోస్ట్‌లో పీట్ హెగ్సెత్ పేర్కొన్నారు. అయితే ఏ సంస్థ అనే వివరాలను వెల్లడించలేదు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులు మరణించారని అన్నారు. ఈ నౌక ఇతర నౌకల్లాగానే డ్రగ్స్‌ను స్మగ్లింగ్ చేస్తోందని తమ నిఘా వర్గాలు గుర్తించాయని, కరేబియన్ సముద్ర జలాల్లో అక్రమ మార్గంలో పయనిస్తోందని ఆయన తెలిపారు. సెప్టెంబర్ ప్రారంభం నుంచి కరేబియన్ లేదా తూర్పు పసిఫిక్ సముద్ర జలాల్లో అమెరికా సైన్యం నిర్వహించిన 15వ దాడి ఇది. ఇప్పటి వరకు సైన్యం దాడుల్లో సుమారు 64మంది మరణించారు. ఈ దాడులను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమర్థించుకున్నారు. అమెరికాలోకి డ్రగ్స్ ప్రవాహాన్ని అరికట్టడాన్ని సైన్యం తీవ్రతరం చేసిందని అన్నారు. దాడికి గురైన నౌకలు, డ్రగ్స్ ముఠాలతో నౌకలకు ఉన్న సంబంధం, దాడుల్లో మరణించిన వ్యక్తుల గురించిన వివరాలను ట్రంప్ యంత్రాంగం వెల్లడించలేదు. తమ వాదనలకు మద్దతుగా ఆధారాలను కూడా చూపలేదు. ఈ ప్రాంతంలో ట్రంప్ యంత్రాంగం అసాధారణంగా పెద్ద సంఖ్యలో యుద్ధనౌకలను మోహరించిన సంగతి తెలిసిందే.

# నిత్యం ఘర్షణలతో మమ్మల్ని బిజీగా ఉంచేందుకు భారత్ ప్లాన్..



కింద పడినా తనదే పైచేయి అనే వారిలో పాకిస్తాన్ ముందు ఉంటుంది. ఆ ఉగ్ర దేశం చెప్పే అబద్దాలకు అంతు లేకుండా పోతోంది. ఎన్నిసార్లు పక్కా ఆధారాలతో బుద్ధి చెప్పినా.. భారత్‌పై మాత్రం అక్కసు వెల్లగక్కుతోంది. తాజాగా మరోసారి పిచ్చి ప్రేలాపనలు పేలింది. అఫ్గానిస్తాన్‌తో ఘర్షణల నేపథ్యంలో పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్.. భారత్‌పై నిందలు మోపారు. నిత్యం ఘర్షణలతో పాకిస్తాన్‌ను బిజీగా ఉంచాలని భారత్ వ్యూహాలు పన్నుతోందని పిచ్చి కూతలు కూశారు. ఇటీవల ఇలాంటి వ్యాఖ్యలు ఎక్కువైపోయాయి. ఆపరేషన్ సిందూర్‌తో కాళ్ల బేరానికి వచ్చిన పాకిస్తాన్.. ఆ తర్వాత మాట మార్చింది. ట్రంప్ జోక్యం వల్లే యుద్ధం ఆగిందని చెప్పింది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ ఓవైపు దాడులు ఆపాలని కోరుకుంటూనే.. మరోవైపు అబద్దాలు విపరీతంగా ప్రచారం చేసింది. ఇప్పుడుఅఫ్గానిస్తాన్‌తో ఘర్షణల విషయంలోనూ పాక్ అలాంటి వ్యూహమే అవలంభిస్తోంది. ఖవాజా పదేపదే భారత్‌పై నిందలు మోపేందుకు ప్రయత్నిస్తున్నారు. అఫ్గాన్‌తో తాజాఘర్షణలు ఆపేందుకు ఖతార్, తుర్కియే చేస్తున్న మధ్యవర్తిత్వ ప్రయత్నాలు ఆశాజనకంగా ఉన్నాయని తెలిపిన ఖవాజా.. తూర్పు, పశ్చిమ సరిహద్దుల ఘర్షణల్లో తాము నిత్యం నిమగ్నమయ్యేలా భారత్ ప్రణాళికలు రచిస్తోందని పొంతన లేని ఆరోపణలు చేశారు. అఫ్గాన్ ఘర్షణలు, ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ ఆసిఫ్ ఈమేరకు వ్యాఖ్యలు చేశారు. అఫ్గానిస్థాన్ మాజీ అధ్యక్షుడు అష్రఫ్ ఘనీ కాలం నుంచి భారత్ తమపై పరోక్ష యుద్ధం చేస్తోందని ఆసిఫ్ ఆరోపించారు. దీనికిసంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నా యని చెప్పారు. అవసరమైతే వాటిని బయటపెడతామన్నారు. పాక్, అఫ్గానిస్తాన్ జరిగిన ఘర్షణలకు కూడా భారత్ కారణమంటూ.. అఫ్గానిస్తాన్‌ను పావుగా వాడుకుంటూ.. భారత్ ప్రాక్సీ వార్ చేస్తుందని ఇటీవల ఆరోపించిన విషయం తెలిసిందే.

# ఈ చారిత్రక గెలుపు భవిష్యత్ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుందని వ్యాఖ్య



న్యూఢిల్లీ: ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచకప్ 2025 ఫైనల్స్‌లో అద్భుత విజయం సాధించిన భారత జట్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఫైనల్‌లో భారత క్రీడాకారిణుల ప్రదర్శన అత్యుత్తమ నైపుణ్యం, గొప్ప ఆత్మ విశ్వాసంతో నిండి ఉందని ఆయన కొనియాడారు. ఈ చారిత్రక విజయంపై ప్రధాని స్పందిస్తూ టోర్నమెంట్ ఆద్యంతం మన జట్టు అసాధారణమైన టీమ్‌వర్క్, పట్టుదలను ప్రదర్శించింది. మన క్రీడాకారిణులకు నా అభినందనలు అని పేర్కొన్నారు. భారత మహిళల జట్టు కనబరిచిన స్ఫూర్తిని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ గెలుపు కేవలం ఒక ట్రోఫీ మాత్రమే కాదని, దేశంలోని భవిష్యత్ ఛాంపియన్లకు గొప్ప ప్రేరణగా నిలుస్తుందని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. "ఈ చారిత్రక విజయం, క్రీడలను కెరీర్‌గా ఎంచుకోవడానికి యువతను మరింత ప్రోత్సహిస్తుంది అని ఆయన అన్నారు. భారత జట్టు సాధించిన ఈ అద్భుతమైన విజయం దేశానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.

# ఇంగ్లాండ్‌లో లోకల్ ట్రైన్‌లో దుండగుడు హల్చల్

ఇంగ్లాండ్‌లో దారుణం చోటుచేసుకుంది. శనివారం అర్ధరాత్రి సమయంలో లోకల్ ట్రైన్ లో ఓ దుండగుడు కత్తితో ప్రయాణికులపై దాడి చేశాడు. దీంతో పదిమంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. ఇందులో తొమ్మిది మంది పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే..శనివారం అర్ధరాత్రి కేంబ్రిడ్జి యూనివర్సిటీ సమీపంలోని హంటింగ్ డన్ రైల్వే స్టేషన్ నుంచి రైలు లండన్ కు వెళ్తుండగా ఓ దుండగుడు ప్రయాణికులపై కత్తితో దాడి చేశాడు. దాడిలో గాయపడ్డ ప్రయాణికులు భయంతో హాహాకారాలు చేశారు. మరికొందరు ప్రాణభయంతో టాయిలెట్లలో దాక్కున్నారు. కత్తిపోట్ల కారణంగా ప్రయాణికుల రక్తంతో రైలు బోగీ తడిసిపోయిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పొడవాటి కత్తితో దుండగుడిని చూశామని, కత్తితో విచక్షణారహితంగా ప్రయాణికులపై దాడి చేశాడని పలువురు ప్రయాణికులు పేర్కొన్నారు. ప్రయాణికుల సమాచారంతో వెంటనే హంటింగ్ డన్ స్టేషన్ చేరుకున్న పోలీసులు.. ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. కత్తిపోట్లకు గురైన ప్రయాణికులను అంబులెన్స్ లలో ఆసుపత్రికి తరలించారు.

# ఆఫ్ఘనిస్థాన్‌లో 6.3 తీవ్రతతో భారీ భూకంపం

ఆఫ్ఘనిస్థాన్‌లో సోమవారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. దేశంలోని అతిపెద్ద నగరాల్లో ఒకటైన మజార్-ఎ-షరీఫ్ సమీపంలో భూమి తీవ్రంగా కంపించినట్లు అమెరికా జియోలాజికల్ సర్వే (యూఎస్‌జీఎస్) వెల్లడించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 6.3గా నమోదైంది. ఈ భూకంపం వల్ల గణనీయమైన ప్రాణనష్టం జరగడంతో పాటు విపత్తు తీవ్రత కూడా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని యూఎస్‌జీఎస్ హెచ్చరించింది. యూఎస్‌జీఎస్ వివరాల ప్రకారం, మజార్-ఎ-షరీఫ్ నగరానికి సమీపంలో భూమికి 28 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. సుమారు 5.23 లక్షల జనాభా ఉన్న ఈ ప్రాంతంలో భూకంపం సంభవించడంతో యూఎస్‌జీఎస్ తన పేజర్ వ్యవస్థలో 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. దీని ప్రకారం.. ప్రాణ, ఆస్తినష్టం తీవ్ర స్థాయిలో ఉండే అవకాశంఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. భూకంపంవల్ల జరిగిన నష్టం, మృతుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని ఆఫ్ఘనిస్థాన్ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. అయితే, క్షేత్ర స్థాయిలో నష్టం ఏమేరకు జరిగిందనే దానిపై ఇంకా స్పష్టత రాలేదని రాయిటర్స్ వార్తా సంస్థ పేర్కొంది. మరోవైపు కూలిపోయిన భవనాల శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక చర్యలు చేపడుతున్న వీడియోలు, చిత్రాలు 'ఎక్స్' (ట్విట్టర్) సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో వైరల్ అవుతున్నాయి. అయితే, ఈ ఫుటేజీని స్వతంత్రంగా ధ్రువీకరించలేదని రాయిటర్స్ తెలిపింది.

# కరూర్ తొక్కిసలాటకు ప్రధాన బాధ్యుడు విజయ్ నే



చెన్నై: తమిళనాడు కరూర్‌లో 41 మంది మరణానికి కారణమైన తొక్కిసలాట ఘటనపై ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్‌ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ దుర్ఘటనకు విజయే ప్రధాన బాధ్యుడని ఆయన పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ "కరూర్‌లో జరిగిన దానికి అందరూ బాధ్యులే, కానీ ఒకరు మాత్రం అత్యంత ప్రధాన బాధ్యులుగా ఉన్నారు" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలతో ఆయన నేరుగా విజయ్‌ను ఉద్దేశించారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. విజయ్ ఏర్పాటు చేసిన రాజకీయ ర్యాలీలోనే ఈ విషాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) విచారిస్తోంది. అయితే, విజయ్‌ను రాజకీయంగా నియంత్రించేందుకే బీజేపీ ప్రభుత్వం సీబీఐని రంగంలోకి దించిందని డీఎంకే ఆరోపిస్తోంది. ఈ దుర్ఘటన జరిగినప్పటి నుంచి డీఎంకే నేతలు విజయ్, ఆయన పార్టీ టీవీకేను బాధ్యులను చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు.

# కొండచరియలు విరిగిపడి 21 మంది మృతి, డజన్ల కొద్దీ గల్లంతు!

తీవ్రమైన వర్షాల కారణంగా కెన్యాలో పెను విషాదం చోటు చేసుకుంది. వెస్ట్రన్ కెన్యాలోని రిఫ్ట్ వ్యాలీ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటంతో కనీసం 21 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ హఠాత్తు విపత్తుతో ఆ ప్రాంతం మొత్తం అల్లకల్లోలంగా మారింది. అధికారులు అందిన సమాచారం మేరకు, ఈ ఘటనలో మరో 30 మంది ఆచూకీ తెలియకుండా పోయింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని, దీంతో అధికారులు, సహాయక బృందాలు తీవ్ర ఆందోళన చెందుతున్నాయి. ఈ ప్రాంతంలో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వెస్ట్రన్ కెన్యాలో సాధారణ జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. వరద ఉధృతికి రోడ్డు మార్గాలు కొట్టుకుపోయాయి, దీంతో అనేక ప్రాంతాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. సహాయక బృందాలు చేరుకోవడానికి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అనేక చోట్ల ఇళ్లు ధ్వంసమవడంతో వందలాది మంది నిరాశ్రయులయ్యారు. వారికి అత్యవసర సహాయం అందించడానికి స్థానిక పరిపాలన ప్రయత్నిస్తోంది. గల్లంతైన వారి కోసం పోలీసులు, సైన్యం సహాయంతో రెస్క్యూ ఆపరేషన్లను యుద్ధప్రాతిపదికన నిర్వహిస్తున్నారు. కొండచరియల కింద చిక్కుకున్న వారిని బయటకు తీయడానికి, వరదల్లో చిక్కుకున్న వారికి రక్షణ కల్పించడానికి శ్రమిస్తున్నారు. గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించేందుకు హెలికాప్టర్లను కూడా సిద్ధం చేశారు. భద్రతా పరిస్థితులు మెరుగుపడిన వెంటనే ఆహారం, ఇతర సహాయక సామగ్రిని పంపిణీ చేయడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

# సంపాదకీయం

## రైతుల వెన్నువిరుస్తున్న విపత్తులు!

తెలుగు రాష్ట్రాలను, అందులో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌ను కకావికలం చేసిన మొంథా తుపాను సృష్టించిన విలయానికి తీరప్రాంత ప్రజల జీవనం అస్తవ్యవస్థమైపోయింది. తుపాను ధాటికి పంటలు నీట మునిగి రైతులు నిండా మునిగి పోయారు. ఎటు చూసినా పంట పొలాలు సముద్రాలను తలపించాయి. ఆరుగాలం కష్టించి పండించిన పంటలు నీటి పాలు కావడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. పొట్ట దశలో ఉన్న వరి పంట నీళ్లలో తెలియాడుతుంది. పూత కాత దశలోని పత్తి, ఇతర పంటలు మురిగి పోతున్నాయి. కళ్లాల్లో ఆరబెట్టిన వరి, మొక్కజొన్న చేతికి అందకుండా పోయింది. మిర్చి, మొక్కజొన్న, కందులు, పెసరతో పాటు బొప్పాయి, అరటి వంటి ఉద్యానవన పంటలూ ప్రకృతి ప్రకోపానికి గురయ్యాయి. ఎడతెరిపి లేని కుండపోత వానలకు తోడు తుపాన్ తీరం దాటేవేళ విరుచుకుపడ్డ పెనుగాలుల బీభత్సం రైతులకు అపార కష్టం మిగిల్చింది. చేతికొచ్చిన పంటలు నీట మునగ దంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రతి సీజన్‌లోనూ, పక్రృతి వ్యవసాయ రంగానికి ఒక సవాల్ విసురుతుంది. ప్రతికూల వాతావరణం ప్రతిఫలం రైతు చేతికి అందకుండా చేస్తుంది. రైతుకు కష్టాలే పెట్టుబడి, కన్నీళ్లే దిగుబడిగా మారింది. ప్రతి ఏడాది రైతులకు వాయుగండమే. ఈ ఏడాది కూడా వదలలేదు. వరుణ దేవుడు పంట చేతికి వస్తుందనుకుంటున్న సమయానికి తన ప్రతాపం చూపనే చూపాడు. మొంథా తుఫాన్ దాటికి 17 శాఖలకు చెందిన వివిధ రంగాలకు మొత్తం రూ.5,244 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఇవి ప్రాథమిక అంచనాలు మాత్రమే, పూర్తిస్థాయి వివరాలు అందాక నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది. 250 మండలాల పరిధిలోని 1,434 గ్రామాలు, 48 పట్టణాలపై తుపాన్ ప్రభావం పడింది. 161 మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైనట్లు సమాచారం. ప్రభుత్వం సచివాలయంలో రియల్ టైం గవర్నెన్స్ సొసైటీ (ఆర్‌టీజీఎస్) కార్యాలయం నుంచి 'మొంథా' గమనాన్ని పరిశీలిస్తూ.. ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ఆస్తి నష్టం, ప్రాణ నష్టం లేకుండా నివారించింది. అయినా నష్టం సంభవించింది. వ్యవసాయ రంగానికి సంబంధించి 1.38 లక్షల హెక్టార్ల లోని 2.96 లక్షల మెట్రిక్ టన్నుల పంట ఉత్పత్తులు దెబ్బతిని దాదాపు రూ. 829 కోట్ల మేర రైతులు నష్టపోయినట్లు సమాచారం. మొత్తం 1.74 లక్షల మంది రైతులపై తుపాన్ ప్రభావం పడింది. 12,215 హెక్టార్లలో రూ.40 కోట్ల విలువైన ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. 23,979 మంది రైతులకు నష్టం వాటిల్లింది. ఆక్వా రంగంలో 32 వేల ఎకరాల్లోని రూ.514 కోట్ల విలువైన పంటను నష్ట పోయారు. 2,261 పశుసంపదను పశుపోషకులు కోల్పోయారు. 4,794 కిలోమీటర్ల ఆర్ అండ్ బీ రోడ్లు, 311 కల్వర్టులు, వంతెనలు దెబ్బతిన్నాయి. ఈ నష్టం రూ.2,774 కోట్ల వరకు ఉంది.?ఇక రాష్ట్ర వ్యాప్తంగా 2,817 విద్యుత్ స్తంభాలు నేలకొరగ్గా.. 26,575 ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసమయ్యాయి. 429 కిలోమీటర్ల మేర విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. విద్యుత్ శాఖకు రూ.19 కోట్ల నష్టం జరిగినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం విపత్తు బాధితులను ఆదుకునే పరిస్థితి లేదు. గతంలో వలే కేంద్ర ప్రభుత్వం అరకొర సాయం చేసి చేతులు దులుపుకోకుండా రాష్ట్రాన్ని పూర్తి స్థాయిలో ఆదుకోవడానికి ముందుకు రావాలి. వానలొచ్చి పంటలు పాడైన ప్రతీ రైతన్నను ఆదుకోవాలి. ఆపత్కాలంలో సత్వరం సరైన చేయూత అందిస్తేనే రైతుల బతుకులు తెరిపిన పడతాయి. ప్రకృతి ఉత్పాతాలకు బలైన రైతులను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం మానవీయంగా వ్యవహరించాలి. విపత్తులు నష్టాన్ని అంచనా వేయడానికి వచ్చే కేంద్ర బృందాలు వారికి తీరినప్పుడు నష్టం అంచనా వేయడానికి చుట్టపు చూపుగా రావడం తప్ప రాష్ట్రానికి వస్తున్న పరిహారం అరకొరే. విపత్తుల వల్ల జరిగిన నష్టాన్ని కచ్చితంగా అంచనా వేసేందుకు సరైన నమూనా అను సరించడం లేదు. ఖరీఫ్‌లో పంటలు దెబ్బ తింటే నష్టం అంచనా వేయడానికి రబీలో వస్తారు. రబీ పంటలు దెబ్బ తింటే ఖరీఫ్‌లో వస్తున్నాయి ఈ కేంద్ర బృందాలు.. పైగా నష్టం అంచనా వేయటానికి వచ్చే కేంద్ర బృందాలు రహదారుల పక్కన ఉన్న పంటల పొలాలను మాత్రమే పరిశీలిస్తున్నాయి. మారుమూల గ్రామాలకు వెళ్లటం లేదు. కొన్ని చోట్ల కేవలం ఫొటో ప్రదర్శనలకే పరిమితం అవుతున్నారు. దీనివల్ల పంట నష్టం పూర్తిస్థాయిలో అంచనా వేయటం సాధ్యమా? ఆ మాత్రం దానికి హంగు అర్భాటలతో ఢిల్లీ నుంచి రావడం ఎందుకు? అలాగే కేంద్ర బృందాలు నష్టం అంచనా వేసి కేంద్ర ప్రభుత్వానికి అందిస్తే వారు విదిలింపులతో సరిపెడు తున్నారు. విపత్తుల కారణంగా రైతులు ఏటా 50 % మేరకు పంటలు నష్టపోతున్నట్లు సమాచారం. రైతు పెట్టిన పెట్టుబడిలో 10% కూడా నష్టం అందని పరిస్థితి. కేంద్ర ప్రభు త్వం నిబంధనలు రైతును ఆదుకునే విధంగా లేవు. రైతుకు అతి పెద్ద నష్టం విపత్తుల వల్లనే,

దీని నుంచి రైతును రక్షించడానికి మార్గాలు అన్వేషించాలి కేంద్ర ప్రభుత్వం. అట్లాగే అభివృద్ధి చెందుతున్న దేశాలు పురోభివృద్ధి పేరిట పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నాయి. మానవ తప్పిదాల మూలంగానే విపత్తులు వ్యవసాయరంగం వెన్ను విరుస్తున్నాయి.

# మేరునగధీరుడు బల్వంత్ ఫడ్కే

వాసుదేవ్ బల్వంత్ ఫడ్కే దేశంలో చాలా మందికి తెలియని, విని ఉండని పేరు. ఆ త్యాగధనుని గురించి చరిత్ర పుస్తకాలలో కూడా ఎక్కడా కనిపించదు. భారత దేశంలో సాయుధ తిరుగుబాటుకు బీజం వేసిన వ్యక్తి ఆయనే అని, తొలి దేశద్రోహం కేసు నమోదు కాబడింది ఆ ఉద్యమ కారుని మీదే అన్న విషయం తెలిస్తే ఆశ్చర్యం కలుగక మానదు. ఆంగ్లేయుల దురాగతాలను ఎదిరించి, శ్వేత జాతీయులపై తుపాకీ ఎక్కుబెట్టిన వీరుడు. బల ప్రయోగం ద్వారానే ఆంగ్లేయులను దేశం నుండి తరిమి వేయాలని తీర్మానించి, అమలులో ప్రాణాలు అర్పించిన వీర యోధు డు. శక్తివంత మైన బ్రిటిష్ సామ్రా జ్యాన్ని ఒంటిచేత్తో ఎదిరించి, సాయుధ తిరుగు బాటును రేకెత్తిం చి, భారత్‌లో బ్రిటిష్ అధికారాన్ని నాశనం చేసి హిందూ రాజ్యాన్ని పునః స్థాపిస్తా నని ప్రతిజ్ఞ చేసిన మేరు నగధీరుడు. 1879 అక్టోబర్ 22న ఆంగ్ల ప్రభుత్వం మొదటి రాజద్రోహ నేరం మోపబడింది ఈ వీరుడి పైనే కావడం గమనార్హం. వాసుదేవ బల్వంత ఫడ్కే (4 నవం బర్ 1845 %–% 17 ఫిబ్రవరి 1883) బ్రిటీష్ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన భారతీయ స్వాతంత్ర్య సమర యోధుడు. ఫడ్కే 1845 నవంబర్ 4న ప్రస్తుతం మహారాష్ట్ర లోని రాయ్‌గఢ్ జిల్లాలో ఉన్న పన్వెల్ తాలూకాలోని షిర్ఢోన్ గ్రామంలో మరాఠీ చిత్పవన్ బ్రాహ్మణ రైతుకుటుంబంలో కుటుంబంలో జన్మించిన వాసుదేవ్, ప్రాథమిక విద్య తన గ్రామమైన షిర్ఢోన్ లోనే పూర్తి చేశాడు. హైస్కూల్ విద్యకు పూనాకు వెళ్ళగా ఆంగ్లేయులకు వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడు తున్నాడని 9 వ తరగతి లో బడి నుండి బయటకు పంపారు. పుణే నగరం చేరుకుని మిలటరీ అక్కౌంట్స్ డిపార్టుమెంటులో గుమాస్తాగా 15 సంవత్సరాల పాటు పని చేశాడు. సొంత గడ్డపై వ్యవసాయం చేస్తూ, రైతులపై అధిక పన్నులు విధిస్తున్న ఆంగ్లేయు లకు ఎదురు తిరిగాడు. వలస పాలన నుండి భారత స్వాతంత్ర్యం పొందే లక్ష్యంతో కోలి, బిల్లు, దంగర్ ఆదిగా సుమారు 300 మంది ఆదివాసీ యువకుల సహాయంతో 'రామోషి' అనే విప్లవ తిరుగుబాటు బృందాన్ని రూపొందించి, వారికి యుద్ధ విద్యలపై శిక్షణ నిర్వహిం చాడు. వాసుదేవ్ మొదట ప్రభుత్వ ఖజా నాలపై దాడి చేయడం మొదలు పెట్టాడు. అలా కొల్లగొట్టిన డబ్బును రైతులకు, ఆదివాసీలకు పంచే వాడు. ఆయుధాలు



సమకూర్చు కొనేవాడు. బ్రిటీష్ సైనికులపై హఠాత్తుగా జరిపిన గెరిల్లా దాడుల వల్ల ఏకంగా పుణె నగరం పైనే ఫడ్కే పట్టు సాధించి, పూనాలో బలవంతు డైన తిరుగుబాటు నాయకుడైనాడు. దానితో ఆంగ్లే యులు పెద్దసైన్యం పంపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏకకాలంలో అనేక దాడులను నిర్వహించడానికి వాసుదేవ బల్వంత ఫడ్కే ప్రణాళికలు రచించినా పరిమిత విజయాన్నే అందించాయి. ఒకసారి ఘనూరు గ్రామంలో సైన్యంతో నేరుగా తలప డ్డాడు. వాసుదేవ్ ను పట్టుకుంటే బ్రిటిష్ ప్రభుత్వం బహుమానం ప్రకటిస్తే... బొంబాయి గవర్నర్‌ను పట్టుకున్నందుకు ఫడ్కే ఎదురు బహుమానం ప్రకటించాడు. ప్రతి యూరోపియన్‌ని చంపినందుకు బహుమతిని ప్రకటించాడు. కొన్ని రోజులు పూనాను వదిలి హైదరాబాద్ కు వచ్చాడు. అప్పుడు హైదరాబాద్ పై రోహిల్లాల తిరుగు బాటు జరుగుతున్నది. వాసుదేవ్ వారితో జత కట్టి నిజాంపై తిరుగుబాటు చేసాడు. రోహిల్లా లతో పాటు అరబ్బులు కూడా ఆయనతో చేతులు కలపారు. కాని ఆంగ్లేయుల గూఢ చారులు వాసుదేవ్ ఆచూకీ తెలుసుకున్నారు. బ్రిటిష్ మేజర్ హెన్రీ విలియం డేనియల్, హైదరాబాద్ నిజాం పోలీసు కమిషనర్ అబ్దుల్ హక్ తదతరులు అవిశ్రాంతంగా ఆయన అచూకి కోసం వెతికారు. 20 జూలై 1879న పండార్‌పూర్ వెళ్తున్న పుడు కలడ్గి జిల్లాలో జరిగిన తీవ్రమైన పోరాటంలో వాసుదేవ్ ను ఒక దేవాలయంలో బంధించారు. ఫడ్కేని విచారణ నిమిత్తం పూణేకు తీసుకెళ్లారు. సర్వజనిక్ కాకా అని పిలువబడే గణేష్ వాసుదేవ్ జోషి ఆయన కేసును వాదించాడు. ఫడ్కేకి జీవిత ఖైదు విధించారు. ఆయన భారత్‌లో ఉంటే ప్రమాద కరమని గ్రహించి, జీవితాంతం ఏడెన్‌లోని జైలుకు తరలించారు. అతనికి సంకెళ్లు వేసి ఏకాంత నిర్బంధంలో ఉంచారు. అక్కడ 13 ఫిబ్రవరి 1883న జైలు నుండి అతను తప్పించుకున్నా మళ్ళీ వెంటనే తిరిగి స్వాధీనం చేసు కున్నారు బ్రిటీష్ పోలీసులు. అప్పటి నుంచి నిరహార దీక్ష చేస్తూ 17 ఫిబ్రవరి 1883న వాసుదేవ బల్వంత ఫడ్కే తుది శ్వాస విడిచాడు. ఫడ్కే భారత సాయుధ తిరుగు బాటు పితామహుడిగా పేరు పొందాడు. స్వతంత్ర ఉద్యమంలో సహ సభ్యులకు స్ఫూర్తిని అందించాడు. ఈ సమయంలో ఆయన కార్య కలాపాలను బంకిం చంద్ర చటోపాధ్యాయ్ రచించిన దేశభక్తి నవల ఆనంద్ మఠ్ లో పొందు పరిచారు. కానీ అప్పటి బ్రిటీష్ వలస ప్రభుత్వం దీన్ని ఆమోదించ లేదు. అందుకని ఈ అంశాలు తొలగించి పుస్తకాన్ని కుదించి ముద్రించా ల్సి వచ్చింది. 1984 లో, భారతీయ పోస్టల్ సర్వీస్ ఫడ్కే గౌరవార్థం 50 పైసల స్టాంపును విడుదల చేసింది. ఆయన గౌరవార్థం దక్షిణ ముంబై లోని మెట్రో సినిమా సమీపంలో ఒక చౌక్ పేరు పెట్టారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# అమెరికా డాలర్ ఆధిపత్యానికి చైనా సవాల్




డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

చైనా డాలర్‌కు షాక్ ఇస్తోంది. అమెరికన్ డాలర్ ప్రపంచ వాణిజ్యంలో ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్న సమయంలో చైనా తన డిజిటల్ రెన్మిన్బీ (ఇ-సీఎన్వై) ద్వారా దానికి గట్టి పోటీ ఇవ్వాలని సన్నద్ధమవుతోంది. ఈ డిజిటల్ కరెన్సీ ద్వారా డాలర్‌పై ఆధారపడకుండా స్థానిక కరెన్సీలతో నేరుగా వాణిజ్య లావాదేవీలు జరిపే అవకాశం కల్పించడమే లక్ష్యం. ప్రపంచ దేశాలు అమెరికా సుంకాల ఒత్తిడిని ఎదుర్కొంటున్న వేళ చైనా ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటోంది. అమెరికా–చైనా వాణిజ్య యుద్ధం ముమ్మరం అవుతున్న సందర్భంలో డాలర్‌కు ప్రత్యామ్నాయ ఆర్థిక వ్యవస్థ అవసరమని అనేక దేశాలు భావిస్తున్నాయి. చైనా ఈ భావనను బలపరుస్తూ తన ఇ-సీఎన్వైని ఆసియాన్ (అసోసియేషన్ ఆఫ్ సౌత్‌ఈస్ట్ ఏషియన్ నేషన్స్), పశ్చిమాసియా దేశాల బ్యాంకులతో అనుసంధానం చేస్తోంది. ఈ వ్యవస్థ పది సెకండ్లలోపు లావాదేవీలను పూర్తి చేస్తుంది. సొసైటీ ఫర్ వరల్డ్‌వైడ్ ఇంటర్‌బ్యాంక్ ఫైనాన్షియల్ టెలికమ్యూనికేషన్స్ (స్విఫ్ట్) ప్రొటోకాల్స్‌కు అతీతంగా పనిచేస్తుంది. బ్లాక్‌చైన్ ఆధారిత డిజిటల్ యువాన్ ద్వారా చైనా కొత్త చెల్లింపు వ్యవస్థను రూపొందిస్తోంది. స్విఫ్ట్ వ్యవస్థ దశాబ్దాలుగా డాలర్ ఆధారిత లావాదేవీలకు వెన్నెముకగా నిలిచింది. కానీ ఇది బ్యాంకుల మధ్య చెల్లింపు ఆదేశాలను మాత్రమే పంపుతుంది. వాస్తవ కరెన్సీ బదిలీ జరగదు. అయితే చైనా సెంట్రల్ బ్యాంకు నెట్‌వర్క్ ద్వారా నేరుగా డిజిటల్ కరెన్సీని తక్షణం బదిలీ చేయగలదు. ఇది వేగవంతం. ఇది చవకగా ఉంటుంది. మధ్యవర్తి బ్యాంకులు అవసరం లేదు. ఛార్జీలు లేవు. సమయం వృథా కాదు. చైనా ఈ వ్యవస్థ ద్వారా డాలర్ ప్రాబల్యానికి మూడు ప్రధాన స్తంభాలను సవాల్ చేస్తోంది. మొదటిది చమురు వాణిజ్యం. రెండవది స్విఫ్ట్ మధ్యవర్తులు. మూడవది డాలర్ విలువ కట్టే నిల్వలు. ప్రపంచ వాణిజ్య విలువలో దాదాపు 38 శాతం ఈ నెట్‌వర్క్‌కు అనుసంధానం కాగలదని యాక్సిస్ బ్యాంకు రిటైర్డ్ వైస్ ప్రెసిడెంట్ నరీందర్ కుమార్ భాసిన్ అంచనా వేశారు. ఇది కేవలం ఆర్థిక పోటీ కాదు. సమాంతర ఆర్థిక ప్రపంచాన్ని సృష్టించడమే. అయితే ఈ వ్యవస్థకు రిస్క్‌లు లేకపోలేదు. చైనా చెల్లింపు నెట్‌వర్క్ ఉపయోగించే దేశాల లావాదేవీ డేటా చైనా నియంత్రణ సంస్థలకు బహిర్గతమవుతుంది. ఇది చైనా సాంకేతిక మౌలిక సదుపాయాలపై ఆధారపడేలా చేస్తుంది. ఫలితంగా ఆ దేశాల ఆర్థిక స్వాతంత్ర్యం పరిమితం అవుతుంది. ఇది ఒక రకమైన డిజిటల్ ఆధిపత్యం కావచ్చు. చైనా ప్రభుత్వం ఈ డేటాను రాజకీయ ఒత్తిడి కోసం ఉపయోగించవచ్చు. ఇది దేశాలకు ఆందోళన కలిగిస్తుంది. ఇప్పటికే బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా), ఆసియాన్ దేశాలు ఇ-సీఎన్వైని పరీక్షిస్తున్నాయి. 2024 నాటికి 260 మిలియన్ యూజర్లు ఈ డిజిటల్ కరెన్సీని ఉపయోగించారు. మొత్తం 250 బిలియన్ డాలర్ల లావాదేవీలు జరిగాయి. ఇది పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా (పీబీఓసీ) డేటా ప్రకారం. అమెరికా–చైనా టెక్ యుద్ధం ముమ్మరంగా ఉండటంతో ఈ మద్దతు మరింత పెరుగుతుంది. అమెరికా సుంకాలు పెంచడంతో చైనా ఉత్పత్తులపై ఒత్తిడి పెరిగింది. దీని ప్రభావం ఇతర దేశాలకు కూడా వ్యాపించింది. డాలర్ లేకుండా వాణిజ్యం చేయాలంటే ఇ-సీఎన్వై ఒక మార్గం. రెండు దేశాల మధ్య స్థానిక కరెన్సీలతో లావాదేవీలు జరిగితే ఖర్చులు తగ్గుతాయి. వాణిజ్యం చవకగా మారుతుంది. డాలర్ మార్పిడి రేటు రిస్క్ తప్పుతుంది. ఇది పరోక్షంగా డాలర్ ఆధిపత్యాన్ని దెబ్బతీస్తుంది. కానీ డాలర్ ఆధిపత్యం అంత సులభంగా తగ్గదు. 2024 స్విఫ్ట్ రిపోర్ట్ ప్రకారం ప్రపంచ లావాదేవీలలో 88 శాతం ఇంకా డాలర్‌లోనే జరుగుతున్నాయి. యూరో 7 శాతం మాత్రమే. రెన్మిన్బీ కేవలం 3 శాతం. అంతర్జాతీయ నిల్వలలో డాలర్ వాటా 59 శాతం. రెన్మిన్బీ 2.5 శాతం మాత్రమే. చైనా ఆర్థిక వ్యవస్థ పెద్దదైనా దాని కరెన్సీ అంతర్జాతీయంగా పూర్తి నమ్మకం సంపాదించలేదు. రాజధాని నియంత్రణలు, పారదర్శకత లోపం, రాజకీయ రిస్క్‌లు అడ్డుపడతాయి. చైనా కలలు పెద్దవి. డాలర్‌ను పక్కన పెట్టి సమాంతర ఆర్థిక ప్రపంచం సృష్టించాలని ఆశిస్తోంది. బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (బీఆర్ఐ) ద్వారా ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలతో ఆర్థిక బంధాలు బలోపేతం చేసుకుంటోంది. ఈ దేశాలు డాలర్ ఆధారిత ఆంక్షల నుంచి బయటపడాలని కోరుకుంటున్నాయి. రష్యా ఉక్రెయిన్ యుద్ధం తర్వాత స్విఫ్ట్ నుంచి రష్యాను తొలగించడం ఈ భయాన్ని మరింత పెంచింది. ఇప్పుడు రష్యా–చైనా మధ్య 90 శాతం వాణిజ్యం రూబుల్, రెన్మిన్బీలలో జరుగుతోంది. భారత్ కూడా రూపీ ద్వారా వాణిజ్యం ప్రోత్సహిస్తోంది. రష్యా, యూఏఈ, శ్రీలంకతో ఈ ఒప్పందాలు కుదుర్చుకుంది. కానీ ఇ-సీఎన్వైతో భారత్ ఇంకా అప్రమత్తంగా ఉంది. డేటా భద్రత, చైనా ఆధిపత్యం ఆందోళన కలిగిస్తున్నాయి. బ్రిక్స్ లోపల ఒక సాధారణ చెల్లింపు వ్యవస్థ రావచ్చు. కానీ అది ఇ-సీఎన్వై ఆధారితమా లేక స్వతంత్రమా అన్నది స్పష్టం కాదు. చైనా డిజిటల్ యువాన్‌ను బలోపేతం చేసుకోవడానికి ఇంకా చాలా మార్గాలు అన్వేషిస్తోంది. హాంకాంగ్, మకావులో పైలట్ ప్రాజెక్టులు సఫలంగా సాగుతున్నాయి. సింగపూర్, థాయ్‌లాండ్‌లతో క్రాస్–బోర్డర్ టెస్టులు జరుగుతున్నాయి. 2022 ఒలింపిక్స్ సమయంలో బీజింగ్‌లో టూరిస్టులు ఇ-సీఎన్వై ఉపయోగించారు. ఇది అంతర్జాతీయ గుర్తింపు పెంచింది. అయితే ప్రపంచ దేశాలు చైనాను ఎంతవరకు నమ్మగలవు? ఇదే ప్రధాన ప్రశ్న. అమెరికా డాలర్ నమ్మకానికి కారణం దాని స్థిరత్వం, ఓపెన్ మార్కెట్, స్వతంత్ర సెంట్రల్ బ్యాంక్. చైనా పీబీఓసీ పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలో ఉంది. కరెన్సీ విలువను ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. ఇది అంతర్జాతీయ విశ్వాసాన్ని తగ్గిస్తుంది. మరోవైపు డాలర్ ఆధిపత్యం కూడా సవాళ్లు ఎదుర్కొంటోంది. అమెరికా జాతీయ రుణం 35 ట్రిలియన్ డాలర్లు దాటింది. ఇది డాలర్ విలువపై ఒత్తిడి తెస్తుంది. ఇంఫ్లేషన్, వడ్డీ రేట్లు పెరగడం వల్ల డాలర్ ఆకర్షణ తగ్గుతుంది. ఈ ఖాళీని చైనా నింపుకోవాలని చూస్తోంది. ముగింపుగా చెప్పాలంటే చైనా డిజిటల్ రెన్మిన్బీ ద్వారా డాలర్‌కు గట్టి పోటీ ఇస్తుంది. ఇది సాధ్యమే. కానీ పూర్తి విజయం ఇంకా దూరం. నమ్మకం, సాంకేతిక ఆధారం, రాజకీయ స్థిరత్వం అవసరం. సమాంతర ఆర్థిక ప్రపంచం రావచ్చు. కానీ అది డాలర్‌ను పూర్తిగా తొలగించదు. బహుళ కరెన్సీ వ్యవస్థ ఆవిర్భవించవచ్చు. భవిష్యత్తు ఆసక్తికరంగా ఉంటుంది.

# అపర అన్నవరం... మరో శబరి మల

"శ్రీ రత్నగిరీశాయ గౌతమీ తీరవాసినే, ఆదినారాయణాయ శ్రీసత్య దేవాయ మంగళమ్", తెలంగాణ ప్రాంతంలోనే అరుదైనదై, పవిత్ర గోదావరి నదీ తీరాన గుట్టపై వెలసి, సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురికి 11కిలో మీటర్ల దూరాన మంచిర్యాల జిల్లా సరిహద్దున దండేపెల్లి మండలం గూడెం వద్ద భక్తుల పాలిటి వరదునిగా వాసి కెక్కిన సర్వజన బాంధవుడైన గూడెం రమా సహిత సత్యనారాయణ స్వామి కార్తీక పౌర్ణమి జాతర వేడుకలు నవంబర్ 3 నుండి అత్యంత వైభవంగా జరుగ నున్నాయి. పూర్వము గూడెం గ్రామ వాస్తవ్యుడైన శ్రీ గోవర్ధన పెరుమాండ్ల స్వామి అనే చాత్తాద శ్రీ వైష్ణవునికి శ్రీ స్వామి, స్వప్న దర్శనం గావించి, మీగ్రామ శివారు రాట్నపు చెవులు కొండపై వెలిశాను అని చెప్పారట. అది స్వప్నమే కదా! అని విశ్వసించక మిన్నకుండి నాడట. కాని మరునాడు స్వప్నములో మళ్ళీ స్వామి రావడంతో... పెరుమాండ్ల స్వామి కొండ ఎక్కి, స్వామి వెలసిన చోటు కోసం వెతక నారంభించి తిరిగి తిరిగి ఎంత వెతికినా 'జాడ తెలియక పోవడంతో సాయంత్రం ఇంటి కేగి నిద్రకు ఉపక్రమించగా, నీవుండే జాడ తెలుసుకునేంత జ్ఞానము నాకెక్కడిది స్వామి? నన్ను మన్నించి దర్శనమివ్వు! అని మనసులో తలచుకొని నిద్రించడం జరిగింది. ఆ రాత్రి స్వప్నములో స్వామి అగుపించి ఆ కనపడుతున్న అదే రాట్నపు చెవుల కొండపై ఒక చిన్ననీటి కొలను (సారితే) దానికి దగ్గరగా ఉత్తర దిశలో ఉన్న గుహలో నేనున్నాను అని చెప్పి అదృశ్యమైనాడు. తెల్ల వారగానే ఆతృత పట్ట జాలక కొండపై వేగి కలలో అగుపించిన గుహలో వెదికితే, గుహలో చిన్న విగ్రహం దర్శన మిచ్చింది. విగ్రహాన్ని వెంటనే పెరుమాళ్లు పరుగున వెళ్ళి గోదావరిలో శుచిగా స్నానమాచరించి పూజా ద్రవ్యాలతో కొండ చేరుకొని



విగ్రహమున్నచోట శుభ్రపరచి స్వామివారికి అభిషేకాదులు, పూజలు జరిపి నైవేద్యం పెట్టగా, విషయం తెలుసుకున్న. గ్రామ ప్రజలు కొండను చేరుకొని స్వామి దర్శనం చేసుకున్నారు. దైవ ప్రభావము చేత వారి కోరికలన్నియు తీరాయట.

ఇలా కొండ పై దేవుడు వెలిశాడన్న వార్త ఊరూరా పాకి అందరూ దర్శనానికి రావడం మొక్కడము భక్తుల కోర్కెలు తీరడము, పెరుమాండ్లు ప్రతి రోజు స్వామి వారికి పూజాధికాలు, నిర్వహించడము ద్వారా స్వామి మహత్యము తొందరలో అందరికి తెలిసి పోవడము జరిగింది. రోజులు గడిచిన కొలది శ్రీ పెరుమాండ్లు స్వామి ఆలోచించి శ్రీ సత్యనారాయణ స్వామి, రమాదేవి విగ్రహాలు పెద్దవి చేయించి భక్తుల సహకారముతో ఆలయ నిర్మాణము గావించి శ్రీ క్రోధి నామ సంవత్సర మాఘ శుద్ధ దశమి (1964) లో విగ్రహ ప్రతిష్ఠ చేశారు. కొండ పైకి వెళ్ళుటకై దారి, మంచి నీటి బావి త్రవ్వించారు. నాటి నుండి అసంఖ్యాక భక్తుల కోర్కెలు తీర్చుతూ శ్రీ స్వామి వారు నిత్య వినూత్న కళలతో వెలుగొందు చున్నాడు. ఈ దేవాలయము తెలంగాణలో ఎంతో ప్రసిద్ధి గాంచిన ఏకైక శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయము. కొండకు దాదాపు 1.కి.మీ. దూరాన పరమ పవిత్రమైన గోదావరి నది ప్రవహిస్తున్నది. భక్తులు అందు స్నానమాచరించి శ్రీ స్వామి వారిని దర్శించుకొనుట పరిపాటి. ఈ దేవస్థానములో ఎక్కువ సంఖ్యలో శ్రీ స్వామి వారి వ్రతమును చేసుకుంటారు. కుంకుమార్చనలు, అష్టోత్తరములు, అభిషేకము, హారతులు, ఇత్యాది అర్చనలు చేయించుకొని భక్తులు భగవదనుగ్రహ పాత్రులు అవుతున్నారు. గోదావరి తీరాన ఒక గుట్టపై సత్యనారాయణ స్వామి, అదే ప్రాంతంలో పక్కన ఎత్తైన ప్రదేశంలో అయ్యప్ప స్వామి వెలసి, తెలంగాణలో అపర అన్నవరంగా, మరో శబరిమలైగా పెరిన్నకగన్న గూడెం గుట్ట విశేష ప్రాధాన్యత కలిగి ఉంది. కార్తీక పౌర్ణమి జాతర నిర్వహణకై దేవస్థానం వ్యవస్థాపక కుటుంబ సభ్యులు, అర్చకులు, కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాల నిర్వహణకై తగు ఏర్పాట్లు గావిస్తున్నారు. మారహిత శ్రీసత్యనారాయణ స్వామి ఆలయంలో ఈ నెల 5న కార్తీక పౌర్ణమి రోజున నిత్య హవనం, బలిహరణం, మహా పూర్ణాహుతి, యజ్ఞ పరి సమాప్తి, మహదాశీర్వచనం, తీర్థ ప్రసాదాల వితరణ తదితర ఉత్సవ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో మంచిర్యాల, కరీంనగర్, జగిత్యాల ఆర్టీసీ వారు ప్రత్యేకంగా బస్సులు నడప నున్నారని ఈఓ శ్రీనివాస్ సంకటాల వివరించారు.

# స్థానిక సమస్యలపై బీజేపీ దీక్ష -జయప్రదం చేయండి

**– బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్**



రాయపర్తి నవంబర్ 3(వుదయం ప్రతినిధి): భారతీయ జనతాపార్టీ (బీజేపీ) రాయపర్తి మండల కార్యవర్గ సమావేశం స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్ సభాధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు పాలనా వైఫల్యం కారణంగానే నిధులు లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుబడి ప్రజలు నిత్యం సమస్యలతో బాధపడుతున్నారు ఎన్నో హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. అర్హులైన నిరుపేదలకు వెంటనే డబుల్ బెడ్ రూం ఇళ్ళు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మొంథా తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే అధికారులను క్షేత్ర స్థాయి కి పంపి పంట నష్టం వాటిల్లిన ప్రాంతాల్లో పర్యటించి రైతుల వివరాలు సేకరించి తక్షణమే నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, తీవ్రంగా నష్ట పోయిన రైతులకు ఎకరాకు యాభై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ శ్రేణులు తమ తమ గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకొని బీజేపీ పట్ల సానుకూల దృక్పథం తో ఉండే విధంగా నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల ఆరో తేదీన బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ నేతృత్వంలో 24గంటల దీక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అని, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు కన్నెకంటి క్రిష్ణారెడ్డి, గడ్డం నరేంధర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎనగందుల శ్రవన్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మందపురి రాజు, మండల పధాధికారులు వీర బ్రహ్మం, రాజశేఖర్, అశోక్, సందీప్, సురేష్, దినేష్ రాకేష్ సిద్దు నరేష్ వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**–అదనపు కలెక్టర్ డి.వేణు**

**–ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్**



పెద్దపల్లి,నవంబర్ 03 (వుదయం ప్రతినిధి ): అర్జీల పరిష్కారం సత్వరంగా చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి పెండింగ్‌లో ఉంచకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామానికి చెందిన గుండ రమేష్ తాను కల్లు గీత కార్మికుడని, ప్రమాదవశాత్తు శాశ్వత వైకల్యం కలిగిందని పరిహారం ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నాడు. ఈ దరఖాస్తును ఎక్సైజ్ శాఖకు పంపిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన బి. రవికుమార్ ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకోగా, వారధి సొసైటీకి రాస్తూ అవకాశం మేరకు పరిశీలించాలని అదనపు కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట గ్రామానికి చెందిన ఎం. సమ్మక్క ఒంటరి మహిళగా ఆర్థిక సహాయం కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్డిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన డి. శంకరయ్య హనుమాన్ దేవాలయం దగ్గర రెండు బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని ఫిర్యాదు చేయగా, ఎక్సైజ్ శాఖకు రాస్తూ తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారస్తులకు గుర్తింపు కార్డులు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ నవంబర్ 3 (వృదయం ప్రతినిధి): ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డుల పంపిణీ చేశారు. సోమవారం ఎమ్మెల్యే స్వయంగా వ్యాపారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు వీధి వ్యాపారులకు తైబజార్ రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ప్రజలను కోరారు. చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని, అందుకే మీ పిల్లలు ఎంతవరకు చదువుతామంటే అంత వరకు చదివించాలని ఆయన చెప్పారు. ఆరోగ్య భీమా ఉన్న ప్రతి ఒక్కరు ధైర్యంగా జీవించగలరని, అందరూ ఆరోగ్య భీమా పొందాలని సూచించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని గత ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపిస్తూ, ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి పేదవారికి సొంతింటి కల నెరవేరుస్తామని ఆయన స్పష్టం చేశారు. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని దీవించాలని, మాకు మీరంతా అండగా నిలవాలని ఎమ్మెల్యే గారు కోరారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఇంచార్జి గోనెల శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు చిన్న, ఉమర్ , మునీర్, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం సభ్యులు ఎం చందు, ఎన్ వెంకటేష్, ఆంజనేయులు , అన్నపూర్ణ, జగదీష్, సి.కృష్ణ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అర్బన్ పార్క్ లో ఉన్న మూగజీవాలకు రక్షణ ఏది

**–అర్బన్ పార్క్ అధికారుల నిర్లక్ష్యం వల్లే మృత్యువాతలో జింకలు**



సత్తుపల్లి నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): సత్తుపల్లి అర్బన్ పార్క్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆదివారం జరిగిన సంఘటనలో అర్బన్ పార్క్ నుంచి రోడ్డు మీదకు వచ్చిన రెండు చుక్కల జింకలు ఆర్టీసీ బస్సును ఢీకొని గాయ పడ్డాయి వీటికి సత్తుపల్లి పశువైద్యాధికారి డాక్టర్ శశిదీప్ వైద్యం అందించారు . రెండు జింకలలో ఒకటి చుక్కల జింక మరణించింది ఆ జింకను ఫారెస్ట్ అధికారులు ఖననం చేశారు . రెండు జింక ప్రాణాపాయ స్థితిలో వైద్యం పొందుతుంది. ఇటువంటి ఘటనలు సత్తుపల్లిలో ఎన్నోసార్లు జరిగిన అర్బన్ పార్క్ సిబ్బంది గానీ, ఫారెస్ట్ అధికారులు గాని సరైన చర్యలు తీసుకోకపోవడం వలన మూగజీవాలకి ఎన్నోసార్లు ప్రాణాలు కోల్పోతున్నాయి . ఎప్పటికైనా ఫారెస్ట్ అధికారులు ఫారెస్ట్ సిబ్బంది ముదురు మొద్దు నిద్ర నుంచి మేల్కొని మూగజీవాలను కాపాడాలని జంతు ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . ఇటువంటి సంఘటన ఇంకా పునరావృతం అయితే కొన్ని రోజుల్లో అర్బన్ పార్కులో పిల్లలు చూడటానికి ఒక్క జింక కనపడదు ముందు ముందు తరాల్లో చుక్కల జింకలు అంటే పుస్తకాల్లో రాసుకోవడానికి చెప్పుకోవటానికి పరిమితమైతుందని జంతు ప్రేమికులు గొంతు ఎత్తి గోశిస్తున్నారు. ఈ విషయమై ఫారెస్ట్ అధికారులు అర్బన్ పార్క్ సిబ్బంది లోతుగా ఆలోచించి మూగజీవాలను కాపాడాలని సత్తుపల్లి ప్రజలు కోరుకుంటున్నారు. ఇంకా ఎన్ని మూగజీవాలు చనిపోతా ఉంటే అధికారులు చూస్తూ ఉంటారు ఇకనైనా మేల్కొని ఈ మూగ జీవాలు చనిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

# నూతన ఎంపీడీవో కావ్యను సత్కరించిన వేంసూర్ మండల అధికారులు



సత్తుపల్లి నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): ఇటీవల గ్రూప్1 పరీక్షలో అర్హత పొంది నూతనంగా వేంసూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డి.కావ్యను వేంసూరు మండల అధికారులు శాలువాతో సత్కారించారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డి ఈ జయలక్ష్మి తాసిల్దార్ మాణిక్ రావు ఏవో రామ్మోహన్రావు ఈ ఓ ఆర్ డి రంజిత్ కుమార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత రాణి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాంబాబు పి ఆర్ ఏ ఈ సాయి కృష్ణ ఆర్ ఐ లు ప్రసన్న కుమార్ లక్ష్మయ్య సిహెచ్ఓ వెంకటనారాయణ జి పి ఓ లు సిబ్బంది పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్న ప్రారంభించిన ఎమ్మెల్యే



మహబూబ్ నగర్, 3 నవంబర్ (వృదయం ప్రతినిధి): సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి వానకాల వరి కొనుగోలు ప్రారంభించారుపా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వారి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు. భూత్పూర్( PACS ) సింగిల్ విండో అధ్యక్షులు కదిరె అశోక్ రెడ్డి. తహసీల్దార్ కిషన్. భూత్పూర్ మండల సీనియర్ నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ అధికారికై దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్ నగర్ నవంబర్ 03 (వుదయం ప్రతినిధి): మహబూబ్ నగర్ జిల్లా మెడికల్ అధికారి పోస్టుకై దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కే కృష్ణయ్య ఎంబిబిఎస్ డిఏ ఒక ప్రకటనలో కోరారు. ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ పథకం కింద కాంట్రాక్టు ప్రాతిపదికన ఒక సంవత్సరం పాటు మెడికల్ అధికారి ఎంబిబిఎస్ మొబైల్ మెడికల్ యూనిట్ నందు మెడికల్ అధికారిగా పనిచేయుటకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన కోరారు. కాగా ఈ నెల 10న ఉదయం 12 గంటల నుండి సాయంత్రం5గంటల వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఐడిఓసి కార్యాలయంలో రూమ్ నంబర్ 201 లో ఇంటర్వ్యూ ఉన్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ ఒరిజినల్,జిరాక్స్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆయన కోరారు.

# చేవెళ్ల మీర్జాగూడ బస్సు రోడ్డు ప్రమాద ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరం

**–తెలంగాణ రాష్ట్ర బిజెపినాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**
**–మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి**
**–క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి**
**–21 మంది ప్రయాణికులు మృతి చెందడం అత్యంత బాధాకరం**
**–వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా**

చేవెళ్ల,నవంబర్ 03 (వుదయం ప్రతినిధి ):మండలం మీర్జాగూడ వద్ద రోడ్డు బస్సు రోడ్డు ప్రమాద ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని ఈ ప్రమాదంలో 21 మంది ప్రయాణికులు చనిపోవడం అత్యంత బాధాకరం తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి గారు పేర్కొన్నారు బస్సు ప్రయాణికులపై టిప్పర్ లో ఉన్న కంకర పడిపోవడంతో 21 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయిన తీవ్ర విషాద ఘటన



కలిచివేసిందని, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఈ తరహా ఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు

# మృతుని కుటుంబాన్ని పరామర్శ

**–నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల.**



ఖానాపురం, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రానికి చెందిన డెంకల రాములు ఇటీవలే మృతిచెందగా మృతుని చిత్రపటానికి నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు వీరమనేని సాగర్ రావు, గుగులోతు జగన్, మండల మైనార్టీ అధ్యక్షుడు ఎస్.కె. ముస్తఫా, మండల కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు పల్నాటి శ్రీను, గ్రామపార్టీ అధ్యక్షుడు ఎర్ర వరదరాజు, నాయకులు రాగం సాంబయ్య, కందుల సాంబయ్య, షాగంటి వెంకటేశ్వర్లు, పాలెల్లి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్స్ బకాయిలు విడుదల చేయాలి

**–బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్**



: పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి : బీసీ ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్

హసన్ పర్తి, నవంబర్ 04 (వుదయం ప్రతినిధి) : హన్మకొండ జిల్లా కేంద్రంలోని భీమారంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ల బకాయిలు విడుదల చేయాలి కోరుతూ బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్, బీసీ అజాది ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్ ఆధ్వర్యంలో ర్యాలీ,ధర్నా చేశారు. ఈ సందర్భంగా పంజాల రేవంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బకాయి ఉన్న 8వేల కోట్ల ఫీజు రియంబర్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కమీషన్ల కోసం కాంట్రాక్టు వాళ్ళకు బిల్లులను విడుదల చేసింది కానీ 20లక్షల పైచిలుకు చదువుతున్న విద్యార్థులకు మాత్రం ఫీజు రియంబర్స్ బిల్లులు విడుదల చేయడం లేదు. దీని వల్ల విద్యార్థులు మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్నత చదువులు కోసం వెళ్ళడానికి కాలేజీ యజమాన్యాలు విద్యార్థులను ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్ ఇస్తం అని చెప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ ఆస్తులను తాకట్టు పెట్టి సర్టిఫికేట్స్ తీసుకునే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఏర్పడింది. చరిత్రలో మొదటిసారి కాలేజీ యజమాన్యాలు ప్రభుత్వానికి అల్టిమేట్ జారీ చేయడం సిగ్గుచేటు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగిరాకపోతే రాబోయే రోజుల్లో బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థిని కదిలించి సచివాలయన్ని ముట్టడి చేస్తాం. ఫీజు రియంబర్మెంట్స్ విడుదల చేసే వరకు మా పోరాటం ఆగదు. ఈ ధర్నా కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముధుసూదన్ రాజు , ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి లక్ష్మణ్ రావు,జిల్లా అధ్యక్షులు మనోహర్ ,విద్యార్థి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి ,మండల అధ్యక్షులు శివ కుమార్,కుమారస్వామి, సుమంత్,శ్రీపతి, సాయి కుమార్, కమిటీ నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వరంగల్, నవంబర్ 03 (వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ నగరంలోని శంభునిపేట లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2009–2010 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. 15 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనం వేడుకల్లో కలుసుకొని తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకుని ఆనందం వ్యక్తం చేశారు. తమకు పాఠాలను బోధించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు ప్రస్తుతం చదువుకున్న విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఈ సమ్మేళనాలు ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని ఇనుమడింప చేయడానికి ఉపయోగపడతాయన్నారు. లక్ష్యసాధనకు పూర్వ విద్యార్థులు శ్రమించాలని కోరారు. పూర్వ విద్యార్థులు తమ తమ పిల్లలకు మంచి చదువును అందించాలని.. వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జీవిత ప్రయాణంలో ఎదురైన సమస్యలను దీటుగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలని సూచించారు. కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి.. ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారులి ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శారదాబాయి, ఉపాధ్యాయులు.. బండ రవీందర్, పెరుమాండ్ల సాంబమూర్తి, భాస్కర్, రవీంద్రబాబు, తిరుపతి, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# జాతీయ రహదారి పై పత్తి రైతుల ఆందోళన



గద్వాల నవంబర్ 3 (వుదయం ప్రతినిధి )అలంపూర్ నియోజకవర్గంలోని ఉండవెల్లి మండల పత్తి రైతన్నలు సోమవారం 44వ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు ఉండవెల్లి మండలం శివారులోని జాతీయ రహదారి ప్రక్కన శ్రీ వరసిద్ధి వినాయక సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రంలో ఎకరాకు 12 క్వింటాలు బదులు 7 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేయడంతో జాతీయ రహదారిపై రైతుల ధర్నా చేశారు ఎకరాకు 12 క్వింటాల పత్తి కొనుగోలు చేయాలంటూ రైతుల డిమాండ్ చేశారు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటను పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని పత్తి రైతులు 44వ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు అకాల వర్షాల కారణంతో పత్తి కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు వాపోతున్నారు అకాల తుఫాను వర్షాల కారణంగా పంట దిగుబడే నామమాత్రంగా వచ్చిన నిబంధనల పేరుతో పత్తి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 44వ జాతీయ రహదారిపై రైతులు ధర్నా చేస్తుండడంతో నాలుగు కిలోమీటర్ల వరకు భారీగా ట్రాఫిక్ జామ్ అయింది నిన్నటి వరకు 12 క్వింటాలుకు ఎకరం అనుమతులు ఇచ్చిన అధికారులు నేటి నుంచి ఆరుకింటాలకే అనుమతులు ఉన్నాయంటూ పత్తి కొనుగోలు నిరాకరించారు. దీంతో రైతులు 44వ జాతీయ రహదారిపై ధర్నా చేసి నిరసన తెలిపారు. అలంపూర్ సీఐ రవిబాబు ఎస్సై శేఖర్ తన సిబ్బందితో 44వ జాతీయ రహదారిపై రైతులు చేస్తున్న ధర్నాను రైతులతో మాట్లాడి ట్రాఫిక్ ను పునరుద్ధరించారు.

# అక్షయపాత్ర సేవలు మరువలేనివి ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ నవంబర్ 03 (వుదయం ప్రతినిధి):అక్షయపాత్ర సేవలు మరువలేనివి అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అక్షయపాత్ర ఫౌండేషన్ భారతదేశంలో సేవలందిస్తున్న ప్రముఖ లాభాపేక్షలేని సంస్థ ఇది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆకలి వల్ల చదువుకు దూరం కాకుండా పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందించటం ఈ అక్షయపాత్ర సంస్థ ముఖ్య లక్ష్యం అన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గం హన్వాడ మండలంలోని వేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరం అని, ఆకలితో ఏ ఒక్క విద్యార్థి చదువు ఆగకుండా అక్షయపాత్ర ఫౌండేషన్ చేస్తున్న సేవ అభినందనీయం అని ఆయన చెప్పారు. అందుకు నిర్వాహకులకు మనస్ఫూర్తిగా శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్,జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పారిశ్రామిక గోనెల శ్రీనివాసులు,డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి మహేందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మైత్రి యాదయ్య, మహిళా అధ్యక్షురాలు నవనీత, కార్యనిర్వాహక అధ్యక్షులు చెన్నయ్య,రఘు దాసరి, ఎంఇఓ గోపాల్ నాయక్, అక్షయపాత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టీయూసీ అధినాయకత్వానికి కృతజ్ఞతలు

**-సత్తుపల్లి బ్రాంచ్ సెక్రెటరీ క్రాంతి కుమార్**



సత్తుపల్లి నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): సింగరేణి సత్తుపల్లి ఉద్యోగులు ఎదురుచూస్తున్నటువంటి సత్తుపల్లి ఏరియా ఏర్పాటు జీ.ఎం నియామకానికి సహకరించినందుకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన సత్తుపల్లి ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్ మరియు ఐఎన్టీయూసి నాయకులు. బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ సత్తుపల్లిలో 2005 లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించారని తెలియజేస్తూ సింగరేణిలోనే అత్యధికంగా సత్తుపల్లి నుండి బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా చేస్తున్న ఉద్యోగుల సంక్షేమం కోసం సింగరేణి సంస్థ సత్తుపల్లి ఏరియా ఏర్పాటు జీ.ఎం నియామకానికి ఉత్తర్వులు జారీచేసిన సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సత్తుపల్లి ఏరియా ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు బట్టి విక్రమార్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్ ఐఎన్టీయూసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ రీజినల్ సెక్రెటరీ ఆల్బర్ట్ లకు కృతజ్ఞతలు తెలిపిన సత్తుపల్లి ఐఎన్టీయూసి నాయకులు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసి బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ మల్లారపు కొమరయ్య రామారావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ ఓసి బాలాజీ ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసీ నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ సి.హెచ్.పి నాయకులు కోటి ఐ వి రెడ్డి మురళి రాము వెంకటస్వామి సతీష్ శ్రీకాంత్ రాంబాబు రాజేందర్ గోపి శ్రీధర్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గ్రామీణ రహదారి అభివృద్ధి ద్వారా ప్రజలకుసౌకర్యాలుపెంపొందిస్తాంఎమ్మెల్యే

**-రూ.2 కోట్ల వ్యయంతో నూతన రహదారి నిర్మాణానికి శ్రీకారం**



ఊర్కొండ,నవంబర్ 03 (వుదయం ప్రతినిధి ): రాచాలపల్లి–మాదారం రహదారి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జడ్చర్ల నియోజకవర్గంలోని రాచాలపల్లి నుండి మాదారం వరకు రూ.2 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మాణం జరుగుతున్న రహదారి పనులను నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి ద్వారా ప్రజలకు సౌకర్యాలు పెంపొందించడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ రహదారి పూర్తయ్యే సరికి రవాణా సౌకర్యం మెరుగై, రైతులు తమ పంట ఉత్పత్తులను సులభంగా మార్కెట్లకు తరలించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ప్రజలు అభివృద్ధి పనుల పట్ల చూపుతున్న ఆనందం తనకు ప్రేరణగా ఉందని ఎమ్మెల్యే గారు అన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా దృఢంగా ముందుకు సాగేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మేళ్లచెరువు లో కామెర్ల వ్యాధితో బాలుడు మృతి

**-పట్టించుకోని ఆరోగ్య సిబ్బంది**

**-కన్నీరు,మున్నీరు అవుతున్న తల్లిదండ్రులు**





మేళ్లచెరువు/ హుజూర్నగర్ నవంబర్ 3 (వుదయం ప్రతినిధి):సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు గ్రామంలో ఆరెంజ్ స్కూల్లో గత పది రోజుల కింద 22 మంది పిల్లలకు ఆ స్కూల్లో వాటర్ తాగి అనారోగ్యం పాలయ్యారు. అది జరిగి పది రోజులు అవుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినటూ వ్యవహరించి ఆ స్కూల్లో వాటర్ ప్రాబ్లం కావడం వల్ల జాన్డీర్స్ ప్రాబ్లం, లివర్ ప్రాబ్లం, కామెర్ల ప్రాబ్లం, ఇలా కొత్త,కొత్త అనారోగ్యాలు పాలై పిల్లలు మృత్యువాత పడుతున్నారు, ఇంతవరకు ఆరోగ్య సిబ్బంది ఏమి జరిగిందని కూడా కనీస వసతులు కల్పించకపోవడం, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇట్టి విషయము గురించి స్థానిక ప్రభుత్వ వైద్యురాలిని వివరము అడుగగా ఈ విషయము గురించి మాకు సమాచారం అందగానే మేము మా సిబ్బందితో పాఠశాలకు వెళ్లి అక్కడ 12 వాటర్ శాంపిల్స్ సేకరించామని తెలిపారు. శాంపిల్స్ పరిశోధనలో ఏమీ లేదని అంతా బాగుగానే ఉన్నదని తెలిపారు. మరి శాంపిల్స్ గురించి ప్రెస్ నోట్ గాని, స్కూల్ యాజమాన్యానికి గాని, తల్లిదండ్రులకు గాని తెలిపారా అని అడగగా దానికి తన నుంచి ఎవరికీ ఇవ్వలేదని తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం, గత రెండు రోజులుగా, షాగంరెడ్డి సుజిత్ రెడ్డి యూకేజీ 6 సంవత్సరాల బాలుడు, అనారోగ్యంతో బాధపడుతుండగా హాస్పటల్కి,తల్లిదండ్రులు, శంబిరెడ్డి, స్వాతి, తీసుకెళ్లి టెస్టులు చేపించగా కిడ్నీల ప్రాబ్లం లివర్ ప్రాబ్లం జాన్డీర్ ప్రాబ్లం ఉందని డాక్టర్ నిర్ధారించి ట్రీట్మెంట్ మొదలు పెడుతున్న టైం లో ఆ బాలుడు మృత్యువాత పడ్డాడు. ఆరంజ్ స్కూల్లో చదువుతున్న, తల్లిదండ్రులు, తమ పిల్లలకు ఏం జరుగుతుందా అని, భయాందోళనకు గురవుతున్నారు, ఇప్పటికే, ఒక్కొక్క విద్యార్థి కి, రెండు లక్షల నుంచి మూడు లక్షల ఖర్చు చేశామని తల్లిదండ్రులు చెప్పుకొస్తున్నారు, ఇకనైనా అధికారులు స్పందించి, ఆరంజ్ స్కూలును తక్షణమే బంద్ చేసి, ఆ పిల్లలకు పూర్తిగా నయమైనంతవరకు, స్కూలు యాజమాన్యంపై, చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులు వారి యొక్క బాధను చెప్పుకొస్తున్నారు, కూలి పనులకు వెళ్లి, మా పిల్లలు ప్రయోజకుల అవ్వాలని, మా కష్టాన్ని కూడా, లెక్కచేయకుండా మా పిల్లల భవిష్యత్తు బాగుండాలని, అహర్నిశలు కృషి చేస్తుంటే, ఈ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం, నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించి, మా పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, ఆ పిల్లల తల్లిదండ్రులు చెప్పుకొస్తున్నారు. ఇకనైనా స్థానిక ఆరోగ్య సిబ్బంది,డిఎంహెచ్వో, మరియు కలెక్టర్ వెంటనే స్పందించి మాకు తగిన న్యాయం చేయాలని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆయిల్ ఫామ్ పంటపై రైతులకు అవగాహన కార్యక్రమం



నారాయణపేట టౌన్ నవంబర్ 03 (వుదయం ప్రతినిధి): నారాయణపేట జాజ పురం రైతు వేదిక లో ఆయిల్ ఫామ్ పై రైతులకు సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కోపరేటివ్ డిపార్ట్మెంట్ పిఎసిఎస్ చైర్మన్ సెక్రటరీ సిబ్బంది రైతులకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పంటపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఉద్యాన శాఖ జిల్లా అధికారి డిడి నోడల్ ఆఫీసర్ సాయిబాబా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్,ఆయిల్ ఫామ్ జిల్లా ప్రత్యేక అధికారి సత్యనారాయణ ప్రతి మండలంలో 100 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగుకు ప్రణాళిక చేయాలని అధికారులకు అదనంగా టార్గెట్ ఇచ్చారు.ఈ కార్యక్రమం గురించి జిల్లా అధికారి సాయిబాబా మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ లాభాలను అంతర పంటలు వేసుకొని అధిక లాభాలు సంపాదించడానికి రైతులకు ఆర్థికంగా తోడ్పాటు అవుతుంది అన్నారు. ఆయిల్ ఫామ్ పంట ఒక్కసారి మొక్కనాటుకుంటే 30,35 సంవత్సరాల వరకు దిగుబడి నిరంతరంగా ఆయిల్ ఫామ్ గెలలు దిగుబడి అవుతుంది అన్నారు. రైతుకు ఆర్థికంగా ప్రతి సంవత్సరము ఎకరానికి లక్ష యాభై వేల నుండి 2 లక్షల వరకు ఉత్పత్తి లాభం జరిగే అవకాశం ఉన్నందున ఏ పంటకు రాని ఆయిల్ ఫామ్ లో మినిమం గ్యారంటీ పంట వస్తుంది అని రైతులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంగ్ రైతు సంఘాల నాయకులు, రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా, ఆకుల వెంకటప్ప టంగు విశ్వనాథ్, జిలాల్ పూర్ చింతల్ రెడ్డి,మన్నె లక్ష్మీకాంత్, కాట్రే రాము,గొడుగు లక్ష్మీనారాయణ, సింగారం నరసింహులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల ప్రయోజనాల కోసం పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలి

**-ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



ఊర్కొండ,నవంబర్ 03 (వుదయం ప్రతినిధి ): నాగర్ కర్నూల్ జిల్లా ఉరవకొండ మండలం పత్తి రైతులకు న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం కృషి చేస్తోంది: ఎమ్మెల్యే జగబోయిన్పల్లి గ్రామంలోనీ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి.ఉర్కొండ మండలంలోని జగబోయిన్పల్లి గ్రామంలో ఉన్న మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పత్తి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. పత్తి పంటకు సరైన ధర లభించేలా, రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు కేంద్రాలను సమయానికి ప్రారంభించామని అన్నారు. రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పత్తిని విక్రయించి న్యాయమైన ధర పొందాలని సూచించారు. పత్తి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఎమ్మెల్యే గారు స్థానిక అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, మార్కెటింగ్ అధికారులు రైతులతో సమన్వయం చేసుకొని పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టొద్దు కలెక్టర్



గద్వాల నవంబర్ 03 (వుదయం ప్రతినిధి): సామాజిక బాధ్యతతో కూడిన ప్రజావాణి కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అందిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరపాలని గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఘనంగా 132 ఫిర్యాదులు అందాయి. వీటిలో అత్యధికంగా 60 దరఖాస్తులు ఇందిరమ్మ గృహాల మంజూరుకు సంబంధించినవి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

# అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే విజయరమణ రావు పాల్గొనడం



పెద్దపల్లి జిల్లా నవంబర్ 3 ఉదయం (ప్రతినిధి):కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పాండవులగుట్ట వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను పూర్ణకుంభంతో ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. వేదమంత్రోచ్ఛరణల మధ్య ప్రతిష్ఠాపన కర్మలు నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో మార్మోగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప స్వామి భక్తి, నియమ నిష్ఠతో జీవించే వారికి ఆధ్యాత్మిక శక్తి ప్రసాదిస్తారని తెలిపారు. ఇలాంటి ఆలయాలు సమాజంలో శాంతి, ఐక్యత నెలకొల్పడంలో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



ఆసిఫాబాద్ నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు సీఎం సహాయనిధి చెక్కులను 8 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జాడి దిగంబర్, మేస్త్రం రాజారాం, మోహన్, సంజీవ్, పొన్న ప్రవీణ్, బెనికి శ్యాంసుందర్, సామల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రయివేట్ కాలేజీల బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపిన బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య



గద్వాల నవంబర్ 3 (వుదయం ప్రతినిధి):గద్వాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ఎస్ విఎం డిగ్రీ కాలేజీ దగ్గర ప్రైవేటు కాలేజీ యాజమాన్యంకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు ప్రయివేట్ కాలేజీ యజమాన్యాలు ఇచ్చిన బంద్ కు జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ వి సంపూర్ణ మద్దతు తెలిపారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు 15 లక్షల మంది విద్యార్థులకు 8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు వారి తల్లిదండ్రులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు ప్రభుత్వం బకాయిలు విడుదల చేయాలని బిఆర్ఎస్వీ తరుపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు విద్యా సంస్థలకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి చెల్లిస్తాం అంటూ హామీ ఇచ్చి మోసం చేశారు ప్రభుత్వం రీయంబర్స్ మెంట్ చెల్లించక పోవడంతో విద్యార్థులు టీసీలు సర్టిఫికెట్స్ కొరకు ఆస్తులు తాకట్టుపెట్టి తీసుకున్నారు ప్రభుత్వం నుంచి రీయంబర్స్ మెంట్ నిధులు విడుదల కాకపోవటంతో యాజమాన్యాలు ఫైనాన్స్ లో డబ్బులు తెచ్చి ఉద్యోగులకు జీతాలు ఇచ్చారు.ఫీజు రియంబర్స్మెంట్ అడుగుతున్నారని కక్ష పెట్టుకొని ప్రైవేటు కాలేజీలపై విజిలెన్స్ దాడులు చేయడం దుర్మార్గమని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలో పని చేస్తున్న 1.5 లక్షల మంది సిబ్బంది ఇబ్బందులకు గురియావుతున్నారు కాబట్టి విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని ఫీజు రీయంబర్స్ మెంట్ నిధుల విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసే వరకు ప్రైవేటు కాలేజీ యాజమాన్యంనకు సంపూర్ణంగా మద్దతు ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎం సంస్థ అధినేత నారాయణ గౌడ్, ఎల్ఎన్ఆర్ సంస్థ అధినేత భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి ఫ్యాకల్టీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోయిలదిన్నె వాసికి డాక్టరేట్




గద్వాల నవంబర్ 3(వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మండలము కోవెల్దిన గ్రామానికి చెందిన కురువ మద్దిలేటి కురువ గోవిందమ్మ కుమారుడు వందేళ్ల చరిత్ర గల అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇన్స్టిట్యూట్ అయినటువంటి ఉస్మానియా యూనివర్సిటీ రసాయశాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.విజయలక్ష్మి చాకలి ఐలమ్మ ఉమెన్స్ యూనివర్సిటీ పర్యవేక్షణలో సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఐరన్ బేస్డ్ పెరోస్కైట్స్ అండ్ దేర్ అప్లికే షన్స్ అంశంపై కురువ రామ్మో హన్ తీసిస్ సమర్పించి పీహెచ్డీ వైవా వోస్ పూర్తి చేశారు. జాబ్ డాక్టర్ రామ్మోహన్ ప్రస్తుతం పాలమూరు యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రస్తుతం నివాసం వడ్డేపల్లి మండలము కోవెల్దిన గ్రామానికి చెందిన కురువ మద్దిలేటి, కురువ గోవిందమ్మ కుమారుడు విద్యా ప్రస్థానంఫస్ట్ క్లాస్ టు ఫిఫ్త్ క్లాస్ వరకు జడ్పీహెచ్ఎస్ స్కూల్ కోయిల్దిన్నె, సిక్స్త్ క్లాస్ నుండి ఎస్ఎస్సి వరకు రవీంద్ర హై స్కూల్ శాంతినగర్ లో పూర్తి చేశారు, ఇంటర్మీడియట్ స్కాలర్స్ జూనియర్ కాలేజీ వనపర్తి, బీఎస్సీ ఎంపీసీ డిగ్రీ వనపర్తి గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ఫర్ మెన్, పీజీ కెమిస్ట్రీ ఎస్ కే యులో పూర్తి చేశారు.

# మృతుని చిత్రపటానికి పూలమాల మృతుని కుటుంబానికి పరామర్శ

**మాజీ ఎంపీపీ, ఉమ్మడి జిల్లా మాజీ ఓడిసి ఎంఎస్ చైర్మన్.**



ఖానాపురం, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు డెంకల రాములు ఇటీవలే మృతిచెందగా మృతిని చిత్రపటానికి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఉమ్మడి జిల్లా మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామినాయక్ మృతిని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు వల్లెపు శ్రీనివాస్, భూక్య లక్ష్మణ్ నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కోరే సుధాకర్. గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ గౌడ్, బంధారపు శ్రీనివాస్ గౌడ్, నాయకులు మద్రి రామస్వామి, ఆబోతు అశోక్ యాదవ్, సొంటి లక్ష్మణ్, భూక్య వెంకన్న, భూస అశోక్ యాదవ్, బోడ పూలు, గుగులోతు సుమన్, బాదావత్ బాలకిషన్, తక్కలపల్లి రమేష్, గుల్లపల్లి విజయ్, దాసరి రమేష్, గంగాపురం హరీష్, ప్రవీణ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జాలింషా మృతికి కారణమైన అధికారులను విధుల నుండి తొలగించాలి



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 03(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలమేల మండలం సెక్షన్ అధికారి జాలింషా మృతికి కారకులైన అధికారులను విధుల నుండి తొలగించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించినట్లు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా ఫూల్ సింగ్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు సంబంధిత జిల్లా స్థాయి అధికారులు గత వారం రోజులుగా సెక్షన్ అధికారి పై మానసికంగా ఆర్థికంగా ఒత్తిడి చేసినందుకే జాలింషా మృతి చెందదని వీరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఓ రైతు పోడు చేయాలని ఉద్దేశంతో చెట్లను నరికి వేయగా ఉన్నత స్థాయి అధికారులు జాలీ%శీ%షా పై ఫైన్ వేశారని, నిన్ను సస్పెండ్ చేస్తానని ఇద్దరి అధికారులు బెదిరించారని ఒత్తిడి తట్టుకోలేక గో%శీ%డు ఆదివాసి ఉద్యోగి అయిన జాలీ%శీ%షా మానసిక హత్యకు కారణమైన అయ్యారని మృతుని కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ముకులోత్ శ్రీనివాస్ నాయక్. హట్కర్ అక్కిరామ్ నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు, అజ్మీరా సమ్మయ్య నాయక్ మలహర్ మండల అధ్యక్షులు , రేవెల్లి లక్ష్మణ్, పాల్గొన్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

# క్రైస్తవ సమాధుల స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి




మంథని పట్టణంలోని క్రైస్తవ సమాధుల స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు డేవిడ్, జయరాజు, అశోక్, జోషి లు కోరారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంథని పట్టణంలోని సర్వే నెంబర్ 314 లో ప్రభుత్వం 34 గుంటల స్థలాలు క్రైస్తవ సమాధుల స్థలానికి కేటాయించారని స్థలానికి ప్రభుత్వ రక్షణ కల్పించాలని వారు కోరారు అక్రమ నిర్మాణాన్ని పాల్పడ్డ వ్యక్తులను సపోర్ట్ చేస్తూ ఒక న్యాయవాది పోస్ట్ పెట్టడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ విలేకరుల సమావేశంలో పాస్టర్లు నవీన్ సుదర్శన్ రాజకుమార్ జకరయ్య ప్రభాకర్ రాజు డేవిడ్ లు పాల్గొన్నారు

# సుప్రీంకోర్టుసిజేఐ గవాయిపై జరిగిన దాడికి నిరసన!

### –చలో డిల్లీ కి పిలుపు మంద కృష్ణ మాదిగ..



వెంకటాపురం నవంబర్ 03 (వుదయం ప్రతినిది): పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు ములుగు జిల్లా( నూ) వెంకటాపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యాసం రమేష్ అధ్యక్షతన ఏం ఆర్ పి ఎస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.సమావేశంలో మండల అధ్యక్షులు మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నవంబర్ 17 న జరిగే చలో డిల్లీకార్యక్రమాన్నీ ,మండల ఎమ్మార్పీఎస్ ,ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగాపిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వేల్పుల మల్లేష్ మాదిగ యాసం మహేష్ మాదిగ ఎం ఎస్ పి నాయకులు ఉపాధ్యక్షులు కొడారి సత్యం మాదిగ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి, చెన్నం రమేష్ మాదిగ ప్రధాన కార్యదర్శి చెన్నం గౌతం, బలుసు పాటి చిరంజీవి ఒకఒక కుక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు

### –ఎస్పీ కాంతిలాల్ పాటిల్



అసిపాబాద్ నవంబర్ 3 (వుదయం ప్రతినిధి ):కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం ఆదివారం రాత్రి సమయం లో దహేగామ్ మండలం బీబ్రా గ్రామం పరిసర ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకున్నట్లు ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. నిందితుల వద్ద నుండి రూ.5,960/- నగదు మరియు 52 పేకాట కార్డ్స్ స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన వస్తువులను దహేగావ్ పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. మొహమ్మద్ అర్షద్, నిట్టూరి దుర్గేశ్, దుర్గం సాయికుమార్, మల్ల బోయిన ఇస్తారి, నైనీ వెంకటి లను పట్టుకున్నట్లు అయినా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "పేకాట, జూదం, గంజాయి వంటి అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతర చర్యలు తీసుకుంటున్నమని, ఇలాంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనేవారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా ఇలాంటి అక్రమాలకు దూరంగా ఉండి, పోలీస్ శాఖకు సహకరించాలని" సూచించారు.ఈ టాస్క్ ఫోర్స్ దాడిలో టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, ఎస్ఐ కె.రాజు, హెడ్ కానిస్టేబుల్ మహమూద్, పోలీస్ కానిస్టేబుళ్లు విజయ్, రమేశ్ మరియు హోమ్‌గార్డ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

### –జిల్లా ఎస్.పి. కాంతిలాల్ పాటిల్.



ఆసిఫాబాద్ నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం రోజున జిల్లా ఎస్.పి. కాంతిలాల్ పాటిల్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని, వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత డిఎస్పీ,ఎఎస్పీ, సర్కిల్ ఇన్స్పెక్టర్ లతో ఫోన్ లో ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి. కాంతిలాల్ పాటిల్ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# పంట నష్టపోయిన రైతులు వివరాలు నమోదు చేసుకోవాలి

### –మండల వ్యవసాయ అధికారి స్వామి నాయక్



పెద్దవంగర, నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): మొంథా తుపాను ప్రభావంతో పంట నష్టపోయిన వివరాలను రైతులు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి నాయక్ అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. కొరిపల్లి గ్రామంలో నేలకొరిగిన వరి, మొక్క జొన్న పంటలను ఏవో, ఏఈవో యశస్విని తో కలిసి సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను క్షేత్ర స్థాయిలో సేకరిస్తున్నామని తెలిపారు. నష్టం వాటిల్లిన రైతులు తమ పంటల వివరాలను సంబంధిత ఏఈవో ల వద్ద నమోదు చేసుకోవాలన్నారు. రైతులు అధైర్య పడొద్దని, వీలైనంత త్వరగా వివరాలను వ్యవసాయ అధికారులకు అందించాలని కోరారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### - ఎమ్మెల్యే రోహిత్



పాపన్నపేట,నవంబర్ 03 (వుదయం ప్రతినిధి ): రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సూచించారు. సోమవారం పాపన్నపేట మండల పరిధిలోని అన్నారం, ఎల్లాపూర్, యూసప్పేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దళారులను నమ్మి మోసపోవద్దని, తాలు లేకుండా, ప్రభుత్వం నిర్ణయించిన తేమ శాతం దాటకుండా రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తూకంలో పారదర్శకత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్, మల్లప్ప, ఆకుల శ్రీనివాస్, నరేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ వీడ్కోలు సందర్భంగా ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



పెద్దపల్లి జిల్లా, నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు బండ సమ్మయ్యకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మయ్య భార్య సరూపతో కలిసి పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు, విద్యార్థినులు ఆయనను పూలమాలలతో సత్కరించారు.ప్రధానోపాధ్యాయులు సిరిమల మహేష్ మాట్లాడుతూసమ్మయ్య సేవలు పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పడ్డాయని, ఆయన త్యాగం, క్రమశిక్షణ అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.మిగతా జీవితాన్ని రాజకీయాల నుండి దూరంగా ఉంచుకుని కుటుంబానికి సమర్పించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని సూచించారు.సభలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, సునీతతో పాటు వివిధ గ్రామాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువకుడి గల్లంతుపై మాజీ ఎమ్మెల్యే ఆరా



మంథని ,నవంబర్ 3 (వుదయం ప్రతినిధి):మంథని గోదావరినదిలో యువకుడి గల్లంతుపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరా తీశారు. మంథని పట్టణానికి చెందిన రావికంటి సాయి సోమవారం గోదావరినదిలో స్నానం చేసేందుకు నదిలో దిగి గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ యువకుడు గల్లంతైన గోదావరినది తీరాన్ని సందర్శించి పరిస్థితిని పర్యవేక్షించారు. యువకుడు నదికి ఎందుకు వచ్చాడని తెలుసుకొని, ఆయన యువకుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అలాగే గాలింపు చర్యలు చేపట్టిన అధికారులు, సిబ్బందితో మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గాలింపు చర్యలు మరింత ముమ్మరం చేయాలని రెస్క్యూ టీం సిబ్బందిని కోరారు.

# క్షేత్రస్థాయిలో పరిశీలనకై తరలి వెళ్లిన మార్కెట్ కమిటీ బృందం



జన్నారం, నవంబర్ 3(వుదయం విలేకరి) మార్కెట్ యార్డులో కొనుగోలు, అమ్మ కాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసేందుకు జన్నార మార్కెట్ కమిటీ బృందం సోమవారం పర్యటనకు బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా మొదటి రోజు పర్యటనలో భాగంగా మహారాష్ట్రలోని నాందేడ్, బొకర్,సోలాపూర్ పట్టణాలలోని మార్కెట్ యార్డులను పరిశీలించనున్నారు. మార్కెటింగ్ లో ఆధునిక పద్ధతులు, క్రయవిక్రయాలపై పూర్తిస్థాయిలో పరిశోధన చేసేందుకు వెళుతున్నామని వారు తెలిపారు.పర్యటనకు వెళ్లిన వారిలో ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మి నారాయణ,వైస్ చైర్మన్ ఫసి ఉల్లా,పాక్స్ చైర్మన్ అల్లం రవి, డైరెక్టర్లు లాకావత్ తిరుపతి, రేగుంట ప్రదీప్, అంబడిపెల్లి నర్సయ్య, గర్వందుల సత్యగౌడ్, పూసం సోనే రావు, యెల్ల లావణ్య, పులిశెట్టి లావణ్య, సెక్రటరీ రామకృష్ణ, అటెండర్ బెంబడి రాజేశ్వర్ లు ఉన్నారు.

# తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత



లక్షెట్టిపేట, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి): పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులను, సిబ్బందిని నియమించాలని సోమవారం సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ ప్రజావాణిలో తహసీల్దార్ దిలీప్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి రాష్ట్ర ప్రభుత్వం నూతన భవనం నిర్మించిందని ఈ ఆసుపత్రికి లక్షెట్టిపేట, దండేపల్లి,జన్నారం, మూడు మండలాల నుంచి ప్రజలు వైద్యం కొరకు నిత్యం వస్తుంటారన్నారు.కానీ వైద్యులు, సిబ్బంది కొరత ఉండటం ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యం అందించడంలో ఇబ్బందులు కలుగుతున్నాయని, నియోజకవర్గ ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్, జిల్లా డిఎంహెచ్ఓ, డిసిహెచ్, ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులను సిబ్బందిని నియమించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అడ్లూరి అక్షయ్ కుమార్,నాయకులు పాల్గొన్నారు.

# మహిళలు, చిన్నపిల్లల రక్షణే పోలీస్ శాఖ తొలి ప్రాధాన్యత

### –జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్



ఆసిఫాబాద్ నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): జిల్లాలోని మహిళలు, యువతులు ఎవరైనా హింసకు గురి అయినట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, చిన్నపిల్లల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం, భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యం గా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవీ టీజింగ్, పోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై షీ టీం , భరోసా టీం మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

మహిళలు పనిచేసే ప్రదేశాల్లో ఏదైనా హింసకు గురి అయినట్లయితే షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ నెలలో షీటీం ద్వారా 87 హాట్స్పాట్ ప్రదేశాలను గుర్తించినట్టు, 22 అవేర్నెస్ ప్రోగ్రామ్స్, ద్వారా విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించామని మరియు 16 మందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు, 8 పిర్యాదులలో 06 ఎఫ్.ఐ.ఆర్, 2 కౌన్సెలింగ్ పిటిషన్,24 కేసులలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. చిన్న పిల్లలు, మహిళల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. మహిళలు సామాజిక మాద్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా మహిళలు ,పిల్లలు హరాస్మెంట్ గురి అయినట్లు గమనిస్తే, పోలీసులను నేరుగా సంప్రదించలేని వారు షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా రెండు షి టీమ్ లు పనిచేస్తున్నాయని, ఆసిఫాబాద్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670564, కాగజ్నగర్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670565 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# విద్యార్థి దశ నుండే సైబర్ నేరా లపట్ల అప్రమత్తంగా ఉండాలి

- ♦ మగ్గిడి మోడల్ స్కూల్ లో పోలీస్ కళాబృదం చేత అవగాహన
- ♦ ఎస్సై ఉదయ్ కుమార్



ధర్మపురి నవంబర్ 03(వుదయం విలేకరి): విద్యార్థి దశ నుండే సైబర్ నేరా లపట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని మగ్గిడి మోడల్ స్కూల్ లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు చట్టాలు,షీ టీం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, గాంజా నిర్మూలన, రోడ్డు ప్రమాదాల పైన అవగాహన, విద్యార్థుల యొక్క క్రమశిక్షణ, డయల్ 100, అనేక పోలీసు చట్టాల పైన పోలీస్ కళాబృందం చేత విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు కళాబృందం అనేక చట్టాల పైన పాటలు పాడారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి బావి భారత పౌరులని, సైబర్ నేరాల పట్ల మోసపోవద్దని చైతన్యంతో మెలగాలని, గొప్ప చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలు ఎదగాలని విద్యార్థులకు చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక మోడల్ స్కూల్ ప్రిన్సిపల్,అధ్యా పక బృందం,విద్యార్థిని విద్యార్థులు,పోలీస్ కళాబృందం పాల్గొన్నారు.

# వైభవంగా మహాలక్ష్మి ఆలయ చతుర్ధ వార్షికోత్సవం



జన్నారం, నవంబర్ 3(వుదయం విలేకరి) మహాలక్ష్మి ఆలయ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం రోజున జన్నారం పట్టణంలోని మహాలక్ష్మి ఆలయ చతుర్ధ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయంలో అమ్మవార్లకు వేద పండితులు గుండి గణేష్ శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు,అర్చన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు.అలాగే స్త్రీమూర్తులచే కుంకుమ పూజలు జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జక్కు సత్తయ్య, ఉపాధ్యక్షులు గౌరిశెట్టి నారాయణ,ఉత్తూరి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కొత్త వేణుగోపాల్ , కోశాధికారి గుండ లచ్చన్న, కార్యదర్శి గుండ సుధాకర్, మహిళా భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతు సదస్సు కూనారం గ్రామంలో ఎమ్మెల్యే విజయరమణ రావు

### – రైతులకి అవగాహన



పెద్దపల్లి, నవంబర్ 3 (వుదయం ప్రతినిది):శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా ఆధ్వర్యంలో, వ్యవసాయ మరియు అనుబంధ శాఖల సహకారంతో మండల స్థాయి రైతు సదస్సు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొని, కృషి విజ్ఞాన కేంద్రం చేపడుతున్న రైతు అభివృద్ధి కార్యక్రమాలను తెలుసుకున్నారు. రైతులు వరి కొయ్యలను కాల్చడం వల్ల జరిగే నష్టాలను గుర్తించి, వాటిని పొలాల్లో కలియదున్నాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలో యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, రైతులు కృషి విజ్ఞాన కేంద్రం మరియు కూనారం పరిశోధన సంస్థ అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు.ఉపకులపతి దండా రాజి రెడ్డి మాట్లాడుతూ, కూరగాయలు, పండ్ల తోటల వైపు రైతులు దృష్టి సారించాలని, సేంద్రియ వ్యవసాయం పై అవగాహన కోసం వృత్తి నైపుణ్యత శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.కోరమండల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, అధిక రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం దెబ్బతింటుందని, నానో యూరియా మరియు నానో డిఏపీ వాడకం లాభాలను వివరించారు.కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఏ శ్రీనివాస్ మాట్లాడుతూ, కూనారం గ్రామాన్ని మూడు సంవత్సరాలపాటు దత్తత తీసుకొని సాంకేతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళల అభివృద్ధికి వృత్తి నైపుణ్యత శిక్షణలు, పంట మార్పిడి ప్రోత్సాహం కింద కంది, పెసర్లు, నువ్వులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.కూనారం వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త సతీష్ చంద్ర రైతులకు రబీ సీజన్‌కు అనువైన వరి రకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన విశ్వవిద్యాలయ రిజిస్టరర్ భగవాన్, విస్తరణ సంచాలకుడు సురేష్ కుమార్ రెడ్డి, కోరమండల్ ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ చక్రరావు స్వామి, పిడి డిఆర్డిఏ వెంకటరమణ, ఎక్సైజ్డిప్యూటిసి సారయ్య గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ పురుషోత్తం, ఏఎంసీ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఎంపీడీవో రామ్మోహన్రావు చారి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# బిజినెస్



## మైక్రోసాఫ్ట్‌లో ఐటీ ఉద్యోగుల నియామకాలు షురూ

ఐటీ, టెక్ రంగంలో లేఆఫ్స్ కారణంగా గత కొన్ని నెలలుగా ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్న సంగతి తెలిసిందే. ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో చెప్పలేని పరిస్థితులు. కరోనా మహమ్మారి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి కారణాలతో ప్రపంచ స్థాయి టెక్ దిగ్గజ సంస్థల్లో ఒకటైన మైక్రోసాఫ్ట్ సైతం భారీగానే ఉద్యోగులను తొలగించింది. ఆ కంపెనీలో కొత్తగా చేరాలంటో ఉద్యోగానికి గ్యారెంటీ లేదనే మాట స్థాయికి వచ్చింది. అయితే, ఇకపై అలా ఉండదు. ఐటీ, టెక్ రంగంలోని వారు ఎగిరి గంతేసే మాట చెప్పారు మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల. త్వరలోనే తమ కంపెనీ భారీగా నియామకాలు చేపట్టనుందని వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో దూసుకెళ్లడమే లక్ష్యంగా మైక్రోసాఫ్ట్ అతి త్వరలో నియామకాలు మొదలుపెడుతుందని ఆ సంస్థ సీఈఓ సత్య నాదెళ్ల అన్నారు. ఇన్నాళ్లు వివిధ విభాగాల్లో లేఆఫ్స్ చేపట్టిన ఈ కంపెనీ ఇప్పుడు ఏఐని దృష్టిలో పెట్టుకుని నియామకాలు ప్రారంభిస్తుండడం గమనార్హం. బీజీ2 పాడ్ కాస్ట్‌లో పాల్గొన్న సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడించారు. భవిష్యత్తులో కంపెనీ విస్తరణ ఆటోమేషన్



ఆధారంగానే మరింత స్మార్ట్‌గా, వ్యూహాత్మకంగా ఉంటుందన్నారు. ప్రస్తుత మార్పులను గతంలో ఫ్యాక్స్‌ల నుంచి ఇ-మెయిల్స్, స్ప్రెడ్ షీట్ల కు మారిన విప్లవంతో ఆయన పోల్చారు. 'మా కంపెనీలో ఉద్యోగుల సంఖ్య పెంచబోతున్నాం. అయితే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శకానికి ముందు ఉన్నట్లుగా మాత్రం ఉండదు. అంటే వచ్చే నియామకాలు ఏఐ ప్రభావాన్ని పెంచనున్నాయే తప్ప ప్రస్తుతం ఉన్న మాదిరిగా యాంత్రికంగా మాత్రం ఉండదు' అని సత్య నాదెళ్ల వెల్లడించారు. ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్, గిట్ హబ్ ఏఐ కోడింగ్ హెల్పర్ వంటి యాక్సెస్ ఇస్తామన్నారు. ఏఐ సాయంతో మరింత వేగంగా పని చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన వెల్లడించారు. దాదాపు ఏడాది నుంచి మైక్రోసాఫ్ట్ కంపెనీ ఉద్యోగుల సంఖ్యలో మార్పులు లేవు. 2022 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఆ కంపెనీలో ఉద్యోగుల సంఖ్య ప్రతి సంవత్సరం 22 శాతం మేర పెరుగుతూ వచ్చింది.

## విదేశీ మారకం నిల్వల్లో భారీ పతనం

భారతదేశ విదేశీ మారకం నిల్వల్లో భారీ తగ్గుదల చోటు చేసుకుంది. అక్టోబర్ 24తో ముగిసిన వారంలో ఏకంగా 6.9 బిలియన్ డాలర్లు తగ్గి 695.355 బిలియన్లకు చేరుకున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తెలిపింది. ఇది ఇంతక్రితం వారంలో నమోదైన 702.28 బిలియన్లతో పోల్చితే తగ్గుదలను సూచిస్తుందని వెల్లడించింది. ఫారెక్స్ నిల్వలలో ప్రధాన భాగం అయినా విదేశీ కరెన్సీ ఆస్తులు సమీక్షా వారంలో 3.862 బిలియన్ డాలర్లు తగ్గి 566.548 బిలియన్లకు పరిమితమయినట్టు ఆర్బీఐ తెలిపింది. ఈ ఆస్తులలో యూరో, యెన్, పౌండ్ వంటి కరెన్సీలు డాలర్‌తో పోలిస్తే విలువలో హెచ్చు తగ్గులు చెందడం ఈ తగ్గుదలకు కారణం. ఇటీవల డాలర్‌తో రూపాయి మారకం విలువ పడిపోవడంతో ఈ విలువ తగ్గిం ది. అదే సమయంలో బంగారం నిల్వలు




3.01 బిలియన్లు తగ్గి 105.536 బిలియన్లకు చేరాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డీఆర్) 58 మిలియన్లు తగ్గి 18.664 బిలియన్ డాలర్లకు తగ్గాయని వెల్లడించింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)లో భారతదేశ నిల్వలు 6 మిలియన్ డాలర్లు పెరిగి 4.608 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. భారత విదేశీ మారకం నిల్వలు తగ్గితే ప్రధానంగా రూపాయిపై ఒత్తిడి పెరగనుంది.

## అనిల్ అంబానీ ఇల్లు సహా రూ.3 వేల కోట్ల ఆస్తులు అటాచ్

మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటోన్న రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చర్యలు చేపట్టింది. దర్యాప్తులో భాగంగా అనిల్ అంబానీకి సంబంధించిన రూ.3వేల కోట్లకు పైగా విలువైన ఆస్తులను అటాచ్ చేసింది. ఈ మేరకు ఈడీ అధికారిక వర్గాలు సోమవారం వెల్లడించాయి. అటాచ్ చేసిన ఆస్తుల జాబితాలో ఆయన నివాసంతో పాటు పలు కమర్షియల్ ప్రాపర్టీలు ఉన్నాయి.ముంబయిలోని పాలి హిల్ ప్రాంతంలో గల అనిల్ అంబానీ నివాసం, ఢిల్లీలోని రిలయన్స్ సెంటర్‌కు చెందిన కొంత భూమిని ఈడీ అటాచ్ చేసింది. వీటితో పాటు ఢిల్లీ, నోయిడా, గాజియాబాద్, ముంబయి, పుణె, థాణె, హైదరాబాద్, చెన్నై, తూర్పుగోదావరిలో అనిల్ అంబానీ కంపెనీలకు చెందిన పలు నివాస, వాణిజ్య ఆస్తులు ఈ జాబితాలో ఉన్నాయి. వీటి మొత్తం విలువ రూ.3,084 కోట్లు అని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. అనిల్ గ్రూప్ కంపెనీలు కోట్ల రూపాయల బ్యాంకు రుణాల మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో సీబీఐ దర్యాప్తు చేపట్టింది. కేంద్ర దర్యాప్తు సంస్థ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దీనిపై మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. రిలయన్స్ ఇన్‌ఫ్రా సహా అనిల్ అంబానీకి చెందిన పలు



కంపెనీలు రూ.17,000 కోట్లకు పైగా నిధులను అక్రమంగా తరలించినట్లు ఆరోపణలున్నాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది జులైలో రిలయన్స్ గ్రూప్‌లోని 50 కంపెనీలకు చెందిన 35 ప్రాంతాల్లో, 25 మంది వ్యక్తులపై ఈడీ సోదాలు నిర్వహించింది. ఆగస్టులో అనిల్ అంబానీ సహా కంపెనీకి చెందిన పలువురు ఎగ్జిక్యూటివ్ అధికారులను విచారించిన సంగతి తెలిసిందే.

## 13 శాతం పెరిగిన రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాలు

ప్రముఖ ద్విచక్రవాహన తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ అక్టోబర్ నెలలో అమ్మకాల్లో సత్తా చాటింది. పండగ సీజన్ డిమాండ్, మార్కెట్‌లో సానుకూల సెంటిమెంట్ కారణంగా గతేడాది ఇదే నెలతో పోలిస్తే మొత్తం విక్రయాల్లో 13 శాతం వృద్ధిని నమోదు చేసింది.ఈ ఏడాది అక్టోబర్‌లో 1,24,951 యూనిట్లను విక్రయించగా, గతేడాది ఇదే సమయంలో ఈ సంఖ్య 1,10,574 యూనిట్లుగా ఉంది.కంపెనీ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, దేశీయ అమ్మకాలు 15 శాతం పెరిగి 1,01,886 యూనిట్ల నుంచి 1,16,844 యూనిట్లకు చేరాయి. అయితే, ఎగుమతులు మాత్రం నిరాశపరిచాయి. గతేడాది 8,688 యూనిట్లుగా ఉన్న ఎగుమతులు, ఈసారి 7 శాతం తగ్గి 8,107 యూనిట్లకు పరిమితమయ్యాయి. పండగ సీజన్ ఉత్సాహం దేశవ్యాప్తంగా అమ్మకాలకు ఊతమిచ్చిందని ఐషర్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్, రాయల్ ఎన్‌ఫీల్డ్ సీఈఓ బి. గోవిందరాజన్ తెలిపారు. "సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో 2.49 లక్షల మోటార్‌సైకిళ్లను విక్రయించి రికార్డు సృష్టించాం. మా కంపెనీ చరిత్రలో పండగ సీజన్‌లో ఇదే అత్యుత్తమ ప్రదర్శన. మా బ్రాండ్‌పై రైడర్లకు ఉన్న అచంచలమైన అభిమానానికి ఇది నిదర్శనం" అని ఆయన వివరించారు.రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాల వృద్ధి, దేశంలోని టూవీలర్ పరిశ్రమ మొత్తం పుంజుకుంటున్న తరుణంలో జరగడం గమనార్హం. జీఎస్టీ సంస్కరణలు, పండగ డిమాండ్‌తో టీవీఎస్ మోటార్, సుజుకి మోటార్‌సైకిల్ వంటి ఇతర ప్రముఖ కంపెనీలు కూడా అక్టోబర్‌లో 8 నుంచి 11 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణ, గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన సెంటిమెంట్, కొత్త మోడళ్ల విడుదల వంటి అంశాలు దీపావళికి ముందు టూవీలర్ అమ్మకాలకు మరింత ఊపునిచ్చాయని విశ్లేషకులు భావిస్తున్నారు. క్లాసిక్ 350, బుల్లెట్, హంటర్ 350, హిమాలయన్ వంటి మోడళ్లతో మిడ్-సైజ్ మోటార్‌సైకిల్ సెగ్మెంట్‌లో రాయల్ ఎన్‌ఫీల్డ్ తన స్థానాన్ని



# ఆట

## ఆసీస్‌తో మూడో టీ20లో అదరగొట్టిన అర్షదీప్ సింగ్




ఆస్ట్రేలియాతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా తొలి రెండు మ్యాచ్‌లకు టీమిండియా టీ20 స్పెషలిస్ట్ బౌలర్ అర్షదీప్‌సింగ్‌ను బెంచ్‌పై కూర్చోబెట్టడంపై విమర్శలు వచ్చాయి. బ్యాటింగ్ కూడా చేయగలడనే కారణాన్ని చూపుతూ.. అర్షదీప్ సింగ్ ప్లేసులో టీమిండియా మేనేజ్‌మెంట్ హర్షిత్ రాణాను జట్టులోకి తీసుకుంది. అయితే ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. కానీ రెండో మ్యాచ్‌లో మాత్రం భారత్ చిత్తుగా ఓడిపోయింది. భారత బౌలింగ్‌లో ఆసీస్ బ్యాటర్లు ఈజీగా రన్స్ చేశారు. దీంతో అర్షదీప్ సింగ్ లాంటి పేసర్ తుది జట్టులో తప్పనిసరిగా ఉండాల్సిందేనన్నే డిమాండ్‌లు వినిపించాయి. విమర్శలు వస్తున్నాయనో.. లేదా జట్టుకు అవసరమని భావించారో లేదో తెలీదు కానీ.. మూడో టీ20 మ్యాచ్ కోసం ఎంపిక చేసిన తుది జట్టులో అర్షదీప్ సింగ్‌కు చోటు కల్పించింది మేనేజ్‌మెంట్. తొలి ఓవర్‌లోనే బంతి అందుకున్న అర్షదీప్ సింగ్.. ప్రమాదకర ట్రావిస్ హెడ్ (6)ను నాలుగో బంతికే పెవిలియన్ పంపించాడు. ఆ తర్వాత కూడా తన రెండో ఓవర్‌లో జోష్ ఇంగ్లిస్‌ను క్యాచ్ ఔట్ చేశాడు. ఇక తన చివరి ఓవర్ అయిన ఇన్నింగ్స్ మార్కస్ స్టోయినిస్‌ను సైతం పెవిలియన్ పంపించాడు. దీంతో కీలకమైన మూడు వికెట్లు తీసి.. ఆస్ట్రేలియా తక్కువ స్కోరుకే పరిమితం అవ్వడంలో కీలకపాత్ర పోషించాడు. మొత్తంగా ఈ మ్యాచ్‌లో నాలుగు ఓవర్లు వేసిన అర్షదీప్ సింగ్ 35 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీశాడు. దీంతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు. తనను ఎందుకు తుది జట్టులోకి ఎందుకు తీసుకోవాలో మరోసారి చాటి చెప్పాడు. కాగా అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ అర్షదీప్ సింగే కావడం గమనార్హం. మూడో టీ20 మ్యాచ్ తర్వాత పలువురు నెటిజన్లు టీమిండియా హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇందుకే అర్షదీప్ సింగ్‌ను తుది జట్టులోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇక ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 6 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. అనంతరం భారత్.. 18.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. దీంతో సిరీస్‌ను 1-1తో సమం చేసింది. నాలుగో టీ20 మ్యాచ్ గురువారం జరగనుంది.

## ఆమె బౌలింగే మాకు సర్‌ప్రైజ్

వన్డే క్రికెట్‌లో 300 పరుగుల లక్ష్యమంటే ఇప్పుడు మహిళల మ్యాచుల్లోనూ కష్టమేం కాదు. వన్డే ప్రపంచ కప్ సెమీస్‌లోనూ భారత్ ఆసీస్‌పై భారీ టార్గెట్‌ను ఛేదించి గెలిచింది. దీంతో ఫైనల్‌లో దక్షిణాఫ్రికా కూడా ఛేదిస్తుందేమోనని అంతా భావించారు. కానీ, టీమ్ఇండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ తీసుకున్న ఓ నిర్ణయమే తమ కొంప ముంచిందని దక్షిణాఫ్రికా సారథి లారా వోల్వార్ట్ వెల్లడించింది. తాము అంచనా వేయడంలో విఫలమైనట్లు అంగీకరించింది. ఇంతకీ ఆ నిర్ణయం ఏంటంటే.. షెఫాలీ వర్మను బౌలింగ్‌కు తీసుకురావడమేనని లారా తెలిపింది. 'షెఫాలీ బౌలింగ్ ఇలా ఉంటుందని మేం అస్సలు ఊహించలేదు. మాకు అదే సర్‌ప్రైజ్. చాలా నెమ్మదిగా బంతిని సంధించింది. రెండు వికెట్లను కూడా తీసింది. వరల్డ్ కప్ ఫైనల్ వంటి మ్యాచుల్లో పార్ట్ టైం బౌలర్లకు వికెట్లు కోల్పోవడం సరికాదు. కీలక వికెట్లను తీయడంతో మేం




తీవ్ర నిరుత్సాహానికి గురయ్యాం. ఆమెకు మరిన్ని వికెట్లు ఇవ్వకూడదని చాలా పొరపాట్లు చేశాం. చాలా అద్భుతంగా బౌలింగ్ చేసింది. మేం ఆమె బౌలింగ్ కోసం అస్సలు సన్నద్ధం కాలేదు. భారత్ తీసుకున్న ఈ నిర్ణయం మమ్మల్ని షాక్‌తోపాటు ఆశ్చర్యానికి గురి చేసింది" అని లారా వెల్లడించింది.

## వన్డే వరల్డ్ కప్ విజయోత్సవంలో హృదయాన్ని హత్తుకునే సన్నివేశం



ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో గెలిచిన భారత మహిళల జట్టు చరిత్ర సృష్టించింది. దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి.. భారత ఉమెన్స్ క్రికెట్ చరిత్రలో తొలిసారిగా ప్రపంచ కప్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయంతో దేశవ్యాప్తంగా ఆనంద సంబరాలు అంబరాన్ని అంటాయి. అయితే, ఈ జయోత్సవం మధ్యలో హృదయాన్ని హత్తుకున్న క్షణం ఒకటి చోటు చేసుకుంది. ఈ టోర్నీలో భీకర ఫామ్ కనబరిచి.. భరత జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషించి.. గాయాల కారణంగా టోర్నమెంట్ నుంచి తప్పుకున్న ఓపెనర్ ప్రతీకా రావల్, వీల్‌చైర్‌పై కూర్చుని మైదానంలోకి వచ్చి తన జట్టుతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. ప్రతీకా టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచినా, చివరి లీగ్ మ్యాచ్‌లో గాయపడి ఆడే అవకాశం కోల్పోయింది. ఆమె స్థానంలో వచ్చిన శెఫాలి వర్మ ఫైనల్‌లో బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తా చాటింది. 87 పరుగులు చేసి, రెండు వికెట్లు తీసి జట్టుకు విజయాన్ని అందించింది. మ్యాచ్ అనంతరం ప్రతీకా భావోద్వేగంగా మాట్లాడుతూ, "నా భుజంపై ఉన్న ఈ జెండా నాకు గర్వకారణం. ఈ జట్టుతో ఉండటం కలలాంటిది. మేము నిజంగా చరిత్ర సృష్టించాం" అని తెలిపింది. అంతకు ముందు భారత ప్లేయర్లు మొత్తం ప్రతీకా రావల్ ను గ్రౌండ్ లోకి తీసుకొచ్చి ఆమె చుట్టూ చేసి సంబరాలు చేసుకున్నారు. ఏది ఏమైనప్పటికి భారత మహి ళల జట్టు ఈ విజయంతో ప్రపంచ వ్యాప్తంగా భారత క్రీడా గర్వాన్ని మరింత ఎత్తుకు చేర్చింది.

## ఎట్టకేలకు నెరవేరిన కల..

ఉమెన్స్ వరల్డ్ కప్ 2025 ఫైనల్ మ్యాచు భారత్, సౌతాఫ్రికా మధ్య హోరాహోరీగా జరిగింది. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచులో బౌలర్లు రెచ్చిపోవడంతో 52 పరుగుల తేడాతో భారత జట్టు విజయం సాధించింది. దీంతో దశాబ్దాల నాటి ఉమెన్స్ జట్టు కల నెరవేరి.. వన్డే వరల్డ్ కప్ విజేతగా భారత మహిళల జట్టు అవతరించింది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు అద్భుత ప్రదర్శన కనబర్చగా భారత జట్టు (భారత జట్టు) విజయానికి కీలకం అయింది. ముఖ్యంగా ఈ టోర్నీలో ఎన్నడూ లేని విధంగా భారత మహిళా ప్లేయర్ల ఫీల్డింగ్ అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. మెరుపు వేగంతో బౌండరీలకు వెళున్న బంతులను సైతం అడ్డుకొని సౌతాఫ్రికా బ్యాటర్లకు చుక్కలు చూపించారు. ఈ వరల్డ్ కప్ విజయంలో షెఫాలి వర్మ, దీప్తీ శర్మలు అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఈ ఇద్దు తీసిన వికెట్లు భారత జట్టు విజయానికి బాటలు వేశాయి. ఏది ఏమైనప్పటికి ఫైనల్ మ్యాచులో భారత మహిళల జట్టు కలిసికట్టుగా నిలవడంతో భారీ విజయం సాధించి.. వరల్డ్ కప్ విజేతగా నిలిచింది. దీంతో దేశమంతా సంబరాల్లో మునిగిపోయింది. అభిమానులు వీధుల్లోకి వచ్చి జట్టు విజయాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. ప్రధాని నుంచి సినీ ప్రముఖుల వరకు అందరూ భారత మహిళల జట్టును అభినందిస్తున్నారు. అలాగే ఈ విజయం భారత మహిళా క్రికెట్ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోయే ఘట్టంగా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నో ఏళ్ల కష్టం, కట్టుబాటు, అంకితభావం చివరికి ఫలించింది. ఈ విజయంతో భారత మహిళా జట్టు కొత్త తరం ఆటగాళ్లకు ప్రేరణగా నిలిచింది.




## టీమిండియాకు కొత్త ఫినిషర్‌ను పరిచయం చేసిన గంభీర్

హోబార్ట్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టీ20లో భారత్ సునాయాసంగా గెలిచింది. టాస్ గెలిచిన భారత్.. ప్రత్యర్థిని బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. గత రెండు మ్యాచ్‌ల్లో తుది జట్టులో చోటు దక్కించుకోలేకపోయిన అర్షదీప్ సింగ్.. వచ్చిన అవకాశాన్ని రెండు చేతులతో ఒడిసి పట్టుకున్నాడు. తొలి ఓవర్లోనే ట్రావిస్ హెడ్‌ను ఔట్ చేసిన అర్షదీప్.. తన రెండో ఓవర్లో జాస్ ఇంగ్లిస్‌ను పెవిలియన్‌కు పంపించాడు. దీంతో 14 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన ఆస్ట్రేలియా ఇబ్బందుల్లో పడింది. కానీ టిమ్ డేవిడ్ (38 బంతుల్లో 74), స్టోయినిస్ (39 బంతుల్లో 64) రాణించడంతో 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. ఓ మాదిరి లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్.. అభిషేక్ శర్మ (15 బంతుల్లో 25) దూకుడుతో శుభారంభం చేసింది. అభిషేక్ శర్మను ఔట్ చేసిన నాథన్ ఎల్లిస్.. మరో ఓపెనర్ గిల్ (12 బంతుల్లో 15 పరుగులు)ను కూడా పెవిలియన్ చేర్చాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (11 బంతుల్లో 24) వేగంగా ఆడగా.. తిలక్ వర్మ (26 బంతుల్లో 29), అక్షర్ పటేల్ (12 బంతుల్లో 17) ఫర్వాలేదనిపించారు. అక్షర్ పటేల్ ఔటయ్యాక.. శివమ్ దూబె క్రీజ్‌లోకి వస్తాడనుకుంటే అనూహ్యంగా వాషింగ్టన్ సుందర్ బ్యాటింగ్‌కు దిగా డు. అప్పటికీ భారత్ స్టడీగా ఆడుతున్న ప్పటికీ.. విజయానికి దూరంగానే ఉంది. ఈ స్థితిలో వాషింగ్టన్ సుందర్ దూకుడుగా ఆడాడు. తాను ఎదుర్కొన్న రెండో బంతికే సిక్స బాదిన సుందర్.. ఆ తర్వాత ఆసీస్ బౌలర్లను చీల్చి చెండాడు. అక్షర్ పటేల్ ఔటయ్యాక క్రీజ్‌లోకి వచ్చిన జితేష్ శర్మ (13 బంతుల్లో 2) సైతం వేగంగా ఆడాడు. దీంతో భారత్ 18.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేధించింది. బ్యాట్‌తో అదర గొట్టిన సుందర్.. 23 బంతుల్లో 49 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో సుందర్ హిట్టర్ పాత్రను పోషించగా.. శివమ్ దూబె బౌలర్ పాత్ర పోషించడం గమనా ర్హం. ఐపీఎల్ ఫ్రాంచైజీ చెన్నై సూపర్ కింగ్స్.. దూబేను మంచి బ్యాటింగ్ ఆల్‌రౌండర్ గా తీర్చిదిద్దింది. మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కు దిగడంతోపాటు 2-3 ఓవర్లు బౌలింగ్ వేసేలా దూబేను మలుచుకుంది. కానీ టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం.. దూబేను బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా చూస్తున్నాడు. అతడికి బంతిని ఇవ్వడానికే ప్రాధాన్యం ఇస్తున్న గంభీర్.. ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు పంపిస్తున్నాడు. వాషింగ్టన్ సుందర్‌లో మంచి బ్యాటర్ ఉన్నాడనే విషయాన్ని గంభీర్ పసిగట్టాడని.. అందుకే అతణ్ని బ్యాటింగ్ ఆర్డర్లో ముందుకు పంపిస్తున్నాడని నెటిజన్లు చెబుతున్నారు.



# చక్కని ఆరోగ్యం

# చందమామలాంటి అందం కావాలా?

ఖర్జూరాల్లో ఇతర పండ్ల కంటే ఎక్కువ కేలరీలు ఉంటాయి. అందుకే రోజూ రెండు ఖర్జూరాలు తినడం వల్ల కడుపు శుభ్రపడుతుంది. మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఖర్జూరాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అవి పేగుల నుంచి విషపూరిత అంశాలను తొలగించడంలో సహాయపడతాయి. ఖర్జూరం రుచికి తీపిగా ఉండటమేకాకుండా ఇందులో పోషకాలు కూడా దండిగా ఉంటాయి. ఇందులో అనేక పోషక లక్షణాలు ఉన్నాయి. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అన్ని వయసుల వారికి ఖర్జూరం మేలు చేస్తుంది. అయితే ఇందులో



ఇతర పండ్లకంటే ఎక్కువ కేలరీలు ఉంటాయి. అందుకే రోజూ రెండు ఖర్జూరాలు తినడం వల్ల కడుపు శుభ్రపడుతుంది. మలబద్ధకం నుంచి ఉపశమనంలభిస్తుంది. ఖర్జూరాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అవి పేగుల నుంచి విషపూరితఅంశాలను తొలగించడంలో సహాయపడతాయి. ఇది నిర్విషీకరణకు సహాయపడుతుంది. ఖర్జూరాల్లో ఇతర పండ్ల కంటే ఎక్కువ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. వీటిలోని ఫ్లేవనాయిడ్లు వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు డయాబెటిస్, అల్జీమర్స్, క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఇది వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఫినోలిక్ ఆమ్లాల శోథ నిరోధక లక్షణాల కారణంగా ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఖర్జూరాలు తీపిగా ఉంటాయి. ఇందులో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ ఇవి మధుమేహ వ్యాధిగ్రస్తులకు సురక్షితం. వీటిలో తక్కువ గ్లైసెమిక్ సూచిక ఉంటుంది. అందువల్ల అవి రక్తంలో చక్కెర పెరగడానికి అనుమతించవు. అయితే పరిమితంగా మాత్రమే వీటిని తీసుకోవాలి. ఖర్జూరంలో ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఎముకలను బలంగా చేస్తుంది. ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యల నుంచి కూడా రక్షిస్తుంది. ఖర్జూరంలో రాగి, మాంగనీస్, సెలీనియం వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకల నిర్మాణానికి సహాయపడతాయి. ఖర్జూరాలు ఫైటోహార్మోన్లకు మంచిమూలం. ఇది చర్మం వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుంది. ఖర్జూరాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ముడ తలు తగ్గుతాయి. చర్మం మరింత సాగేలా చేస్తుంది.

# మునగకాయ నీరు లాభాలు..

మునగ.. ఇది బహుళార్ధసాధక చెట్టు. దీని ఆకులు, పువ్వులు, కాయలను ఆహారం కోసం, వివిధ ఔషధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. మునగకాయలు ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరమైన అనేక పోషకాలను కలిగి ఉంటాయి. మునగ నీరు కూడా ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు కలిగి ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మునగ కాయ నీళ్లు అనేక రకాల వ్యాధులను తగ్గించడంలో సహాయపడుతుందని వివరిస్తున్నారు. మునగకాయలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటిని తినడం వల్ల అనేక వ్యాధులను నివారించవచ్చు. మునగకాయలలో ప్రోటీన్, విటమిన్లు ఎ, సి, బి కాంప్లెక్స్, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి చాలా మేలు చేస్తాయి. మునగకాయ నీరు మిమ్మల్ని వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడటమే కాకుండా మీ మొత్తం ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. మునగకాయ ఆకు అయినా, బెరడు అయినా, లేదా మునగకాయ కాయ అయినా, మునగకాయ అన్ని భాగాలు ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉంటాయి. మునగకాయ నీరు తాగడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి చాలా మందికి తెలియదు. మునగ కాయ వాటర్ శరీర రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయ పడుతుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు శరీరానికి బ్యాక్టీరియా, వైరస్లతో పోరాడే శక్తిని ఇస్తాయి. దీన్ని క్రమం తప్పకుండా తాగడం వల్ల కాలానుగుణ వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షించుకోవచ్చు. మునగ కాయలు ఫైబర్, ఆయుర్వేద లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తాయి. దీని నీరు పేగు వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. జీర్ణక్రియ నిర్వహించబడుతుంది. కడుపు తేలికగా అనిపిస్తుంది. మునగకాయ వాటర్ జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది ఆకలిని నియంత్రిస్తుంది. అదనపు కొవ్వును తగ్గిస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో దీన్ని తాగడం వల్ల బరువు తగ్గడం వేగవంతం అవుతుంది. మునగ కాయ వాటర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయ పడుతుంది. దీని లక్షణాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దయాబెటిస్‌ను నియంత్రిం చడంలో సహాయపడతాయి. ప్రతిరోజూ దీనిని తాగడం దయాబెటిక్ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది. మునగకాయ నీటిలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మెరిసే చర్మాన్ని, బలమైన జుట్టును ప్రోత్సహిస్తాయి. ఇది చర్మం నుండి విషాన్ని బయటకు పంపి జుట్టు మూలాలను పోషిస్తుంది. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మీ చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. మీ జుట్టుకు మెరుపు వస్తుంది. మునగకాయ నీటిని ఎలా తయారు చేయాలి? 3-4 తాజా మునగకాయలు, 2-3 గ్లాసుల నీటిని తీసుకోవాలి. ముందుగా మునగ కాయలను ముక్కలుగా కట్ చేసుకోవాలి. వాటిని నీటిలో వేసి 10-15 నిమిషాలు తక్కువ మంట మీద మరిగించాలి. నీటిని వడకట్టి తీసుకోవాలి. ఈ నీటిని ఉదయం ఖాళీ కడుపుతో లేదా పగటిపూట కూడా తాగొచ్చు. ఈ మునగ కాయ వాటర్ అనేది మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే సహజమైన, సరళమైన నివారణ. దీనిని తీసుకోవడం వల్ల అనారోగ్యాన్ని నివారించడమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిని కూడా ప్రోత్సహిస్తుంది.




# వీళ్లు బొప్పాయిని ఎట్టి పరిస్థితుల్లో తినకూడదు !

బొప్పాయి పండు తినటం వల్ల ఆరోగ్యం, అందం కూడా పెరుగుతుంది. కానీ, బొప్పాయి అందరూ తినవచ్చు అనుకుంటే మాత్రం పొరపాటే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. కొన్ని అనారోగ్య సమస్యలున్న వారు పొరపాటున కూడా ఈ పండు తినకూడదని చెబుతున్నారు. అలాంటి వారు బొప్పాయి తినటం వల్ల ప్రయోజనానికి బదులుగా హాని కలుగుతుంది. బొప్పాయిలో బోలెడన్ని పోషకాలు నిండి ఉంటాయి. విటమన్ సి, ఎ పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ మన శరీరానికి కావాల్సిన ఇమ్యూనిటీ పెరగడంతోపాటు మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయి. బొప్పాయి పండు తినటం వల్ల ఆరోగ్యం, అందం కూడా పెరుగుతుంది. కానీ, బొప్పాయి అందరూ తినవచ్చు అనుకుంటే మాత్రం పొరపాటే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. కొన్ని అనారోగ్య సమస్యలున్న వారు పొరపాటున కూడా ఈ పండు తినకూడదని చెబుతున్నారు. అలాంటి వారు బొప్పాయి తినటం వల్ల ప్రయోజనానికి బదులుగా హాని కలుగుతుంది. బొప్పాయిలో ఫైబర్, విటమిన్ సి వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నప్పటికీ, ఈ పండు ఇప్పటికీ చాలా మందికి హానికరం. బొప్పాయిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఈ పోషకం కాల్షియంతో కలిస్తే సమస్యలు వస్తాయి. మూత్రపిండాల్లో రాళ్ల సమస్యలు ఉన్నవారు ఈ పండు తినకూడదు. అలాగే, రక్తాన్ని పలుచబరిచే మందులు తీసుకుంటున్నవారు పులియబెట్టిన బొప్పాయి తినటం వల్ల హానికరంగా మారుతుంది. గుండె జబ్బులతో బాధపడేవారు సాధారణంగా ఈ మందును తీసుకుంటారు. అలాంటి వారికి బొప్పాయి విషంగా మారే అవకాశం ఉంటుంది. శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న వారు కూడా బొప్పాయికి దూరంగా ఉండాలి. ఈ పండులోని ఎంజైమ్ ఆస్తమా రోగులకు హానికరం. చాలా మంది ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, గర్భిణీ స్త్రీలు బొప్పాయి తినకూడదు అంటారు. ఎందుకంటే అది వారికి హాని కలిగిస్తుంది. కొన్ని రకాల అలెర్జీల వంటి సమస్యను ఎదుర్కొంటున్న వారు కూడా బొప్పాయి తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే దానిలోని పపైన్ కంటెంట్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. మీ చర్మంపై దురద లేదా మంటను కలిగిస్తుంది.



# ప్రోటీన్ కోసం వెజిటేరియన్ ఫుడ్స్

వెజిటేరియన్స్‌కి పోషకాలు అందవు అంటారు. కానీ, పోషకాలు కేవలం నాన్‌వెజ్‌లో మాత్రమే ఉండదండి. మన చుట్టూ ఉండే కొన్ని వెజిటేరియన్ ఫుడ్స్‌లో కూడా పుష్కలమైన ప్రోటీన్ ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల కండరాల బలం పెరగడం దగ్గర్నుంచీ కడుపు నిండిన బరువు ఉంటుంది. బరువు తగ్గడానికి హెల్ప్ అవుతుంది. ఎక్కువగా ప్రాసెస్ చేయని ఫుడ్స్ ఇలాంటి ఫుడ్స్‌ని తింటే మీరు ఉపవాసం ఉంటే మధ్యమధ్యలో ఆకలి ఉండదు. పైగా ఆరోగ్యానికి చాలా మంచిది. మరి అలాంటి ప్రోటీన్ రిచ్ వెజిటేరియన్ ఫుడ్స్ ఏంటో తెలుసుకోండి. మనలో చాలామందికి ఈ విషయం గురించి తెలియకుండానే పప్పులు తింటున్నాం. అదేంటంటే, పప్పుల్లో పుష్కలంగా ప్రోటీన్ ఉంటుంది. ఇందులో ఫైబర్ కూడా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల పెద్ద ప్రేగుల్లోని మంచి బ్యాక్టీరియాకి హెల్ప్ చేస్తుంది. పప్పు ధాన్యాలు తింటే గుండె సమస్యలు, షుగర్, అధిక బరువు, క్యాన్సర్స్ వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. దీనికి కారణం ఇందులోని ఫోలేట్, మాంగనీస్, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్స్ వంటి ఎన్నో పోషకాలు. కిడ్నీ బీన్స్‌లో కూడా పుష్కలంగా ప్రోటీన్ ఉంటుంది. శనగల దగ్గర్నుంచీ, రకరకాల బీన్స్‌లు కూడా ప్రోటీన్ రిచ్ ఫుడ్స్. ఇందులో సంక్లిష్ట కార్బోహైడ్రేట్స్ ఉంటాయి. వీటితో పాటు ఫైబర్, ఐరన్, ఫోలేట్, పాస్ఫరస్, పొటాషియం, మాంగనీస్ వంటి గుణాలు ఉన్నాయి. వీటిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గడమే కాకుండా రక్తంలో చక్కెర తగ్గుతుంది. బీపి తగ్గుతుంది. బెల్లీ ఫ్యాట్




తగ్గుతుంది. వీటిని రెగ్యులర్‌గా కాకుండా కాస్తా మసాలా వండుకుని తింటే నాన్‌వెజ్ కంటే ఎంతో రుచిగా ఉంటాయి. పచ్చి బఠానీలు ఇందులోనూ పుష్కలంగా ప్రోటీన్ ఉంటుంది. ఓ కప్పు పచ్చి బఠానీల్లో దాదాపు 9 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. వీటితో పాటు ఫైబర్, థయామిన్, ఫోలేట్, మాంగనీస్, విటమిన్, కెలతో పాటు ఐరన్, మెగ్నీషియం, పాస్ఫరస్, జింక్, కాపర్, ఇతర బి విటమిన్స్ ఉంటాయి. వీటిని మనం ఎలా అయినా వండుకోవచ్చు. ఏంచక్కా వీటితో స్నాక్స్ కూడా చేసుకుని తినొచ్చు. ఉడికించి కాస్తా పోపు వేసుకుని తింటే బ్రేక్‌ఫాస్ట్ లంచ్ ఎప్పుడైనా చాలా బాగుంటుంది. నట్స్, సీడ్స్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇందులో ప్రోటీన్ పోషకాలు ఉంటాయి. బాదం ఓ ఔన్స్ పరిమాణంలో దాదాపు 6 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. వీటితో పాటు ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, సెలీనియం, పాస్ఫరస్, విటమిన్ ఈ, కొన్ని బి విటమిన్స్‌తో పాటు ఫైబర్, హెల్దీ ఫ్యాట్స్ కూడా ఉంటాయి. వీటితో పాటు యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. వీటిని నానబెట్టుకుని తింటే మంచిది. అలా కాకుండా వాటిని నూనెలో వేయించి తింటే పోషకాలు తగ్గుతాయని గుర్తుంచుకోండి. వీటిని స్నాక్స్‌లా, స్వీట్స్‌లో ఎలా అయినా చేసుకుని తినొచ్చు. అన్నీ స్పెషల్ ఫుడ్స్ గురించి చెబుతున్నారు. మరీ రెగ్యులర్‌గా తినే కూరగాయల్లో ప్రోటీన్ ఉండదా అంటే అందులోనూ ఉంటాయి. బ్రకోలీ, పాలకూర, బంగాళాదుంపలు, చిలగడదుంపలు, బ్రస్సెల్ స్ప్రౌట్స్‌లో ప్రోటీన్ ఉంటుంది. ఇక పండ్లలో జామ, మల్బరీస్, బ్లాక్ బెర్రీస్, అరటిపండ్లలో కూడా ప్రోటీన్ ఉంటుంది. కాబట్టి, హ్యాపీగా తినేయొచ్చు.

# బరువు తగ్గడానికి ఏది బెస్ట్..?

అరటిపండ్లు ఆరోగ్యానికి ఎంతో మంచివి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. చలికాలంలో బరువు తగ్గడానికి అరటి కాయ తినాలా..? అరటిపండా..? ఈ రెండింటి మధ్య



ఉన్న తేడాలు, ఆరోగ్య ప్రయోజనాలు గురించి తెలుసా..? శీతాకాలంలో ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ సీజన్‌లో ఆహారపు అలవాట్లు, జీవనశైలి మారడం వలన అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఈ చలికాలంలో లభించే పండ్లలో అరటిపండు చాలా రుచికరమైనది, అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. అయితే అరటి కాయ తినాలా..? అరటిపండు తినాలా అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. పండిన అరటిపండ్లు ఎప్పుడూ మంచి రుచిని, తక్షణ శక్తిని అందిస్తాయి. పండిన అరటిపండ్లలో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది వాటిని అద్భుతమైన శక్తి వనరుగా మారుస్తుంది. ఇవి అధిక గ్లైసెమిక్ సూచిక కలిగి ఉంటాయి. దీని అర్థం ఇవి శక్తిని త్వరగా విడుదల చేస్తాయి. పండిన అరటిపండ్లు సులభంగా జీర్ణమవుతాయి. కాబట్టి ఇవి పిల్లలకు, అథ్లెట్లకు తక్షణ శక్తిని అందించడానికి ఉత్తమ ఎంపిక. పచ్చి అరటిపండ్లు పండిన వాటి కంటే భిన్నమైన, ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. పచ్చి అరటిపండ్లలో రెసిస్టెంట్ స్టార్చ్ అనే ఒక రకమైన కార్బోహైడ్రేట్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థలో నెమ్మదిగా కదులుతూ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. వీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మధుమేహం ఉన్నవారు లేదా ఇన్సులిన్ నిరోధకత సమస్య ఉన్నవారికి పచ్చి అరటిపండ్లు చాలా మంచివి. లక్ష్యం బరువు తగ్గడం అయితే పచ్చి అరటిపండు మీకు ఉత్తమంగా సహాయ పడుతుంది. పచ్చి అరటిపండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. అధిక ఫైబర్ కారణంగా, ఇది ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. దీనివల్ల తరచుగా ఆకలి వేయకుండా ఉంటుంది. అతిగా తినడాన్ని నియంత్రించడం ద్వారా బరువు నియంత్రణలో ఉంచుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రెండు రకాల అరటిపండ్లు వాటి ప్రయోజనాలను కలిగి ఉంటాయి. తక్షణ శక్తి కావాలంటే పండిన అరటిపండు. జీర్ణక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణ లేదా బరువు తగ్గడం కోసం అయితే పచ్చి అరటిపండు తినడం బెస్ట్. మీ వ్యక్తిగత ఆరోగ్య అవసరాలు, లక్ష్యాల ఆధారంగా సరైన అరటిపండును ఎంచుకోవచ్చు.

# చెరకు, చెరకు రసం.. ఆరోగ్యానికి ఏది బెటర్

చెరకు.. దీనిని కేవలం తీపి కోసం మాత్రమే కాదు.. హిందూ పండుగలలో దేవుడికి నైవేద్యంగానూ ఉపయోగిస్తారు. రుచిలో తియ్యగా ఉండి ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు అందించే ఈ చెరకు.. తక్షణ శక్తిని ఇవ్వడం, జీర్ణక్రియను మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడంలో అద్భుతంగా పనిచేస్తుంది. తక్షణ శక్తికి చెరకు రసం: చెరకు, దాని రసం రెండూ శరీరానికి త్వరగా శక్తిని అందించేవే.. చెరకును నమిలినప్పుడు, శరీరానికి గ్లూకోజ్ నెమ్మదిగా విడుదలవుతుంది. ఇది దీర్ఘకాలిక శక్తిని అందిస్తుంది. చెరకు రసం తాగడం ద్వారా గ్లూకోజ్ వెంటనే రక్తంలో కలిసి తక్షణ శక్తిని ఇస్తుంది. ముఖ్యంగా అలసటగా ఉన్నప్పుడు లేదా వ్యాయామం తర్వాత చెరకు రసం తాగడం చాలా ఉపయోగకరం. జీర్ణక్రియకు ఫైబర్ బలం: జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడంలో చెరకు ముఖ్యపాత్ర పోషిస్తుంది. చెరకును నమిలేటప్పుడు అందులోని ఫైబర్ జీర్ణక్రియను నెమ్మదిస్తుంది. దీని ద్వారా జీర్ణవ్యవస్థ బలంగా మారుతుంది. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మలబద్ధకం, ఇతర కడుపు సమస్యలు తగ్గుతాయి. చెరకు రసం కూడా జీర్ణక్రియకు మేలు చేస్తుంది. కానీ నమలడంతో పోలిస్తే రసంలో ఫైబర్ తక్కువగా ఉండటం వల్ల దాని ప్రభావం కొంచెం తక్కువగా ఉంటుంది. దంతాలు, చిగుళ్లకు బలం: ఆశ్చర్యకరంగా.. చెరకు నమలడం వల్ల దంతాలు శుభ్రపడతాయి. చిగుళ్ళు కూడా బలంగా తయారవుతాయి. ఇందులో ఎముకలను బలోపేతం చేసే కాల్షియం, పాస్ఫరస్ వంటి ముఖ్యమైన మినరల్స్ ఉంటాయి. చెరకు నమలడం దంత ఆరోగ్యానికి దీర్ఘకాలిక ప్రయోజనాలను అందిస్తుంది. ఇమ్యూనిటీ - డీటాక్స్: చెరకు, చెరకు రసం రెండూ రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు శరీరం బ్యాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్లతో పోరాడేందుకు శక్తినిస్తాయి. చెరకు రసంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు కాలేయాన్ని శుభ్రపరచడానికి సహాయపడతాయి. తక్షణ డీటాక్స్ ఫలితాల కోసం రసం తాగడం మంచిది. నమలాలా..? తాగాలా..?: చెరకును నమలడం, రసం తాగడం రెండూ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మీరు మీ శక్తిని క్రమంగా పెంచుకోవాలని, కడుపు సమస్యల నుంచి రిలీఫ్, దంతాలు, చిగుళ్లను పటిష్టం చేసుకోవాలని అనుకుంటే చెరకును నమిలి తినడం ఉత్తమం.






# సినిమా



## ఇది మరిచిపోలేని అనుభూతిని ఇవ్వనుంది



మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామి లీ ఎంటర్‌టైనర్ 'మన శంకర వర ప్రసాద్ గారు'. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. వెంకటేష్ ఇటీవలే ఈ సెట్‌లో జాయిన్ అయ్యారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రాన్ని శ్రీమతి అర్చన సమర్పి స్తున్నా రు. ఈరోజు నుండి చిరంజీవి గారు, ఫైటర్స్ బృందం పాల్గొనే స్టైలిష్ క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌ను హైదరాబాద్‌లో చిత్రీకరించడం ప్రారంభించారు. ఇది ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా విజువల్‌గా అద్భుతంగా తెరకెక్కిస్తు న్నారు. ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ వెంకట్ మాస్టర్ పర్యవేక్షణలో ప్రతి సన్నివేశం గ్రాండ్‌గా రూపొందుతోంది. చిరంజీవి గారి చరిష్మా, గ్రేస్, అనిల్ రావిపూడి టచ్ కలిసిన ఈ క్లైమాక్స్ సీక్వెన్స్ ప్రేక్షకులకు మరిచిపోలేని అనుభూతిని అందించ నుంది. అలాగే సినిమా మొత్తానికే హైలెట్ కానుం దట. ప్రస్తుతం చిత్ర నిర్మాణ కార్యక్రమాలు వేగంగా జరుగుతు న్నాయి. ఈ చిత్రంలో నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, వి.టి.వి. గణేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో సమకూర్చిన ఫస్ట్ సింగిల్ "మీసాల పిల్ల" దేశవ్యాప్తంగా ట్రెండ్ అవుతోంది. 2026 సంక్రాంతికి మన శంకర వరప్రసాద్ గారు బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా ప్రేక్షకులు ముందుకు రానుంది.

## ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదు..


టాలీవుడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ గత కొద్ది రోజులుగా వార్తల్లో నిలుస్తున్నారు. ఆయన సినిమాలు చేస్తానని చెప్పి కొంతమంది నిర్మాతల దగ్గర డబ్బులు వసూల్ చేసినట్లు పలు పుకార్లు జోరందుకున్న విషయం తెలిసిందే.ప్రముఖ నిర్మాత నిరంజన్ రెడ్డి, ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వచ్చిన 'హనుమాన్' సంచలనం సృష్టించింది. ఈక్రమంలోనే.. ప్రశాంత్ వర్మ, నిరంజన్ రెడ్డి మధ్య వివాదం ఏర్పడినట్లు తెలుస్తోంది. ఇక ఇప్పుడు ఈ సీక్వెల్‌కు ఆయన నిర్మాతగా వ్యవహరించడం లేదని టాక్. దానికి కారణం వీరి వివాదాలే అని తెలుస్తోంది ఇక వీరిద్దరూ ఒకరిపై ఒకరు కంప్లైంట్ చేసుకున్నట్లు గత రెండు రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో.. తాజాగా, ప్రశాంత్ వర్మ ట్విట్టర్ ద్వారా క్లారిటీ ఇచ్చారు."కొన్ని మీడియా చానల్స్ సోషల్ మీడియా పేజీలు ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ దాఖలు చేసిన ఫిర్యాతు వివరాలను అలాగే నా సమాధానం లేదా కొన్ని భాగాలను మాత్రమే



ప్రచురించడం నా దృష్టికి వచ్చింది. ఈ పక్షపాత, బాధ్యతారహిత, ఏకపక్ష సమాచారం ప్రసారం చేయడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. నాకు, ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య ఉన్న వివాదం ప్రస్తుతం తెలుగు ఫిల్మ్ ఛాంబర్, తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ ముందు విచారణలో ఉంది. ఈ దశలో అంతర్గత పత్రాలు ఇమేయిల్స్, ఒప్పందాలు లేదా ఆర్థిక వివరాలను బహిర్గతం చేయడం అనేది విచారణలో జోక్యం చేసుకోవడం వంటి చర్య అవుతుంది. ఇది ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయాలను ఉద్దేశంతో జరుగుతోంది. నా మీద చేసిన అన్ని ఆరోపణలు అసత్యం, నిరాధారం ప్రతీకారపూరితమైనవే అని నేను స్పష్టంగా తెలియజేస్తున్నాను. అన్ని మీడియా సంస్థలు ఈ అంశంపై ఊహాగానాల ఆధారంగా ప్రచారం చేయడం మానుకోవాలి. అలాగే తెలుగు ఫిల్మ్ ఛాంబర్ విచారణ ఫలితం వచ్చే వరకు వేచి చూడాలని కోరుతున్నాను" అని ఓ నోట్ విడుదల చేశారు. దీంతో ఇది చూసిన వారంతా బిగ్ ట్విస్ట్ ఇచ్చాడుగా.. అంటూ మామూలోడు కాదని అంటున్నారు. వివాదం ఉందనేచెప్తూనే.. తన తప్పులేదని స్పష్టం చేయడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## మీ ఆప్యాయత నాకు అత్యంత విలువైనది

తమ అభిమాన హీరోల పుట్టినరోజులు అనగానే అభిమానులంతా ఆ హీరో ఇంటి పరిసర ప్రాంతాలకు వెళ్లి నానా హంగామా చేస్తుంటారు. రాత్రి 12 గంటలకు గేట్ వద్దనే కేక్ కటింగ్స్ చేస్తూ పుట్టినరోజును సెలబ్రేట్ చేస్తారు.కొంతమంది బయటకు వచ్చి మరీ అభిమానులను సంతోష పరుస్తారు. కానీ కొందరు మాత్రం అలా చేయకుండా ఇంటి వద్దకు కూడా



రావద్దని ముందే ప్రకటన విడుదల చేస్తుంటారు. తాజాగా, షారుఖ్ ఖాన్ పుట్టినరోజు కావడంతో అంతా ఆయన ఇంటి వద్దకు చేరుకున్నారు. కానీ అభిమానులకు మాత్రం తీవ్ర నిరాశ ఎదురైంది. తమ అభిమాన హీరో బయటకు వచ్చి కలుస్తాడనుకుంటే.. షారుఖ్ మాత్రం వారిని పలకరించలేకపోయాడు. దానికి కారణం ఇటీవల ఆయనకు బాంబ్ బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. భద్రత కోసమే రాలేకపోయాడు. ఈ విషయంపై అభిమానులకు క్షమాపణలు చెప్తూ ట్విట్టర్ ద్వారా ఓ పోస్ట్ పెట్టాడు. "మీ అందరికీ నా హృదయపూర్వక క్షమాపణలు తెలియజేస్తున్నాను. నా నిర్ణయం భద్రమే కోసమే. మీరంతా చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయత నాకు అత్యంత విలువైనది. మిమ్మల్ని చూడలేకపోయినా మీకంటే ఎక్కువగా నేను మిమ్మల్ని మిస్ అవుతున్నాను. అతి త్వరలోనే మీ అందరినీ కలుసుకొని నా ప్రేమను తెలియజేయడం కోసం ఎదురుచూస్తున్నాను" అని రాసుకొచ్చారు. దీంతో అభిమానులు కాస్త సంతోష పడుతున్నారు. ఇక గత కొద్ది రోజులుగా పలుచోట్ల తొక్కిసలాటలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో.. రిస్క్ ఎందుకని ఆలోచించి షారుఖ్ బయటకు రాలేదు. అలా చేయడమే మంచిది అయిందని అంతా అభిప్రాయపడుతున్నారు.


## విడుదలకు ముందే నేషనల్ అవార్డుపై చర్చ



తమ సినిమా గొప్పదనం గురించి.. అలాగే ఆర్టిస్టుల నటన గురించి విడుదలకు ముందు మాట్లాడుతూ.. అవార్డ్ విన్నింగ్ పెర్ఫామెన్స్ ఇచ్చారని.. తమ సినిమాకు నేషనల్ అవార్డు గ్యారెంటీ అని చిత్ర బృందాలు హైప్ ఇచ్చుకోవడం మామూలే. ఐతే ఒక చిత్ర బృందం కాకుండా బయటి వాళ్లు దాని గురించి ఇలా మాట్లాడుకోవడం అరుదే. వచ్చే శుక్రవారం విడుదల కాబోతున్న రష్మిక మందన్నా సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్' గురించి ఇప్పుడు ఇండస్ట్రీలో ఇలాంటి చర్చే జరుగుతోంది. దర్శకుడిగా తన తొలి చిత్రం 'చి ల సౌ'తో నేషనల్ అవార్డు సాధించిన రాహుల్ రవీంద్రన్.. మరోసారి అలాంటి మంచి సినిమానే తీశాడంటున్నారు. 'మన్మథుడు-2' అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకున్న రాహుల్.. ఈసారి పూర్తిగా తన పంథాలోనే 'ది గర్ల్ ఫ్రెండ్' తీశాడు. ఇటీవలే రిలీజైన ట్రైలర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచింది. మోడర్న్ రిలేషన్‌షిప్స్ మీద కాంప్లెక్స్ సబ్జెక్ట్ తీసుకుని.. హృద్యంగా ఈ సినిమాను రూపొందించినట్లున్నాడు రాహుల్. ఆల్రెడీ ఇండస్ట్రీలో కొందరు ప్రముఖులకు చిత్ర బృందం సినిమాను చూపించిందట. చూసిన వాళ్లందరూ గొప్ప సినిమా అని కొనియాడినట్లు సమాచారం. సెన్సార్ బోర్డు నుంచి కూడా సినిమాకు ప్రశంసలు దక్కాయట. విడుదల తర్వాత ఈ సినిమా కాన్సెప్ట్ చర్చనీయాంశం అవుతుందని అంటున్నారు. అలాగే రష్మిక పెర్ఫామెన్స్ కూడా వేరే లెవెల్లో ఉంటుందని.. సినిమాతో పాటు ఆమెకూ జాతీయ పురస్కారం దక్కే అవకాశాలున్నాయని ఇండస్ట్రీలో ఒక డిస్కషన్ నడుస్తోంది. రష్మికకు జోడీగా నటించిన దీక్షిత్ శెట్టి పెర్ఫామెన్స్ సైతం వేరే లెవెల్లో ఉంటుందని అంటున్నారు. ఐతే ఇదంతా సినిమాకు హైప్ తీసుకురావడానికి జరుగుతున్న డిస్కషనా.. లేక నిజంగానే సినిమాలో అంత కంటెంట్ ఉందా అన్నదీ చూడాలి. గీతా ఆర్ట్స్ సమర్పణలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి ఈ చిత్రాన్ని నిర్మించారు.

## 'ప్రేమంటే' రిలీజ్‌కి రెడీ

ప్రియ దర్శి, ఆనంది జంటగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ మూవీ 'ప్రేమంటే'. సుమ కనకాల ముఖ్య పాత్ర చేస్తున్నారు. నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్‌గా పరిచయం అవుతున్న ఈ చిత్రాన్ని పుస్కూర్ రామ్ మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మాణంలో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సమర్పిస్తోంది. దివంగత నారాయణ్ దాస్ నారంగ్‌కి ట్రిబ్యుట్‌గా నిలిచే ఈ చిత్రానికి ఆదిత్య మెరుగు సహ నిర్మాత. ఈ చిత్ర టీజర్‌ను ఆదివారం లాంచ్ చేశారు.



హీరో ప్రియ దర్శి మాట్లాడు తూ, 'టీజర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనం దంగా ఉంది. ఈ నెల 21 గుర్తుపెట్టుకోండి. డిస్ట్రిక్ యాప్‌లో ఒక టికెట్ కొని, ఒక టికెట్ ఉచితంగా పొం దండి' అని అన్నారు. 'థ్రిల్ కావాలనే అమ్మాయి, లైఫ్‌లో సెటిల్ అవ్వాలి అనుకునే అబ్బాయి కలిస్తే ఎంత ఫన్ ఉంటుందో ఈ సినిమాలో చూస్తారు' అని డైరెక్టర్ నవనీత్ శ్రీరామ్ చెప్పారు. నిర్మాత జాన్వి నారంగ్ మాట్లాడుతూ, 'ఒక బ్యూటీఫుల్ సినిమా తీసుకొస్తున్నాం. తప్పకుండా చూడండి. మీ అందరికీ నచ్చుతుంది' అని అన్నారు. 'ఇందులో నేను పోషించిన పాత్ర మిమ్మల్ని బాగా అలరిస్తుంది' అని సుమ కనకాల చెప్పారు.

## గుడ్ న్యూస్ చెప్పిన రామ్ పోతినేని

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. అద్భుతమైన ప్రమోషనల్ మెటీరియల్‌తో ఈ సినిమా భారీ బజ్‌ను సృష్టించింది. టైటిల్ గ్లింప్స్, పాటలు, టీజర్ ప్రతి ప్రమోషనల్ కంటెంట్ ఉత్సాహాన్ని పెంచింది. తాజాగా సినిమా షూటింగ్ మొత్తం పూర్తి చేసుకుంది. చివరి పాట చిత్రీకరణతో సినిమా నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా హీరో రామ్ ఒక స్పెషల్ నోట్ షేర్ చేశారు. "ఫైనల్లీ షూటింగ్ పూర్తయింది. నేను గర్వపడే సినిమా... మనమందరం గర్వపడే ప్రాజెక్ట్ ఇది. నా



కెరీర్‌లో ఈ అందమైన సినిమా ఇచ్చిన మహేష్‌కి ధన్యవాదాలు. నవంబర్ 28న 'ఆంధ్రా కింగ్ తాలూకా' మీ ముందుకు వస్తోంది" అని రాసుకొచ్చారు. ఈ విషయం తెలుసుకున్న రామ్ అభిమానులు సంతోషపడుతున్నారు. కాగా.. ఇప్పుడు సినిమా టీమ్ మొత్తం పోస్ట్ ప్రొడక్షన్ పనులు, ప్రమోషనల్ క్యాంపైన్‌పై ఫోకస్ చేస్తోంది. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఈ సినిమాలో సూపర్‌స్టార్‌గా కనిపించనున్నారు. రావు రమేశ్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## ఈ క్యారెక్టర్ ఇప్పటి వరకూ ఏ హీరో చేయలేదు



నవ దళపతి సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర'. ఈ సినిమాకు వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ మూవీని శివిన్ నారంగ్, అరు?ణ అగర్వాల్, ప్రేరణ అరోరా నిర్మించారు. ఈ చిత్రంలో శిల్పా శిరోద్కర్ కీలక పాత్ర పోషించారు. జటాధర నవంబర్ 7న హిందీ, తెలుగు భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా.. మూవీ మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఇందులో పాల్గొన్న సుధీర్ బాబు మాట్లాడుతూ.."కృష్ణ గారి అల్లుడు, మహేష్ బాబు గారి బావ. ఇది నేను గర్వంగా ప్రేమగా ఒప్పుకుంటున్నాను. నేను యాక్టర్ అవ్వాలనుకున్న మూమెంట్ తలుచుకుంటే భయమేస్తుంది. యాక్టర్ అవ్వాలని కోరికనే పర్మినెంట్‌గా చంపేయాలనుకున్నాను. ఎందుకంటే కోరిక ఎంత బలంగా ఉందో రెస్పాన్సిబిలిటీ కూడా అంతే ఉంది. యాక్టర్‌గా సక్సెస్ అవుతానా? ప్రేక్షకులు నన్ను యాక్సెప్ట్ చేస్తారా? ఇలా చాలా భయాలు ఉండేవి. కాకపోతే నేను మొండివాడిని. కృష్ణ గారి అల్లుడు, మహేష్ గారి బావగానే ప్రయత్నాలు మొదలు పెట్టాను. ఎంతోమంది నిర్మాతలను కలిసాను. అడిషన్స్ ఇచ్చాను. యాక్షన్ వీడియోలు పట్టుకుని ప్రతి ఆఫీస్‌కి తిరిగాను. నాకు దొరికింది ఒక ఎక్స్ట్రాగా ఒక కాఫీ మాత్రమే. కృష్ణానగర్ కష్టాలు తెలియకకోవచ్చు కానీ ఫిలింనగర్ బాధలు తెలుసు. తిండి లేకపోతే ఆ బాధ ఎలా ఉంటుందో నాకు తెలియదు గానీ, కళ్ళ ఎదురుగా తిండి ఉండి నిరాశతో ముద్ద దిగని ఆ బాధ ఎలా ఉంటుందో నాకు తెలుసు. బస్సులో నేను ట్రావెల్ చేయకపోవచ్చు. కానీ కారులో కూర్చుని ఏడవడం తెలుసు. ఇవన్నీ నేను సింపతి కోసం చెప్పట్లేదు. అలా అయితే నా మొదటి సినిమా అప్పుడే చెప్పేవాడిని. ఇప్పుడు నాకు సింపతీ అవసరం లేదు. ప్రేమ గౌరవం చాలు. మీరందరూ మహేష్ బాబు గారిపై ప్రేమతోనే వచ్చారు. అందరికీ థాంక్యూ సో మచ్. కానీ ఇందులో ఎవరో ఒకరు ఏదో మూలన నాకోసం వచ్చి ఉంటారు. నా కోసం చప్పట్లు కొట్టి ఉంటారు. నాకు మనసుకు తెలుస్తుంది. ఎవరో ఒకరు నా కోసమైతే వచ్చారు. ఇప్పటివరకు తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఇలాంటి క్యారెక్టర్ ఏ హీరో చేయలేదు. ఘోస్ట్ హంటర్ క్యారెక్టర్ లో కనిపిస్తాను. ఈ సినిమా దెయ్యాలు దేవుడు ఉన్నాయని నమ్మేవారికి, లేవని నమ్మేవారికి ఇద్దరికీ సమానంగా నచ్చుతుంది. ప్రతి దానికి ఒక సైంటిఫిక్ రీజన్ తో చెప్పడం జరిగింది. నవంబర్ 7న అందరూ రెడీ అయిపోండి" అని అన్నారు.

# అన్నవరం బ్రిడ్జిని తక్షణమే నిర్మించాలి అని స్థానిక ప్రజలు ధర్నా.

- మండల ప్రజల ఇబ్బందులు పట్టించుకోని ప్రభుత్వం
- ఉన్నతాధికారులు వచ్చేవరకు వెనకకు వెళ్లే ప్రసక్తే లేదని
- 10వ తేదీన పనులు ప్రారంభిస్తాం తాత్కాలిక రహదారి మార్గం కల్పిస్తామని జిల్లా కలెక్టర్ హామీతో ధర్నా ముగించిన ప్రజలులి
- పనులు ప్రారంభించక పోతే 11వ తేదీన మరల ధర్నా చేస్తాం.



వి ఆర్ పురం,నవంబర్ 3 (వుదయం ప్రతినిధి):వి ఆర్ పురం మండలంలో అన్నవరం బ్రిడ్జి నిర్మాణం సమస్య పై అధికారుల హామీలు అమలు కాక విసిగి వేసారిన మండల ప్రజలు రాజకీయాలకు అతీతంగా సోమవారం నాడు ఉదయం 10 గంటలకు అన్నవరం బ్రిడ్జి వద్ద ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు ఆందోళనలో పాల్గొన్నారు.ధర్నా కార్యక్రమం జరుగుతున్న విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎస్సై సంతోష్ కుమార్ తన సిబ్బందితో హుటాహుటిన వచ్చి ఆందోళనకారులకు నచ్చజెప్పి ధర్నా విరమింప చేసే ప్రయత్నం చేసినప్పటికీ ప్రజలు ఉన్నతాధికారులు వచ్చి హామీ ఇచ్చేవరకు ఆందోళన విరమించే ప్రసక్తే లేదని భీష్మించుకొని కూర్చున్నారు. వెంటనే స్థానిక ఎమ్మార్వో సరస్వతి వచ్చి మీ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తామని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.అయినా ప్రజలు ఉన్నతాధికారులు వచ్చేవరకు వెనకకు వెళ్లే ప్రసక్తే లేదని , ఎంతో కాలం నుండి బ్రిడ్జి లేకపోవడం వలన నానా ఇబ్బందులు పడుతున్నామని , కనీసం బస్సు సౌకర్యం కూడా లేదని దూరాభారంలో చదువుకుంటున్న పిల్లలు పరిస్థితి చాలా ఇబ్బందిగా ఉందని అలానే గర్భిణీలు మరియు వైద్యం కోసం బయట ప్రాంతాలకు వెళ్లే రోగులు వాగు పడితే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుపగా వెంటనే ఐటిడి పిఓ కి సమాచారం అందించి వారిని కూడా రప్పించి సర్ది చెప్పే ప్రయత్నం చేశారు.అయినా సరే జిల్లా అధికారులు స్పష్టమైన హామీ ఇస్తేనే తప్ప మేము ఆందోళన విరమించమని చెప్పగా స్పందించిన సదరు అధికారులు ప్రాజెక్ట్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ వారికి ఇట్టి సమస్య తీవ్రతను తెలియజేసి స్పష్టమైన హామీ ఇప్పించడం జరిగింది. ఈనెల 10వ తేదీన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు మరియు డైవర్షన్ దారి పనులను ప్రారంభిస్తామని దయచేసి మా మాట విని ఆందోళన విరమించమని చెప్పడం జరిగింది.సదరు ప్రజలు కలెక్టర్ హామీతో,అధికారులు చెప్పినటువంటి విషయాన్ని అంగీకరించి 10వ తేదీన పనులు ప్రారంభించక పోతే 11వ తేదీన మరల మండల వ్యాప్తంగా తీవ్ర ఉద్యమం చేస్తామని చెప్పి సాయంత్రం మూడు గంటల సమయంలోఆందోళన విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ మండల కార్యదర్శి,శ్రీరామగిరి సర్పంచ్ పులి.సంతోష్ కుమార్,మండల ఎంపీపీ కారం లక్ష్మి, సర్పంచులు పూనేమ్ సరోజిని, కారం బుచ్చమ్మ, సవలం మారయ్య, పిట్టా రామారావు, ఎంపీటీసీలు పూణెం ప్రదీప్ కుమార్ ,బంధం విజయలక్ష్మి, ఉప సర్పంచ్ పాయం లక్ష్మణరావు, మాజీ ఎంపీపీ సున్నం నాగమ్మ, సీపీఎం జిల్లానాయకులు సున్నం..రాజులు, సోయం చినబాబు, పంకు సత్తిబాబు, పొడియం శ్రీరామమూర్తి, వడ్లది రమేష్, కమ్మచిచ్చు సత్తిబాబు, కారం సుందరయ్య, కారం సత్తిబాబు గుండుపూడి లక్ష్మణరావు, కుంజా కన్నయ్య, మల్లయ్య, నాయకులు బంధం రాజు,మడకం కన్నారావు, మొట్టం.రమేష్ , గుజ్జ,రాజేశ్వరి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అండి మేని. లీలా ప్రసాద్,నాయకులు కుంజ.రమేష్ నిరుద్యోగ సంఘం నుండి బీరబోయిన గౌతమ్ కుమార్,గొర్రె నితిన్,కురసం ఆదిత్య, పూనేమ్ కిరణ్, గొర్రె రాజు, చిక్కాల రామారావు,చిక్కాల.పద్మారావు, పండ వెంకటేశ్వర్లు, చింటూ, గొర్రె వెంకటేశ్వర్లు ,పాండు, ఐద్వా కార్యదర్శి సోడి రమాదేవి, కారం. చిన్నక్క, సాయిలక్ష్మి, శాంతకుమారి,తదితరులుపాల్గొనారు.

# బాధిత కుటుంబానికి మేమున్నామని భరోసానిస్తూ పదివేల రూపాయలు వితరణ

వి. ఆర్. పురం.నవంబర్ 3 (వుదయం ప్రతినిధి)అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని రాజుపేట కాలనీ గ్రామానికి చెందిన గంపల రఘు కుమార్ ఇటీవల ప్రమాదానికి గురై అకాల మరణం చెందటం పాఠకులకు విధితమే. మృతుని స్నేహితులు (క్లాస్మేట్స్) రఘు కుమార్ తండ్రి అయిన వెంకటేశ్వర్లు దుఃఖంలో ఉన్నాడని మేమున్నాము అని భరోసానిస్తూ పదివేల



రూపాయలు సోమవారం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రాంబాబు కడుపు రాజు బావి చంద్రశేఖర్ ఎస్కే రహీం సిహెచ్ రోషారావు పాయం రాజారావు బి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మాల కొండ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ.

ఆత్మకూర్ రూరల్ చేజర్ల మండలం నవంబర్ 3 (వుదయం ప్రతినిధి) మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేజర్ల వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు బోయెల్ల మాలకొండ రెడ్డి ఆధ్వర్యంలో మరియు ఎక్స్ ఏఎంసీ వైస్ చైర్మన్ గోతం వెంకటసుబ్బయ్య యాదవ్. ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మన ప్రియతమ నాయకులు ఆత్మకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గారి



ఆదేశానుసారం చెజర్ల మండలం కోటితీర్థం గ్రామంలో మండల కన్వీనర్ బోయిళ్ల మాల కొండ రెడ్డి, గోతం వెంకట సుబ్బయ్య యాదవ్ ఆద్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది.. ఈ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని.. వెంటనే కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణను ఆపి తమ లాంటి పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు వైద్య విద్యను దగ్గర చేయాలని కొరారు. ఈ కార్యక్రమంలో కోటి తీర్థం వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు .

# తప్పు చేయకపోయినా శిక్షా. మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి.



ఆత్మకూరు ,నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): తప్పు చేసినట్లు సాక్షాలు లేకపోయినా తప్పు చేశాడంటూ అరెస్ట్ చేయడం మంచి పద్ధతి కాదని ఆత్మకూరులో పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి మాజీ మంత్రి జోగి రమేష్ అక్రమ అరెస్ట్ పై మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి పొరపాటు చేసినా సరిదిద్దుకునే తత్వముందని, సరిదిద్దుకుని 2029లో సరైన పాఠం చెబుతారని తెలిపారు. ఆయన పక్కన ఉండే వాళ్లు ఆయన క్షేమం కోరేవారై అయి ఉండాలని, ఆయనకు భజన చేసే వాళ్లు కారని అన్నారు. ఆయన క్షేమం కోరేవాళ్లు ప్రజాక్షేమం కోరేవాళ్లని, ఏమైనా పొరపాట్లు జరిగి ఉంటే ఆయన క్షేమం కోరి చెప్పగలిగిన మేధావులు ఉన్నారని అన్నారు. నిజాయితీతో నడుచుకోవాలని, అక్రమ, స్వార్థ్య ప్రయోజనాలకు జగన్మోహన్ రెడ్డి పక్కన ఉండనవసరం లేదన్నారు. పొరపాటును సరిదిద్దుకోవాలంటే సంకల్పబలం ఉండాలని అన్నారు. భజన మానుకుని పొరపాట్లను సరిదిద్దే వాళ్లు తప్పులు, బూతులు మాట్లాడేవాళ్ల నుంచి జగన్మోహన్ రెడ్డి క్షేమం కోరేవాళ్లు కావాలన్నారు. తన తనయుడు మేకపాటి గౌతమ్ రెడ్డి ఉంటే జగన్ మోహన్ రెడ్డికి ఎంతో ఉపయోగపడే వారని, మంచి చేయడానికి ఎంతో కృషి చేసేవాడని, ఆయన లేకపోవడం తీరని లోటు అని అన్నారు. ప్రభుత్వం ఆక్రమాలను దాచి పెడుతూ అక్రమ కేసులపై తీసుకుంటున్న శ్రద్ధ వల్ల కూటమి ప్రభుత్వానికే నష్టమన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజాక్షేమం కోసం జగన్ మోహన్ రెడ్డి చేసే కృషిని ప్రజలు ఆదరిస్తారన్నారు.

# బాలికలకు శిక్షణ.. ఆత్మరక్షణ



బాలికలు తమను తాము రక్షించుకోవడానికి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి శక్తిమంతులమనే భావన కలుగజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో 'రాణి లక్ష్మీబాయి ఆత్మరక్ష- స్వీయ రక్షణ శిక్షణ'కు సోమవారం నుంచి శ్రీకారం చుట్టనుంది. ఇందులో భాగంగా జిల్లాలోని 17 మండలాల్లో 162 పాఠశాలల్లో ఈ శిక్షణ కార్యక్రమాలను రెండు నెలలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి సమగ్ర శిక్షా పథకం అధికారులు ఆయా పాఠశాలల్లో ఏర్పాట్లు చేశారు.నిపుణులైన శిక్షకుల నియామకంబాలికలపై దాడులు, అఘాయిత్యాలు జరుగుతున్నాయి. ఇలాంటి వాటిని ఎదుర్కొని స్వీయరక్షణ పొందాలని జిల్లాలోని అన్ని పాఠశాలలకు నిపుణులైన శిక్షకులను నియమించింది. వీరు ఆరు నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్థినులకు స్వీయ రక్షణ పద్ధతులు, అత్యవసర సమయాల్లో ప్రతి స్పందించేలా శిక్షణ ఇవ్వనున్నారు. ఒక్కో పిరియడ్ 90 నిమిషాలు చొప్పున 60 రోజుల్లో 20 శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇది కేవలం బాలికలకే పరిమితం కాకుండా పాఠశాలల్లో విధులు నిర్వహించే వ్యాయామ ఉపాధ్యాయినులకు ఈ నైపుణ్యాలపై అవగాహన కల్పిస్తారు. వీరు నేర్చుకొని తరువాత వీటిని విద్యార్థినులతో చేయించాలి.వ్యక్తిత్వ వికాసానికి దోహదంబాలికల స్వీయ రక్షణ కార్యక్రమం వారిలో ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం పెంపొందించడానికి దోహదపడుతుంది. జీవితంలో ఏదైనా సమస్య వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవడానికి తోడ్పడుతుంది. తమను తాము రక్షించుకోగలమనే సురక్షిత భావన కలుగుతుంది. వీటివల్ల సానుకూల దృక్పథంతో ఉంటారు. ఈ శిక్షణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకారం అందించాలి.

# భారత క్రికెట్ మహిళా జట్టుకు అభినందనలు : మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి




ఆత్మకూరు నవంబర్ 3 (వుదయం ప్రతినిధి) భారత క్రికెట్ మహిళా జట్టు విశ్వావిజేతగా నిలవడం చాలా ఆనందంగా ఉంది. హార్మాన్ ప్రీత్ బృందానికి నా అభినందనలు.మీరు మైదానంలో చూపిన స్ఫూర్తి దాయకమైన ఆట భవిష్యత్తులో దేశం నుండి మరింత మంది మహిళా క్రీడాకారులు వచ్చేందుకు బాటగా నిలిచింది.భారతీయులందరు గర్వించేలా ఉమేన్ ఇన్ బ్లూ చేసారు. ప్రతి ఒక్కరికి ఇది స్ఫూర్తిని ఇస్తుంది.

# చేజర్లలోవరి పంటపై రైతులకు అవగాహన సదస్సు.



ఆత్మకూరు రూరల్ చేజర్ల మండలం నవంబర్ 3 (వుదయం ప్రతినిధి):ఈ రోజు చేజెర్ల రైతు సేవ కేంద్రంలో రైతులకు వరి పంటకు ఎరువుల యాజమాన్యం పద్ధతుల గురించి మీటింగ్ నిర్వహించడం జరిగింది.జిల్లా ట్రైనింగ్ కేంద్రం నుంచి అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీ చక్రవర్తి గారు, చేజెర్ల మండలం అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీ మతి హిమ బిందు గారు , గ్రామ సహాయ వ్యవసాయ అసిస్టెంట్ మేఘన ,అందరూ పాల్గొనడం జరిగింది.

# మీ టీవీ పనిచేయడం లేదా.. బాగుచేస్తాం'.. అంటూ చోరీ!



తాళ్లపూడి: 'మీ టీవీ పనిచేయడం లేదని ఫిర్యాదు వచ్చింది. దానిని బాగుచేయడానికి వచ్చాం.. ' అంటూ ముగ్గురు వ్యక్తులు ఓ వృద్ధురాలి మెడలోని మంగళసూత్రాలు చోరీ చేశారు. అయితే, వారు పారిపోయిన మార్గంలో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా చోరీ చేసిన నిందితులను సోమవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై టి. రామకృష్ణ, ట్రైనీ ఎస్సై టి. ఆదిత్య శ్రీనివాసు తెలిపిన వివరాల ప్రకారం.. తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామంలో 70ఏళ్ల గన్నిన నర్సమాంబ, ఆమె భర్త కేశవరావు నివాసం ఉంటున్నారు. ఆమె భర్త ఓ పని నిమిత్తం బయటకు వెళ్లడంతో నర్సమాంబ ఇంట్లో ఒంటరిగా ఉంది. గత నెల 8న రాజమహేంద్రవరం నగరానికి చెందిన షేక్ సుభానీజాని, వడ్డి శరణ్‌రాజు, బొమ్మూరుకు చెందిన దేశగిరి గంగరాజు ఒంటరిగా ఉంటున్న నర్సమాంబ వద్దకు వచ్చారు. 'మీ టీవీ రావడం లేదని ఫిర్యాదు వచ్చింది...' అంటూ ఆమెకు చెప్పారు. అందుకు ఆమె టీవీ బాగానే వస్తుందని చెప్పడంతో చేసేదేమీ లేక వెళ్లిపోయారు. రెండో సారి మళ్లీ వచ్చి.. 'మీ కేబుల్ వైరులో తేడా ఉంది...' అని అన్నారు. లేదు బాగానే ఉందని వారికి ఆమె బదులిచ్చింది.అయితే టీవీ పక్కన నిలబడితే ఫొటో తీసుకుంటామని.. అది తమ కంపెనీ నిర్వాహకులకు చూపిస్తామని వారిలో ఇద్దరు అనడంతో ఆమె సరే అంది. టీవీ వద్ద నిలబడగానే వారిలో ఒకరు ఫొటో తీస్తుండగా.. మరొకరు ఆమె దగ్గరకు వచ్చి అరిస్తే చంపేస్తామని బెదిరించి ఆమె మెడలో ఉన్న సుమారు రూ.3.80 లక్షలు విలువచేసే బంగారు పుస్తెలతాడును లాక్కుని.. అప్పటికే బయట ద్విచక్రవాహనంపై సిద్ధంగా ఉన్న మూడో వ్యక్తితో కలిసి పరారయ్యారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ద్విచక్ర వాహనంపై ఆ ముగ్గురు నిందితులు తాళ్లపూడి నుంచి గోపాలపురం, కొవ్వూరు మండలాల మీదుగా రాజమహేంద్రవరానికి చేరుకున్నారు. వారు వెళ్లే మార్గంలో సుమారు 120 సీసీ కెమెరాలను పరిశీలించి వారు వెళ్లిన మార్గాన్ని పోలీసులు పసిగట్టారు. ముగ్గురు నిందితులను సోమవారం బల్లిపాడు గోదావరి ర్యాంపు వద్ద అదుపులోకి తీసుకుని, చోరీ చేసిన సొత్తు, చోరీకి ఉపయోగించిన చక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. నిందితుల్లో ఒకరైన గంగరాజుపై బొమ్మూరులో పాత చోరీ కేసు ఉందన్నారు. వారిని కొవ్వూరు కోర్టుకు తరలించామని వెల్లడించారు.

# చిన్నారుల బడి.. నైపుణ్యాల జడి

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పిల్లల్లో విద్యా నైపుణ్యాలు, సామాజిక, భావోద్వేగ, అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ 'జాదుయి పిటారా(మాయా పెట్టె)' కిట్ల కార్యక్రమాన్ని ప్రారంభించింది. పిల్లలు సరదాగా అభ్యసించేందుకు, ప్రోత్సహించేందుకు రూపొందించిన ఒక ఆట ఆధారిత అభ్యాస సామగ్రి ఇది. ఈ పెట్టెలో 62 రకాల వస్తువులు ఉంటాయి. ఎన్‌సీఈఆర్టీ, రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అందిస్తోంది. విద్యావిధానం అనుసరించి..ప్రాథమిక దశలోని పిల్లలకు ఆటల ద్వారా అభ్యసనను అందించడం కార్యక్రమ లక్ష్యం. పజిల్స్, పలు రకాల ఆట వస్తువులు, తోలుబొమ్మలు, పోస్టర్లు, ఫ్లాష్ కార్డులు, కథల పుస్తకాలు, వర్క్ షీట్లు, ప్లేబుక్ తదితరాలు ఉంటాయి. కొత్త జాతీయ విద్యావిధానం ప్రకారం అభ్యాస సామగ్రిని రూపొందించారు. ప్రాథమిక పాఠశాలలకు మంజూరుకర్నూలు జిల్లాలో వెయ్యికి పైగా ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. నంద్యాల జిల్లాలో 928 ప్రాథమిక పాఠశాలలు ఉండగా.. అందులో బాలురు 19,698 మంది, బాలికలు 22,670 మంది కాగా మొత్తం మీద 42,368 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. ఎక్కువ హాజరున్న ప్రాథమిక పాఠశాలలకు విద్యా సాధనాలను అందించింది. నంద్యాల జిల్లాలో 575 ప్రాథమిక పాఠశాలలకు రూ.54.50 లక్షల విలువ చేసే కిట్లు వచ్చినట్లు విద్యాధికారులు పేర్కొన్నారు. వాటిని 29 మండలాల్లోని ప్రాథమిక పాఠశాలలకు ఇటీవల డీఈవో జనార్దన్‌రెడ్డి అందజేశారు.

ప్రయోజనం ఇలా..ఇది పిల్లల్లో జ్ఞాపకశక్తి, భాషాభివృద్ధి, సంఖ్యా నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ఉపకరిస్తుంది. అభ్యాస, బోధనా వాతావరణాన్ని సుసంపన్నం చేసేందుకు, విద్యార్థి కేంద్రీకృత, ఆనందదాయకంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేసింది. పిల్లల ఆసక్తికర అభ్యాసానికి అనుగుణంగా ఉండేలా బొమ్మలు, పజిల్స్ ఉపయోగపడతాయి. కథలు చెప్పడం ద్వారా పిల్లల ఊహాశక్తిని, భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు తోలుబొమ్మలు, కథల పుస్తకాలు దోహదం చేస్తాయి. ఫ్లాష్‌కార్డులు గుర్తింపునకు, నామకరణం వంటి ప్రాథమిక భావనలను నేర్పించడంలో సాయపడతాయి. పోస్టర్లు, వర్క్‌షీట్లు వివిధ అభ్యాస కార్యకలాపాలకు ఉపయోగపడతాయి.

# పారిశ్రామికవేత్తలకు 100 శాతం రైతు ఇవ్వాలి



కర్నూలు నవంబర్ 3 వుదయం ప్రతినిధి): కర్నూల్ జిల్లా పరిశ్రమల కేంద్రం నుంచి చిన్న పరిశ్రమల లబ్ధిదారులు పెద్ద ఎత్తున జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ గా వచ్చి కలెక్టరేట్ గేట్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు దీనికి అధ్యక్షతన పి దస్తగిరి వహించగా లబ్ధిదారులు సుబ్బరాయుడు త్రిమూర్తులు మౌలాలి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు 100% రాయితీ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దీపావళి రోజున ప్రకటించిన చిన్న పరిశ్రమల పారిశ్రామికవేత్తలకు సబ్సిడీ విడుదల చేస్తామని చెప్పిన మాట ఏ మాత్రం నిలబెట్టుకోకుండా బడా పారిశ్రామికవేత్తలకు 100% రాయితీ ఇస్తూ చిన్న పారిశ్రామిక లబ్ధిదారులకు 20 శాతం మాత్రమే తమ బ్యాంకు అకౌంట్లో వేస్తున్నారు దానిలో ఇంకా కొందరికి పూర్తిగా 20% కూడా లబ్ధిదారులకు పడకపోవడంతో లబ్ధిదారుల జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేసి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు సంఘీభావం తెలిపి వారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకపోవడం చాలా బాధాకర విషయం అన్నారు ఎన్నికల్లో ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తగా తయారు చేసే బాధ్యత నాది అని గొప్పలు తప్ప చేసింది ఏమీ లేదని వారు ఆవేదన వ్యక్తం తెలియజేశారు. చాలామంది లబ్ధిదారులు ఫోర్ వీలర్స్, బస్సులు, జెసిబి లు తీసుకొని బ్యాంకులలో రైతులు వేయకపోవడంతో చాలామంది బ్యాంకులో కట్టలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం తెలియజేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి 100% రాయితీ కల్పించి ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్,నాగరాజురామకృష్ణ,చెన్నకేశవులు దాసరి రాజేష్,శివ మాధవుడు, లింగం సురేష్, నల్లమల జనార్ధన్,హరి కృష్ణ . పి నాగ తిమ్మయ్య ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీయూలో విద్యార్థినులపై ప్రొఫెసర్ వేధింపులు.. విద్యార్థి సంఘాల ఆందోళన

తిరుపతి (ఎస్వీయూ): శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో విద్యార్థినులపై ప్రొఫెసర్ వేధింపుల ఘటన కలకలం రేపింది. సైకాలజీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ విశ్వనాథ రెడ్డి విద్యార్థినుల్ని వేధిస్తున్నారని, సీనియర్ విద్యార్థులతో ర్యాగింగ్ చేయిస్తున్నట్లు నలుగురు విద్యార్థినులు రిజిస్ట్రార్ భూపతి నాయుడుకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని గుట్టుచప్పుడు కాకుండా పరిష్కరించేందుకు మహిళా హాస్టల్ వార్డెన్లను పిలిపించి రాజీ ప్రయత్నం చేస్తున్నట్లు ప్రచారం జరగడంతో విద్యార్థి సంఘాల నేతలు రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకొని ఆందోళనకు దిగారు.రెక్టార్ అప్పారావు బాధిత విద్యార్థినుల్ని తన ఛాంబర్‌కు పిలిపించి ప్రొఫెసర్ విశ్వనాథ రెడ్డితో రాజీ చేయించేందుకు ప్రయత్నించారన్న సమాచారంపై విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెక్టార్ ఛాంబర్ తలుపులు పగులగొట్టి లోపలికి దూసుకెళ్లారు. అనంతరం రిజిస్ట్రార్, రెక్టార్‌లు విద్యార్థి సంఘాల నేతలతో సమావేశమై చర్చించారు. సీనియర్ విద్యార్థులను సస్పెండ్ చేస్తూ తక్షణ చర్యలు చేపట్టారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య నరసింగరావు దిల్లీలో ఉన్నందున రిజిస్ట్రార్ ఆయనతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రొఫెసర్‌పై విచారణ కమిటీ ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై ఎస్పీకి సైతం ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. వీసీ బుధవారం తిరిగి వచ్చిన తర్వాత కమిటీ ఏర్పాటు చేసి ప్రొఫెసర్ విశ్వనాథ రెడ్డిని సస్పెండ్ చేస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థి సంఘాలు ఆందోళనను విరమించాయి.

# ఎంపీటీసీ నిధులతో 100 మీటర్ల సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన

వి ఆర్ పురం,నవంబర్ 3 వుదయం ప్రతినిధి): కూనవరం పంచాయతీలో టేకులబోరు గ్రామంలో 11వ వార్డులో ఎంపీటీసీ నిధులతో సుమారు 100 మీటర్ల సిసి రోడ్ నిర్మాణానికి స్థానిక జనసేన పార్టీ ఎంపీటీసీ బండారు.సాంబశివరావు,సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ ల ఆధ్వర్యంలో 2లక్షలా రూపాయల వ్యాయంతో ఈ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వం వచ్చినప్పటినుండి మరి ముఖ్యంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ నుండి నిధులకు అభివృద్ధికి కొరత లేకుండా చేస్తున్నారని మరి ముఖ్యంగా గత ప్రభుత్వంలో చూడని విదంగా గ్రామాల లోని వీధులకు పారిశుద్ధ్య మొదలుకొని రోడ్డు నిర్మాణాల వరకు జట్ స్పీడ్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని పల్లెలో ప్రజలంతా కూటమి ప్రభుత్వానికి పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని అన్నారు.

## నిండు ప్రాణాన్ని కాపాడి మానవత్వం చాటుకున్న మత్స్యకారులు



అవనిగడ్డ నవంబర్ 03 (వుదయం ప్రతినిధి):దక్షిణ చిరువోలులంక గ్రామంలో కృష్ణానది లో పుష్కర ఘాట్ వద్ద స్నానానికి వెళ్లి అకస్మాత్తుగా పడిపోయిన రామచంద్రాపురం గ్రామస్థుడు బచ్చు మురళి (ఖాని) ని కాపాడిన వడుగువారిపాలెంకు చెందిన మత్స్యకారులు..చెరువులు దగ్గర కాపలా ఉండే వెంకన్న రేవు మధ్యలో మనిషి కనపడగానే వెనువెంటనే అక్కడ దగ్గరలో ఉన్న వడుగువారిపాలెం గ్రామస్తులకు రేవులో మనిషి వెళ్లిపోతున్నాడు బ్రతికే ఉన్నాడు అనే సమాచారం ఇచ్చారు.. వెంటనే స్పందించిన మత్స్యకారులు రెండు బృందాలుగా ఏర్పడి పడవ సహాయంతో అతన్ని వి.కొత్తపాలెం దగ్గరలో పడవలో ఎక్కించుకుని దక్షిణ చిరువోలులంక పుష్కర ఘాట్ దగ్గర వారి బంధువులకు అప్పగించారు...ఎలాంటి ప్రమాదం జరగకుండా సరైన సమయంలో స్పందించిన మత్స్యకారులను పలువురు అభినందించారు.. ఈ కార్యక్రమంలో కొక్కిలిగడ్డ సుత్తులబాబు, మోపిదేవి ప్రశాంత్, నడకుడిటి నరేంద్ర, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు రోడ్డు భూమి పూజ

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి



ప్రొద్దుటూరు, నవంబర్ 03, (వుదయం ప్రతినిధి) స్థానిక ప్రొద్దుటూరు పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డ్ నందు ఐడల్ స్కూల్ వద్ద 35 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చేశారు. అంతేకాకుండారాయల్ ఫంక్షన్ హాల్ వద్ద 30 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు పనులను ప్రారంభించి రోడ్డు పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి ,మాజీ మున్సిపల్ ఛైర్మన్ వివిఎస్ ముక్తియార్, మున్నా,మున్సిపల్ డియి రాజేష్ ,రాయల్ గౌస్, అన్వర్,ఖలీల్,జనసేన జిలాన్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సంక్షేమం, సమర్థతలకు చిరునామా చంద్రబాబు

### టీడీపీ యువ గద్దె క్రాంతి కుమార్



విజయవాడ నవంబర్ 3 (వుదయం ప్రతినిధి) :సంక్షేమ పథకాలు అందించడంలో, మరియు విపత్తులను ఎదుర్కోవడంలో సామర్థ్యం గల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని టిడిపి నాయకులు గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు.సోమవారం ఉదయం 21వ డివిజన్ కృష్ణలంక శంకర్ మఠం వద్ద స్వయం ఉపాధి నిమిత్తం టిడిపి నాయకులు చెంబేటి కృష్ణ బాబు రూ.15 వేలుతో తయారు చేయించిన తోపుడు బండిని గద్దె క్రాంతికుమార్ ప్రారంభించి ఆకురాతి శ్రీనివాసరావుకు అందజేశారు.ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పెట్టింది పేరు చంద్రబాబు అని ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ రూ. 4 వేలు చేసి ఒకటో తారీకునే ఇంటి వద్దకే పెన్షన్ అందిస్తున్నారన్నారు. ఇలా అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఎటువంటి ప్రకృతి విపత్కర పరిస్థితులు వచ్చినా రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి వరదల నుండి విపత్కర పరిస్థితి నుండి ప్రజలను రక్షించడంలో చంద్రబాబువరదల నుండి విపత్కర పరిస్థితి నుండి ప్రజలను రక్షించడంలో చంద్రబాబు సమర్ధుడు అన్నారు. కృష్ణబాబు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్ఫూర్తితో తన సొంత నిధులతో మరొకరికి ఉపాధి కల్పించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో గొరిపర్తి నామేశ్వరావు, కొవ్వూరి కిరణ్, కేశనం బావున్నారాయణ, వేముల దుర్గారావు, అనీల్, పగడాల వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోతుగూడెంలో సెక్యూరిటీ సిబ్బంది ర్యాలీ

### విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా సెక్యూరిటీ సిబ్బంది ర్యాలీ

మోతుగూడెం, నవంబర్ 2(వుదయం ప్రతినిధి): అల్లూరి జిల్లా దిగువ సీలేరు జల విద్యుత్ కేంద్రం పరిధిలోని మోతుగూడెం గ్రామంలో కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సి వి సి) ఆదేశాల మేరకు ఏపీ జెన్కో సెక్యూరిటీ విభాగం ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా ముగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆదివారం నాడు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు, గ్రామ ప్రధాన వీధుల్లో అవినీతిని అంతం చేద్దాం అని నినాదాలు చేస్తూ కరపత్రాలను పట్టుకొని ర్యాలీ నిర్వహించారు, అనంతరం సెక్యూరిటీ సిబ్బందితో సెక్యూరిటీ ఇంచార్జ్ టేకి ప్రసాద్ బాబు సత్యాన్నిష్ట ప్రతిజ్ఞ (ఇంటిగ్రిటీ ప్లెడ్జ్) చేయించారు, విజిలెన్స్ (నిఘా లేదా అప్రమత్తత) అనేది కేవలం ప్రభుత్వ సంస్థల లేదా విజిలెన్స్ అధికారుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు మరియు ప్రతి సంస్థ అవినీతిని అరికట్టడంలో క్రియాశీలక పాత్ర పోషించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## వెనుకబడిన కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి 20వేల కోట్ల నిధులు కేటాయించాలి.

### జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఏఐవైఎఫ్




కర్నూలు నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): అత్యంత వెనుకబడిన కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి 20వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించి, జిల్లాలో పెండింగ్లో ఉన్న వేదవతి గుండ్రేవులఆర్ డి ఎస్ కుడి కాలువ ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ జిల్లా వ్యాప్త ఆందోళనలో భాగంగా కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బి నాగరాజు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇ. శ్రీరాములు,కె. శ్రీనివాసులు మాట్లాడుతూ ఒకప్పటి ఆంధ్ర రాష్ట్ర రాజధాని ప్రస్తుతం పాలకుల నిర్లక్ష్యం వల్ల దేశంలోనే అత్యధిక వెనుకబడిన జిల్లాగా ప్రభుత్వ లెక్కలు చెప్తా ఉన్నప్పటికీ జిల్లా సమగ్ర అభివృద్ధి గురించి పాలకులు పట్టించుకోకపోవడం శోచనీయం అన్నారు ఎన్నికలకు ముందు రాజకీయ నాయకులకి సాగునీటి ప్రాజెక్టులు గుర్తొస్తాయి తప్ప అధికారం చేపట్టినాక మర్చిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో వైసీపీ ప్రభుత్వం హాయంలో వేదవతి ప్రాజెక్టు కోసం పనులు ప్రారంభించినప్పటికీ గత ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ప్రాజెక్టు పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వేదవతి గుండ్రేవుల ఆర్డీఎస్ కుడి కాలువ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి 17 నెలలు గడుస్తా ఉన్న ఇప్పటివరకు ప్రాజెక్టుల గురించి పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు జిల్లాలో ఉన్న ప్రజాప్రతినిధులు ప్రాజెక్టులు అడ్డం పెట్టుకొని అధికారుల పార్టీలోకి మారడానికి, అధికారం చేపట్టడానికి ఉపయోగపడుతుంది తప్ప వాటిని పూర్తి చేయడంలో చిత్తశుద్ధి లేదన్నారు, రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసినప్పటికీ కర్నూలు జిల్లాలో వర్షపు నీటిని ఒడిసి పట్టి సాగునీటికి ఉపయోగించుకోవడానికి సరైన ప్రాజెక్టు లేక ఇప్పటికే జిల్లా పశ్చిమ ప్రాంతంలో వలసలు ప్రారంభమయ్యాయని కావున పాలకులు ముద్రునిద్ర విడనాడి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడంతో పాటు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల ప్రకారం పత్తికొండలో పూర్తిస్థాయిలో టమోటా జ్యూస్ పరిశ్రమను ఏర్పాటు చేయాలని, ఎమ్మిగనూరులో టెక్స్ టైల్స్ పరిశ్రమను, ఆలూరులో జింకల పార్కును, ఆదోనిలో మూతబడిన పరిశ్రమలను తెరిపించాలని, ఓర్వకల్లు పారిశ్రామిక హబ్ లో ఏర్పాటయ్యే నూతన పరిశ్రమలలో స్థానిక యువతకే 75 శాతం ఉద్యోగ అవకాశాలు ఇచ్చే జీవో విడుదల తేవాలని ఏఐవైఎఫ్ గా డిమాండ్ అదేవిధంగా కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి 20వేల కోట్లు నిధులు కేటాయించి నూతన పరిశ్రమలు ప్రారంభించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారి డిమాండ్ చేశారు అలాకాకుండా పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధి ఏఐవైఎఫ్ గా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు శ్రీకాంత్, చంటి, అఖిల్, కృష్ణ, సురేంద్ర యాదవ్, రసూల్, నాగేశ్వరరావు, ప్రభాకర్, కాసిం, వీరయ్య, రాజ్ కుమార్, గౌస్ ప్రశాంత్, అంజి , శివ తదితరులు పాల్గొన్నారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...


### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ .



కర్నూలు నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 97 ఫిర్యాదులు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 97 ఫిర్యాదులు వచ్చాయి.వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1) కర్నూలు , మిలిటరి కాలనీ దగ్గర ఉన్న కరెంట్ సబ్ స్టేషన్ ఆఫీసులో కరెంట్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి నంద్యాలకు చెందిన దుర్గప్రసాద్ డబ్బులు తీసుకొని మోసం చేశాడని , నాకు ఇవ్వాల్సిన రూ. 1 లక్ష 80 వేలు ఇవ్వకుండా మోసం చేస్తున్నాడని కర్నూలు మండలం , నూతన పల్లెకు చెందిన లక్ష్మీనారాయణ ఫిర్యాదు చేశారు.2) నా హెూండా షైన్ ద్విచక్ర వాహనం ను కర్నూలు ఔట్ డోర్ స్టేడియం దగ్గర తెలియని వ్యక్తి దొంగలించారని , ఆచూకి తెలియడం లేదని , నా బైక్ ను వెతికించి ఇప్పించి న్యాయం చేయగలరని కర్నూలు మండలం , ఈ. తాండ్రపాడు గ్రామానికి చెందిన బొల్లెద్దుల వెంకటసాయి క్రిష్ణ ఫిర్యాదు చేశారు. 3) నా పొలంలో పండించిన 220 ప్యాకెట్ల పత్తి ని ఎత్తుకెళ్ళిన వారి పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని దేవనకొండ మండలం, ఆలారు దిన్నె గ్రామంకు చెందిన వీరభద్ర ఆచారి ఫిర్యాదు చేశారు. 4) కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ లో పని చేస్తున్న మా అమ్మ ఆచూకి తెలియడం లేదని, ఆచూకి తెల్పి న్యాయం చేయగలరని ప్రకాశం జిల్లా , కంబం గ్రామానికి చెందిన సత్యనారాయణ ఫిర్యాదు చేశారు. 5) మాది ప్రేమ వివాహం, నా భర్త నుండి నాకు ప్రాణహాని ఉందని న్యాయం చేయాలని కర్నూలు మండలం, ఈ . తాండ్రపాడు గ్రామానికి చెందిన రాజకుమారి ఫిర్యాదు చేశారు. 6) కర్నూలు షరాఫ్ బజార్ లో ఉన్న నగేష్, ప్రవీణ్ అనే వ్యక్తులు 22 తులాల బంగారం తాకట్టు పెట్టించుకుని రూ. 10 లక్షలు అప్పుగా ఇచ్చారు. వడ్డీతో సహా అప్పును తిరిగి చెల్లించడానికి 3 నెలలకు షాపు దగ్గరకు వెళ్ళితే షాపు మూసి వెళ్ళి పోయారని ఇప్పటివరకు ఆచూకి తెలియడం లేదని కర్నూలు , అశోక్ నగర్ కు చెందిన రమేష్ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో డిఎస్పీ ఉపేంద్రబాబు , సిఐలు శివశంకర్, ఇబ్రహీం లు పాల్గొన్నారు.

## ప్రతి ఫిర్యాదుకు సత్వరమే పరిష్కారం

- నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జివి కృష్ణ
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 28 అర్జీలు
- టిడ్కో లబ్ధిదారులు పూర్తి డిడి చెల్లించాలి



కర్నూలు నవంబర్ 3 (వుదయం ప్రతినిధి):ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదుకు సత్వరమే పరిష్కారం చూపాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్జివి కృష్ణ ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ విభాగాలకు సంబంధించి 28 అర్జీలు రాగా, వాటిని చట్టపరిధిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అదనపు కమిషనర్ అర్జీదారులకు హామీనిచ్చారు.టిడ్కో లబ్ధిదారులు పూర్తి డిడి చెల్లించాలిజగన్నాథ గట్టుపై ఉన్న ఎన్టీఆర్ కాలనీ టిడ్కో గృహాలకు సంబంధించి 365 చదరపు అడుగుల గృహానికి రూ.25,000/- లు, 430 చదరపు అడుగుల గృహానికి రూ.50,000/- చెల్లించాల్సి ఉంటుందని, సగం నగదు చెల్లించిన లబ్దిదారులు పూర్తిగా చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని టిడ్కో అధికారి పెంచలయ్య పేర్కొన్నారు. పూర్తి రుణం పొందిన లబ్దిదారులు నగరపాలక కార్యాలయంలో ఫోటో, ఆధార్ కార్డు ఇవ్వాలని సూచించారు. త్వరలో గృహాలను కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పెంచలయ్య పేర్కొన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఆర్ఓ స్వర్ణలత, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, సిఎంఎం భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.వచ్చిన విన్నపాల్లో కొన్ని. 1. జొహరపురం రోడ్డున మారుతి హెూమ్స్ కాలనీ నందు ఉన్న పెద్ద చెట్టును నాగశ్రీనివాస్, ఖాదర్ వలిలు నరకివేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని ది కర్నూలు సిటి గ్రీన్ ఫోర్స్ ప్రెసిడెంట్, రిటైర్డ్ డిఎఫ్ఓలు బి.జయచంద్ర రెడ్డి, కార్యదర్శి వై.రాజేంద్ర ఫిర్యాదు చేశారు. 2. సంతోష్ నగర్ సమీపంలోని విజయలక్ష్మి నగర్ నందు తమ ప్లాట్లు వేసిన డ్రైనేజీ కాలువను మార్పు చేయాలని యజమానులు బోనాల సుధాకర్, అబ్దుల్ రవుఫ్, హరికృష్ణ నాయుడు తదితరులు విన్నవించారు. 3. అబ్బాస్ నగర్ పార్కు నందు జిమ్ పరికరాలు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు ఎస్.రంగారెడ్డి, జయచంద్ర రెడ్డి కోరారు. 4. 35వ వార్డులో 91 సచివాలయం సమీపంలోని ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, చెన్నమ్మ సర్కిల్ నుండి ఎస్టేట్ వెళ్లే మార్గంలో వీధి దీపాలు మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు శివప్రసాద్, వెంకటరమణ, తదితరులు విన్నవించారు. 5. గీత ముఖర్జీ నగర్ నందు సచివాలయం కాలనీకి దగ్గర్లో ఏర్పాటు చేయాలని, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని స్థానికులు మహబూబ్, మధు తదితరులు ఫిర్యాదు చేశారు. 6. ఇందిరా గాంధీ నగర్ నందు తమ ఇంటి వద్ద డ్రైనేజీ కాలువ వేయాలని స్థానికుడు నరసింహారెడ్డి కోరారు. 7. రెహ్మాత్ నగర్, హైదర్ నగర్ నందు సిసి డ్రైన్ నిర్మించాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు పుల్లారెడ్డి, స్థానికులు ఉదయ్, సుధాకర్, యూసఫ్ విన్నవించారు.

## సీసీఐ కేంద్రంలో పత్తి రైతుల సమస్యను పరిష్కరించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

కర్నూలు నవంబర్ 3 (వుదయం ప్రతినిధి):కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సీసీఐ కేంద్రంలో పత్తి రైతుల సమస్యను పరిష్కరించి పత్తి అమ్ముకోవడానికి సహకారం అందించారు...సీసీఐ ద్వారా ప్రభుత్వం పత్తికి కనీస మద్దతు కలిపిస్తున్న నేపథ్యంలో రైతులు ఈ క్రాప్ లో నమోదు చేసుకొని, కాపస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకున్నారు..స్లాట్ లో సోమవారం డేట్ రావడంతో పత్తిని అమ్ముకోవడానికి రైతులు గూడూరు మండలం పెంచికలపాడు లోని సీసీఐ కేంద్రానికి తీసుకోచ్చారు... అయితే స్లాట్ డేట్ వచ్చినట్లు తమకు వివరాలు రాలేదంటూ అక్కడి అధికారులు చెప్పడం తో, తమకు స్లాట్ బుక్ అయినట్లు మెసేజ్ లు వచ్చాయని, ఇక్కడికి వస్తే అధికారులు పత్తి కొనుగోలు చేయడం లేదంటూ మళ్ళీ వెనకకు తీసుకెళ్తే రవాణా ఖర్చులతో నష్టపోతామంటూ పత్తి రైతులు రోడ్డు పై బైటయించి నిరసనకు దిగారు...అటుగా వెళ్తున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు రైతులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు..

## స్వరాజ్య నగర్, సంజీవ నగర్ లో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలి



ప్రొద్దుటూరు, నవంబర్ 03, (వుదయం ప్రతినిధి) స్వరాజ్య నగర్, సంజీవ నగర్ ప్రాంతాల్లో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. సోమవారం వారు ఈ విషయమై స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గంగయ్య కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ స్వరాజ్య నగర్, సంజీవ నగర్, ప్రాంతాలలో నివసించు మాల మాదిగల శ్మశాన వాటిక లేక పోవడం వలన, చనిపోయిన వారిని ఎక్కడ సమాధి చేయాలో తెలియని ఇబ్బందికర పరిస్థితులు వున్నాయని వివరించారు. సదరు ప్రాంతంలో ఇన్ని వేల మంది నివసిస్తున్న జనాభాకు స్మశాన వాటిక లేనందువలన పరిస్థితి దారుణంగా వుందని తెలిపారు. కావున తహశీల్దార్ స్పందించి స్మశాన వాటిక సంబంధించిన స్థలము చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు చలపతిరావు, ప్రజా సంఘాల నాయకులు చంద్రబాబు, పూర్ణచంద్ర, అప్జల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం కప్ గెలిచిన భారత మహిళా క్రికెట్ జట్టుకు అభినందనలు.ఎంపీ బస్తిపాటి నాగరాజు



కర్నూలు నవంబర్ 3 (వుదయం ప్రతినిధి) మహిళల క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ లో దక్షిణాఫ్రికా జట్టు పై భారత జట్టు విజయం సాధించడంతో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఆనందం వ్యక్తం చేశారు...భారత మహిళా క్రికెటర్లను అభినందిస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు...ఫైనల్ మ్యాచ్ లో అద్భుతంగా ఆడి చిరస్మరనీయ విజయం సాధించి ప్రపంచ కప్ ను గెలుచుకుందన్నారు.. గతంలో రెండు సార్లు ప్రపంచ కప్ ఫైనల్ కు చేరినప్పటికీ విజయం సాధించలేకపోయిన మహిళల భారత జట్టు, ఈ సారి కప్ గెలిచి కోట్లాది మంది దేశ ప్రజల్లో ఆనందం నింపిందన్నారు..ఈ విజయం స్ఫూర్తి తో ముందు ముందు మరెన్నో విజయాలను సాధించాలని ఎంపీ ఆకాంక్షించారు.

## ఇది ఎవరి సొమ్ము

### మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఫైర్



ప్రొద్దుటూరు, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి) స్థానిక ప్రొద్దుటూరులో సోమవారం ఫెస్టివల్ ఎగ్జిబిషన్ ను మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైఎస్సార్ ప్రభుత్వంలో ప్రొద్దుటూరు ఫెస్టివల్ ఎగ్జిబిషన్ ఉచిత ప్రవేశము ఏర్పాటు చేసాము అని అన్నారు.రెండు కోట్ల ఇరవై లక్షలకు టిడిపి నాయలు వేలం పాడారు. కానీ టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత వేలం పాడిన డబ్బులు కట్టకుండా ఎగరగొట్టి పేద ప్రజల చెమట, రక్తాన్ని త్రాగుతున్నారన్నారు. కానీ ఇది ఎవరి సొమ్ము అని మీరు దోచుకుంటున్నారని మండిపడ్డారు.45 రోజుల మున్సిపల్ స్థలంలో నిర్వహించారు.ఇంకా 90 లక్షలు డబ్బులు మున్సిపాలిటీకి కట్టాలి అని అన్నారు.కమిషనర్ నిర్లక్ష్యంగా ఉండటం,టీడీపీ నాయకులకు అనుకూలంగా నడుచుకుంటున్నారని ధ్వజమెత్తారు.వైఎస్సార్ పార్టీ ఆధ్వర్యంలో కోర్టును ఆశ్రయించాము.90 లక్షలు డబ్బులు కట్టే వరకు రిలే నిరాహారదీక్ష చేస్తాము అన్నారు.మంగళవారం నుండి ఆ డబ్బులు కట్టేంతవరకు రిలే నిరాహార దీక్ష చేస్తామని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. అంతేకాకుండా ఆయనతో పాటు కౌన్సిలర్లు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని శాంతియుతంగా రిలే నిరాహార దీక్ష చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, మహిళ పట్టణ అధ్యక్షురాలు చింతల దానమ్మ, గుర్రం లావణ్య తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.